ఉత్పత్తులకు
పెంటజ్ మార్క్
దాదా & కంపెనీ (హైదరాబాద్)
పోస్టు బాక్స్ నం: 180
హైదరాబాద్-1. (ఆం. ప్ర.)

స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

జి.వి.రెడ్డి అండ్ కో
సుప్రసిద్ధ ఆయుర్వేద మహౌషధాలు
జలుబు, దగ్గు, సర్వ మహావ్యాధులకు
ప్రత్యక్ష చికిత్సలు
"ప్రాంతీయ తైలాలు, వరంగల్ జిల్లా."

సంపుటి: 14 సంచిక: 152 :: హైదరాబాద్, ఆదివారము 11-6-1961 :: 8 పేజీలు 10 నయాపైసలు

ఒరిస్సా ఎన్నికల్లో పూర్తిమెజార్టీపార్టీగా కాంగ్రెసు ఘనవిజయం

దేశమంతటా రాష్ట్ర ప్రభుత్వాల రద్దు!

కేంద్ర ప్రభుత్వ పరిపాలనా మండలులేర్పడాలని భారత ముస్లిం మహాసభాధ్యక్షుని సూచన

న్యూఢిల్లీ, జూన్ 10

భారతదేశ సమైక్యతకు భంగము కలిగించునట్టి శక్తులను అంతమొందించి త్వరితగతిని జాతీయ సమైక్యతను సాధించుటకు హెచ్చు అధికారాలతో కూడిన కేంద్ర ప్రభుత్వము, ఎలక్టోరల్ చట్టము పునర్వ్యవస్థీకరణ, దేశములోని విద్యావద్ధతిలో మార్పు చాలా ముఖ్యమని నేడిచట భారత ముస్లిం కన్వెన్షన్‌లో అధ్యక్షోపన్యాసమిస్తూ కేంద్ర విదేశీయాంగశాఖ మాజీమంత్రి డాక్టరు సయ్యద్ మహమ్మద్ అన్నారు.

"ప్రస్తుతము భారతదేశంలో నున్న సమాఖ్య ప్రభుత్వము యీ దేశానికి సరిపోనిది. రాష్ట్రప్రభుత్వాలకు తమ యిచ్చు వచ్చినట్లు కార్యభారాహితముగా ప్రవర్తించుటకుస్వాతంత్ర్యము నిచ్చుటేకాక ప్రస్తుత ప్రభుత్వ విధానమువల్ల కేంద్ర ప్రభుత్వ పరిపాలనా సమన్వయలు యింకా హెచ్చగుచున్నవి. పాకిస్థాన్ స్వాతంత్ర్యముగల రాష్ట్రాలను రద్దుపరచుట జాతీయ ప్రణాళిక దృష్ట్యా ముఖ్యమైనది. వాటిస్థానే కేంద్రపాలిత రాష్ట్రాలను అన్ని అధికారాలు కేంద్రమునకే యుండునట్లు చేయుటకు చర్యలు అవసరమైనట్లు తోచుచున్నది. రాష్ట్రాంగంలో ప్రశ్నింపబడని ఒక్క అంశం కూడ లేదనుటలో అతిశయోక్తి లేదు."

"జరుగుచున్న విషయాలను తిలకిస్తూ ముస్లిములు పూర్వకయుండలేరు. ఇతర శాంత జాతీయ వర్గాలకువలెనే మహమ్మదీయులు కూడ తమదేశాన్ని విచ్ఛిన్నకర శక్తులనుండి రక్షించుకొనుటకు ప్రముఖ పాత్ర వహించగలరు. మాతృభూమి సేవకై సంపూర్ణముగా ఉపయోగపడునట్టి గొప్ప శక్తిగా మనమున్నాము అట్టి అవకాశాన్నే మనము కోరుచున్నాము" అన్నారు డా. సయ్యద్ మహమ్మద్.

"దేశ సేవలో తోటి సోదరులతో సమానముగా అవకాశం కల్పించినందుకు మేము చింతిస్తున్నాము"నని ఆయన చెప్పారు.

రాజ్యాంగము కల్పించు రక్షణలన్నిటిని రక్షకుండా చేయుటకు స్వార్థంతో కూడినవారు సిద్ధంగానున్నారు. దేశములో కొందరు గొప్పవారున్నారు కాంట్రాక్టు వారివ్యక్తిత్వాల ప్రభావంవల్ల యీ విచ్ఛిన్నకర శక్తులు త్వరిత గతిని పురోగమించలేకున్నాయి మనము అరువులేని ప్రజాస్వామ్యమునకు గురియగుచున్నట్లు తోచుచున్నది. ముందు ముందు యిది ప్రజా పీడన ప్రజాస్వామ్యంగా మారవచ్చు.

"తమధ్యేయ దుర్గాపూర్‌లో జరిగిన సంఘటన చాలా స్వల్ప విషయమే. ఒక బెంగాలీ యువకుడు కాంగ్రెస్ అధ్యక్షుని యెడల బెదురూ ప్రవర్తించుట ఆయనకు ప్రధాని హోదాకు మాత్రమే అవమానకరమైనది కాదు

[వివరపేజీ చూడుడు]

స్వదేశానికి శ్రీఛాగ్లా ప్రయాణం

ఎన్నికల్లో పోటీచేయు విషయం భారతదేశం చేరిన పిమ్మట యోచిస్తారట

న్యూయార్క్, జూన్ 10

గత రెండున్నర సంవత్సరాలనుండి అమెరికాలో భారత రాయబారిగానున్న శ్రీ ఎమ్. సి. ఛాగ్లా నిన్న ప్రపంచ నౌకాశ్రయాలలో యూరోపు మీదగా స్వదేశానికి వెళ్లారు. పదవీ విరమణ చేసి వెళుచున్న శ్రీ ఛాగ్లాను భారతదేశంచేరిన తర్వాత వచ్చే జనరల్ ఎన్నికలలో పోటీ చేయాలో లేదో నిర్ణయం చేసుకుంటానని విలేఖరులకు చెప్పారు. వీరు లండన్‌లో ప్రయాణాన్ని ఆపుచేసి కుమారుడైన శ్రీ ఎశ్వాల్‌ను కలుస్తారు జూలై 19 కి వీరు బొంబాయి చేరుకుంటారు.

బర్మా షిప్పింగ్‌బోర్డు స్టీమర్ మునుక

55 గురు మరణించిఉంటారని అనుమానం

రంగూన్, జూన్ 10

30 మంది ప్రయాణీకులు, నౌకాసిబ్బందితో కూడిన బర్మాషిప్పింగ్ బోర్డు స్టీమర్ అంగ్‌చెలా "ఇ" నదీ ముఖద్వార సమీపాన గొప్ప తుఫాన్‌వల్ల గత బుధవారం మునిగిపోయిందని నిన్న చటకి అందిన సమాచారాన్నిబట్టి తెలిసింది

ప్రమాదంనుండి తప్పించుకున్న 25 గురు మౌల్‌మెయిన్‌కు చేర్చబడి వారట. మిగతావారి గతి యేమైందో తెలియదు.

గత ఆదివారం యీ స్టీమర్ రంగూన్‌నుండి మౌల్‌మెయిన్‌కు బయలుదేరింది. అచట రెండురోజుల మకాం తర్వాత బుధవారంనాడు టవాయ్‌కు బయలుదేరిందని, అదే రాత్రి "ఇ" నదీ ముఖద్వార సమీపంలో ప్రయాణించునప్పుడు తుఫానులోచిక్కి మునిగిపోయిందని అనుమానారంలోయుంది.

వనత్‌నగర్‌లోని ఒక ఫ్యాక్టరీలో ప్రమాదం

ఇద్దరుయువక అప్రెంటిస్సులమృతి

హైదరాబాదు, జూన్ 10

వనత్‌నగర్ పారిశ్రామిక క్షేత్రములోని ఒక కర్మాగారంలో పని చేస్తున్న ఇద్దరు ఇంజనీరింగ్ అప్రెంటిస్సులు నేడు ఫ్యాక్టరీలో జరిగినప్రమాదంవల్ల చనిపోయారు.

ప్రమాదంవల్ల వీరు చనిపోయారనీమరో ఇద్దరు గాయపడ్డారనీ తెలుస్తున్నది. చనిపోయినవారి పేర్లు: చంద్రశేఖరరావు, సయ్యద్ ఇబ్రాహిం. ఇరువురి వయస్సు 28.

వెల్లడైన ఫలితాల ప్రకారం కాంగ్రెసు 71, పరిషత్తు 33

పి.ఎస్.పి, కమ్యూనిస్టులు, స్వతంత్రులూ కలిసి సాధించుకొన్నసీట్లు15: జార్ఖండ్‌పార్టీ జాడేలేదు

కటక్, జూన్ 10

ఒరిస్సా అసెంబ్లీలోని 140 స్థానాలకు జరిగిన మధ్యాంతర ఎన్నికల్లో నేటిరాత్రి 1-30గంటవరకు వెల్లడైన ఫలితాలప్రకారం కాంగ్రెసు 71 సీట్లు గెల్చుకొని పూర్తిమెజార్టీ పార్టీగా నిలిచింది. ఇంకా 21 సీట్ల ఫలితాలు వెల్లడికావాలి. మొత్తంమీద 60 స్థానాలను కాంగ్రెసు గెల్చుకోగలదని యీ రాత్రి ఉత్కళ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ విజయానందపట్నాయక్ అభిప్రాయం వెల్లడించారు.

ఫలితాల వివరాలు ఇలా ఉన్నాయి: కాంగ్రెసు 71, గణతంత్ర పరిషత్తు 33, ప్రజాసోషలిస్టుపార్టీ 8, కమ్యూనిస్టు పార్టీ 3, స్వతంత్రులు 4.

గత ఎన్నికల్లో కాంగ్రెసు 56, గణతంత్ర పరిషత్తు 51 స్థానాలు గెల్చుకున్న అంశం యిక్కడ జ్ఞప్తికి తేవడం అప్రస్తుతం కాజాలదు.

నిన్న వెల్లడైన ఫలితాల ప్రకారం ఒకస్థానంనుండి ఓడిపోయిన ఉత్కళ పి.ఎస్.పి. అధ్యక్షుడు శ్రీ విజయానంద పట్నాయక్ నేడు మరోస్థానం నుండి గెలిచారు. ఒరిస్సా హైకోర్టు రిజిస్ట్రారు ప్రధాన న్యాయమూర్తి మాజీమంత్రిఅగు శ్రీ బింగరాజ్ పాణిగ్రాహి (కాం) నేడు విజయం పొందారు మిశ్రమ ప్రభుత్వములోని కాంగ్రెసు మంత్రులు రామచంద్ర మహారాజదేవ్, బృందావన వాయక్, అనూప్‌సింగ్‌దేవ్, గణతంత్ర పరిషత్తు మంత్రి రాజవల్లభమిశ్రా కూడా నేడు గెలిచినవారిలో ఉన్నారు. 9 సంవత్సరాల నుండి పరిషత్తు అధీనంలో ఉన్న ఒక సీటును కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రాగంజన్ చురియా యీసారి గెల్చుకున్నారు. కాంగ్రెసు తరపున పోటీచేసి శ్రీమదన్ మోహన పట్నాయక్ ఒరిస్సా స్వతంత్ర పార్టీ కార్యదర్శిని శ్రీ ప్రభావచంద్ర మహంతి గత శాసనసభా పి. ఎస్. పి. ఉపనాయకుని ఓడించారు

గత అసెంబ్లీలో 5 సీట్లు కలిగిఉన్న జార్ఖండ్‌పార్టీ 19 మంది అభ్యర్థుల్ని నిలిపి ఇంతవరకూ ఒక్క విజయాన్నయినా సాధించలేదు.

కాంగ్రెసుతో ఎదురు తిరిగి స్వతంత్రులుగా పోటీచేసిన వారికి నేడు మొదటి గెలుపు లభించింది. అలా స్వతంత్రుడుగా పోటీ చేసిన మాజీ కాంగ్రెసువాది శ్రీ శిశిరకుమార నరేంద్రదేవు గెలిచారు.

'పిట్టపోరు పిట్టపోరు పిల్లి తీర్చింది'

కటక్, జూన్ 10

ఒరిస్సా శాసనసభకు కాంగ్రెస్ తరపున, గణతంత్ర పరిషత్తు తరపున పోటీ చేసిన యిద్దరు సోదరులూ విజయం పి ఎస్.పి.అభ్యర్థికిఓడిపోయారు శ్రీ అశోకరాయణ ప్రహరాజ్ (కాం), తన అన్న శ్రీ మృత్యుంజయ నారాయణ ప్రహరాజ్(గ.వ)లోపోటీచేసి ఉత్కళ్ పి.ఎస్.పి. అభ్యర్థి శ్రీ కుమేశ్వరబాగ్ అను పి ఎస్. పి. అభ్యర్థిచేత ఓడింపబడ్డారు.

ఆంధ్ర బాలానంద సంఘములో నృత్యతరగతులు నేటివి సెలవుల తరువాత తిరిగి జూన్ 5వ తేదీ నుండి ప్రారంభమయినవి. వారమునకు మూడు దినములు జరిగే యీ నృత్యతరగతులలో చేరగోరువారు, నారాయణగూడాలోని సంఘకార్యాలయములో వివరములు తెలుసుకోవచ్చును.

సవతుల పోటీలో జ్యేష్ఠాదేవి గెలుపు

కటక్, జూన్ 10

ఒరిస్సా ఎన్నికల్లో పోటీ చేసిన సవతుల్లో పెద్ద భార్య నెగ్గింది. కాశీపూర్ జమీందారు పెద్ద భార్య సవతుమారీదేవి గణతంత్ర పరిషత్తుతరపున, చిన్న భార్య వీణాపాణిదేవి కాంగ్రెసు తరపున పోటీ చేసిన విషయం పాఠకులెరిగినదే.

వచ్చే ఎన్నికల్లో నాగ విదర్భాందోళన సమితి పోటీ

నాగపూర్, జూన్ 10

నాగ విదర్భాందోళన సమితి నాయకులు డా. ఎం. ఎస్. అణే (ఎం. పి) నేడొక ప్రకటన చేస్తూ ప్రత్యేక విదర్భ రాష్ట్రపు డిమాండు ఆధారంగా వచ్చే ఎన్నికల్లో సమితి పోటీ చేస్తుందన్నారు.

విదర్భలోని 8 జిల్లాలనుండి 50 శాసనసభ మైనా అసెంబ్లీ పార్లమెంటు స్థానాల్ని సమితి గెల్చుకోగలదని కూడా ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. కమ్యూనిస్టులుమినహాయితర పార్టీల వారెవ్వరైనా తమ డిమాండు పై నిలబడితే వారికి సమితి మద్దతు వుండగలదని ఆయన అన్నారు కూడా.

ఆయుర్వేదం సమగ్రచికిత్సావిధానమే

ఆరోగ్యమంత్రి విమర్శకు జవాబు

హైదరాబాద్, జూన్ 10

శ్రీ వి. టి. వి. రామానుజస్వామి యిలా వ్రాస్తున్నారు:

"జూన్ రెండవ తేదీన రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ పి వి జి. రాజు ఆయుర్వేదము సమగ్రమైన చికిత్సా విధానము కలది కాకపోవుటచే ప్రభుత్వ మంగీకరింపజాలకున్నదని తమ విచారమును వెల్లడించినారు. ఇదిగాక యం యల్. ఏ. లు కొందరు వ్యక్తిగతముగా మరికొందరు యేమేమో ఆయుర్వేదమని సిఫార్సులు కొస్తారనికూడా తమకుగల బాధను వెల్లడి చేశారు. ఎవరుగాని తమకు తెలియని శాస్త్రములందును, కళలయందును తెలిసినట్లుగా సంభాషణ చేయుటను విజ్ఞులు ప్రశంసించరు. మంత్రిగారిచిత్తమును యింగ్లాండు దృష్టితోగాక మాతృదేశమగు భారత దృష్టితో చూచుటమంచిది.

ఆయుర్వేద మీ రోజులలోకూడా ఆంధ్రదేశమందుగల యిరవై యారువేల గ్రామములలో ప్రతి వ్యక్తికి తెలిసిన చికిత్సా సంప్రదాయము కలిగి ఉన్నది. ప్రతి గ్రామమునందును వంశపరంపరానుభవముతోనో యేగురుకులాపా ప్రభావముతోనో ప్రజారోగ్యమునకు సహాయపడుచు ప్రజలను తమ కుటుంబములను తమను కాపాడుకొనుచు గౌరవజీవనము చేయుచున్న ఆయుర్వేద వైద్యులు ఒకరికి మించియున్నారు. భారత దేశమునందుగల యెడు లక్షల గ్రామములయందుమా యిచ్ఛేతి గమనింపవలసి యున్నది. దేశంలో వైద్యులు యింటియన్ మెడిసన్ డిపార్టుమెంటు కార్యాలయమంతా సక్రమ నిర్వహణలో లేదంటున్నారు. అట్లే ఆలోపతి ఆస్పత్రులనుగురించికూడా పత్రికల ద్వారా గగ్గోలు వినిపించుచున్నది. ఆయాలోపములను సవరించేయుటకు ముందిని కలుగచేయుటకు మంత్రిగారు తీరిక కలిగించుకోవాలి. ప్రత్యేక పరిశీలన చేయవలసి వుంటుంది. రాజధానియందుగల అలోపతి హాస్పిటలులను యూనానీ ఆయుర్వేద వైద్యశాలను ముందు కాగువరచాలి. అంతేగాని ఆయుర్వేద సమగ్రము గాదు. నిజానికి యీనాడు యింకా లోపించినదిగాని యెక్కడి నుండియో తెచ్చుకొనవలసినదిగాని యేమీ లేదు".

త్వరలోనే నేపాల్ పార్లమెంటు పునరుద్ధరణ

కలకత్తా, జూన్ 10

గత డిసెంబరులో రద్దు చేసిన నేపాల్ పార్లమెంటును మహేంద్రరాజు సమీపభవిష్యత్తులోనే పునరుద్ధరించగలరని నేడు రాజు 41వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఒక ప్రకటన వెల్వడింది.

పార్లమెంటు పునరుద్ధరణకు ఏర్పాట్లన్నీ పూర్తిఅయినవెంటనే తేదీ ప్రకటన జరుగగలదట.

పరిపాలనను రాజు హస్తగతం చేసుకున్నతర్వాత యీ పరిస్థితిపై చాలా అపప్రథలు పుట్టి నేపాల్ పరిస్థితిని క్యూబా, కాంగో, లావోస్ పరిస్థితులతోపోల్చి ప్రచారం చేయడం జరిగిందనీ సలహా పాలక పంథువారు రాజుకు సరైన సలహా లివ్వకపోవడంవల్ల ఇలా జరిగి ఉండవచ్చునని రాజు భావించారట. అందువల్ల ప్రజాస్వామిక ప్రపంచానికి తెలియజేసేందుకై రాజు పార్లమెంటు పునరుద్ధరణకు తలపెట్టారట.

శాస్త్రి ఫార్ములా:

రాజీ సూత్రంగా ఆమోదింప వచ్చు

అస్సాం భాషాందోళనను ప్రస్తావించి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ప్రకటన

కలకత్తా, జూన్ 10

అస్సాం భాషావివాద పరిష్కారానికి కేంద్ర హోంమంత్రి ప్రతిపాదనలు సరియైనవనీ, రాజీ పద్ధతిగా అన్ని పక్షాలవారూ వాటిని ఆమోదించవచ్చుననీ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా. బి. సి. రాయ్ నేడు ప్రకటన చేశారు.

భారత ప్రభుత్వ మెమోరాండంలోని సూచనలు యింకా కొన్ని అదేశాలుగా రూపొందకపోవటమే యీ మెమోరాండం ఆధారంగా దేశం మొత్తం మీద భాషావారమైనట్టి వ్యవహారంలో కొత్త పాలసీని నిర్దేశించాలనీ కూడా డా. బి. సి. రాయ్ అన్నారు. ఇందుకై కేంద్ర హోంమంత్రితో రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం ఏర్పాటు కావాలని డాక్టర్ రాయ్ ప్రతిపాదించారు. అవసరమైతే యీవర్షపు సమ్మెట ప్రతి రాష్ట్రమూ బహు భాషా రాష్ట్రంగా ప్రకటించవలసి వచ్చినా ఫర్వాలేదని ఆయన పేర్కొన్నారు.

భాషావార మైనారిటీ వ్యవహారములో అయా రాష్ట్రాల్లో అమైనారిటీ ప్రయోజనాలనుద్దేశించిరాష్ట్రపతితగు చర్యలుతీసుకోడానికి వీలుగా రాజ్యాంగంలోని 847 విలంధనను రూపొందించాలని కూడా ఆయన కోరారు.

అస్సాం భాషా చట్టాన్ని సవరించడానికి అస్సాం ప్రభుత్వం ఒప్పుకున్నందుకాయన హర్షం వెల్లడించారు

కాచార్ నాయకుల యథాపూర్వ అభిప్రాయం

కాచార్ భాషాందోళన నాయకుడు శ్రీ రతీంద్రనాథసేన్, జిల్లాసంగ్రామ పరిషత్ మాజీ కార్యదర్శి శ్రీ నళినీకాంతదాస్‌లు నేడొక ప్రకటనచేస్తూ ప్రధాని నెహ్రూ కాచిలిన ఫార్ములా పాటు యథాస్థితి సూచనగాని శాస్త్రి ఫార్ములాగాని తమ కామోదనీయం కాదన్నారు. వీరిరువురూ యిటీవలనేడీ సెట్లన్ నుండివిడుదలయ్యారు.

తమ డిమాండ్లు తీరే వరకూ పరిషత్తు ఉద్యమం కొనసాగించవలసినదని ఇరువురూ స్పష్టపరిచారు.

కంట్రోలు కమిషన్ బాన్‌సడాంగును దర్శించాలి

శ్రీ సమర్ సేన్ ప్రతిపాదన

వియంటియేన్, జూన్ 10

అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ బాన్‌సడాంగును దర్శించాలని అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ అధ్యక్షులు శ్రీ సమర్ సేన్ (భారత)ప్రతిపాదించారని నిన్న ఇచట విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

లావోస్ గ్రామీమైన బాన్‌సడాంగును గత బుధవారం కమ్యూనిస్టు అనుకూల పాథెట్‌లావో దళాలు వశపరచుకున్నవి

అంగోలాపై భద్రతా సంఘ తీర్మానం

పోర్చుగీసు ప్రతినిధి ఆక్షేపణ

న్యూయార్క్, జూన్ 10

అంగోలా పరిణామాల విషయములో తీవ్ర విరసనను తెలుపుతూ అచట పోర్చుగల్ తమ చర్యలకు స్వస్తి చెప్పాలని గత రాత్రి భద్రతా సంఘం తీర్మానించింది. తక్షణమే పోర్చుగీసు ప్రతినిధులేని తీర్మానను తన దేశ ప్రభుత్వ హక్కులకు భంగకరమైనదిగాయుందని ప్రకటిస్తూ దానిని ప్రభుత్వం నిరాకరిస్తుందని తెలిపారు. పోర్చుగల్ తీర్మాన ప్రచారము ప్రవర్తించకున్న ఆఫ్రికన్ సర్వప్రతినిధి సమావేశానికై శాశ్వతంచేయనున్నట్లు రష్యా ప్రతినిధి వెల్లడించాడు.

మున్సిపల్ కార్పొరేషనులో ఎంక్వయిరీ శాఖ

ఈనెల 12 నుంచి ప్రారంభం

హైదరాబాద్, జూన్ 10

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి సంబంధించిన పౌర సంబంధాల కచేరీలో ఎంక్వయిరీ శాఖ ఒకటి ఈనెల 12నుంచి పెంపొందుతుంది. ప్రజలనుంచి కలతపాలు వర్తమానాలు లేఖలు లైసెన్సులకు వచ్చే దరఖాస్తులు. పన్నులవారీకు వ్యవహారాలు ఉద్యోగాలు రిజిస్ట్రేషన్ మొదలయిన వాటిని యీశాఖ చూస్తుంది. పరిష్కారం కాకుండా కార్పొరేషన్ కార్యాలయములో దిగబడిపోయిన పౌరుల వ్యక్తిగతవ్యవహారాలు (కేసులు) త్వరగా పరిష్కారమయ్యేటట్లు కార్పొరేషన్ పౌరసంబంధాల శాఖ కృషిచేస్తుంది.

పౌరులనుంచి ఎంక్వయిరీ ఆఫీసు స్వీకరించే దరఖాస్తులకు రసీదులు ఇవ్వటం జరుగుతుందని వాటిపై వ్యవహారము పరిష్కారమయ్యేతేదీ పేర్కొనబడుతుందని తెలుస్తున్నది. ఈ ఎంక్వయిరీ ఆఫీసు కార్పొరేషన్ పనిచేసే రోజులలో పగలు 11-30 నుంచి ఒంటి గంటవరకు, మధ్యాహ్నం 3 గంటలనుంచి 4 గంటలవరకు నిర్వహించబడుతుందని పౌరులకు తెలియజేయబడింది

లువాంగు ప్రబాంగు ఈశాన్యంలో రెండు గ్రామాలపై దాడి

వియంటియేన్, జూన్ 10

వర్తిత్వ రాజధాని లాంగ్ ప్రబాంగునకు ఈశాన్యముగా 15 మైళ్ళమేరలో యుద్ధవిరమణకు భంగం కలిగిందనుటను తీవ్రంగా పరిశోధించాలని వియంటియేన్ ప్రభుత్వం నిన్న మూడు దేశాలతో కూడిన అంతర్జాతీయసంఘమును కోరింది

గత మంగళవారం విప్లవకారులు పై ప్రాంతమందలి రెండుగ్రామాలపై దాడిచేశారని ప్రభుత్వ యుద్ధవిరమణ సంఘం సంహ్యాతులు శ్రీ సమర్ సేన్ (భారత) కు ఒక లేఖ ద్వారా తెలియజేసింది. ఈ దాడులు వలన విప్లవకారులు ప్రభుత్వ రాజధాని వాక్రమించుకొను యత్నాలు మానలేదని విదితమగుచున్నదని వర్తిత్వ దళాలు రక్షణ చర్యలు తీసుకోవాల్సి వచ్చినదని కూడ ఆ లేఖలో పేర్కొనబడినది.

దక్షిణ వీట్నాంలో గెరిల్లా పోరాటం

200మంది కమ్యూనిస్టులుహతం

సైగాన్, జూన్ 10

సైగాన్‌కు ఆగ్నేయంగా 200 మైళ్ళ దూరంలో దక్షిణ వీట్నాం ప్రభుత్వ దళాలతో కమ్యూనిస్టు విప్లవకారులు తలపడిన సంఘటనయందు వందమంది విప్లవకారులు మరణించారు.

గురువారంనాడు యీ పోరాటం జరిగింది.

మరి కొందరు గెరిల్లా ఆ సైగాన్ సమీపంలోని రబ్బరు తోటలపై దాడిచేసి కొందరు ప్రెంచి కాపరుల్ని ఎత్తుకెళ్ళారట.

గతవారం దినాలుగా యీ పోరాటాల్లో 200 మంది కమ్యూనిస్టు హతమయ్యారని కూడ తెలుస్తోంది.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

ముకరంజాహి రోడ్, హైదరాబాద్-దక్కన్.

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో గల పబ్లిక్ భూమి 28-6-1961 మంగళవారము సాయం 5-30 గంటలకు ఎగ్జిబిషన్ కార్యాలయం ముకరంజాహిరోడ్, హైదరాబాద్ నందు వేలంవేయబడును. పాట పాడదలచినవారు వేలం నిబంధనలను ఎగ్జిబిషన్ ఆఫీసు నుండి పొందవచ్చును.

జెనీవా ప్రతిష్టంభన తొలగింపు యత్నాలు

నేడే లార్డ్‌హోం-గ్రోమికో చర్చలు: కాంబోడియాఅధిపతితో చర్చలకుమీనన్ ప్రయాణం

జెనీవా, జూన్ 10

జెనీవా సమావేశములో పాల్గొంటున్న భారతప్రతినిధివర్గ నాయకుడు శ్రీ వి. కె. కృష్ణమీనన్ రేపు కాంబోడియా అధిపతి ప్రిన్స్ సరోడం సిహనౌక్‌తో చర్చలకై నీస్‌కు వెళ్ళుతున్నారు

లావోస్ త్రైపాక్షిక వాయకుల సమావేశానికై జరుగుతున్న ప్రయత్నాలను ఒక కొలికికి తేవడానికి శ్రీ మీనన్ పాటుపడుతున్నారు.

జెనీవా సమావేశములో గత మంగళవారమునుండి ప్రతిష్టంభన ఏర్పడింది. దీని పరిష్కారము కోసము జెనీవాచుట్టు రేపు బ్రిటిష్ విదేశాంగమంత్రి గ్రోమికోను కలుసుకున్నారు ప్రతిష్టంభన తొలగడానికై లావోస్‌లో యుద్ధవిరమణ ఉల్లంఘించబడగల ప్రదేశాలకు లావోస్ కమీషన్ తన పర్యవేక్షకదళాల్ని పంపాలనీ యుద్ధవిరమణ అమలు కావాలని విజ్ఞప్తిచేయాలనీ సహాధ్యక్ష దేశాలు నిర్ణయించవచ్చునని అనుకుంటున్నారు.

లావోస్ త్రైపాక్షిక నాయకుల సమావేశం ఎక్కడ జరగాలన్న కొక సమస్యఅయింది వియంటైన్ ప్రభుత్వ ప్రధాని ప్రిన్స్‌లోసోం ప్రస్తుతం తాను ఉన్న నీస్ నగరంలో జరగాలంటున్నారు జెనీవాలో ఉన్న పాథెట్ లావో నాయకుడు, తటస్థవాద మాజీ ప్రధాని జెనీవాలోనే జరగాలంటున్నారు పోతేను ధ్యేయమార్గంగా ఫ్రాన్స్‌లో స్విస్ సరిహద్దులోని సమావేశం ఏర్పాటుచేస్తే అందరూ అక్కడికి కారుల్లో చేరుకొని మళ్ళీ తమ ప్రదేశాలకుతరగల అవకాశం ఉంటుందని కూడా సూచింపబడుతున్నది.

నెహ్రూ అమెరికాను దర్శిస్తేనే కెన్నడీతో భేటీ

వాషింగన్, జూన్ 10

భారత ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్నఇచట డీన్‌రస్క్‌తో 80 నిమిషాలపాటు సమాలోచనలు జరిపారు. సమావేశానంతరం విలేఖరులతో మాట్లాడుచు కెన్నడీ-నెహ్రూ సమావేశ అవకాశాలున్నాయని చెప్పారు. సమావేశం యెపుడు జరుగుతుందో చెప్పలేకపోయినా త్వరలోనే జరుగుతుందని మాత్రం ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు. శ్రీ నెహ్రూ అమెరికాను దర్శించిన అట్టి సమావేశం సంభవంకాగలదట. ఇతర దేశాల అధ్యక్షులు, ప్రధానమంత్రులు అమెరికాకు వచ్చి కెన్నడీతో కలియుట జరుగుచున్నది. అట్టి సమావేశాన్నే యేర్పాటు చేయుటకు డీన్ రస్క్ అశాంతి కలిగి యున్నారని శ్రీ పాటిల్ చెప్పారు.

సిల్చార్‌లో వేలకొలది పిల్లల ప్రదర్శనలు

ఇదు ప్రభుత్వ కార్యాలయాల్లో పికెటింగ్

సిల్చార్, జూన్ 10

నిన్న ఇచట ఐదు రాష్ట్రప్రభుత్వ కార్యాలయాల్లో సంగ్రామ పరిషత్ స్వచ్ఛంద సేవకులు కార్యాలయ గదుల్లోని కుర్చీల నాక్రమించుకొన్న ఫలితంగా పని స్తంభించిపోయింది. వారు మధ్యాహ్నంవరకుఅలాగేయున్నారు సాయుధులైన సైనికులు మధ్యాహ్నం దాదాపు 70 మందిని అరెస్టు చేశారు. వీరంతా దాదాపు పిన్న వయస్కులే. అరెస్టుచేయబడినవారిలో నాలుగుకూడ ఉన్నారు.

ఇదేరోజు పెద్దమొత్తంలో బాలబాలికలు మే 19 పోలీసు కాల్పుల్లో మరణించినవారి బొమ్మలతో నగర వీధులగుండా ప్రదర్శనలు జరిపారు. ఉద్యమాన్ని ఉధృతంచేయు సంకల్పంతో సంగ్రామనాయకులు వందలకొలది స్వచ్ఛందసేవకులను ప్రజలను రేకెత్తించగ్రామప్రాంతాలకంపారట. ఇది యిలాయుండగా విచారణ జరుగవలసియున్న ముగ్గురుసత్యాగ్రహులు తమ విచారణ శీఘ్రంగా జరుపకుంటే నిరాహారదీక్ష వహిస్తామని బెదిరించారట.

రాకెట్లను,ఉపగ్రహాలను ఫొటోతీయు కెమెరా

వాషింగ్‌టన్, జూన్ 10

పట్టవగలు రాకెట్లను, ఉపగ్రహాలను, నక్షత్రాలను ఫొటో తీయునట్టి ఒకగొప్ప కెమెరా తమతోనున్నదని, దానితో యిప్పటికెన్నో చిత్రాలు తీయబడినవని అమెరికా విమానదళం మొన్న వెల్లడించింది. 19 లెలిస్కోపులతో కూడిన యీ కెమెరా విమానాలను కూల్చు గన్‌మాదిరిగా యుంటుందనికూడ ప్రకటించబడింది.

న్యూమెక్సికోలో హాల్లమ్ విమాన స్థావరంలో వెలకొల్పబడ్డయీ కెమెరా రాకెట్లను, ఉపగ్రహాలను, అంతరిక్షంలోకి వెళ్ళు వస్తువులను ఎంతదూరమున్నా ఎట్టి వెలుతురులోనున్నా ఫొటో తీయుటకు ఉద్దేశింపబడిందట.

అవినీతికి పాల్పడిన ఉద్యోగులకు రెండేళ్ళ శిక్ష

రు. 5 వేల జుర్మానాకూడ చెల్లించాలని జడ్జి తీర్పు

హైదరాబాద్, జూన్ 10

లోకల్ డివిజన్ క్లర్కు ఎస్. రామారావు, సీనియర్ మార్కెటింగ్ అధికారి కార్యాలయ అకౌంటెంట్ (పూగాకు గ్రేడింగ్) బి. ఆర్. కె. కోటేశ్వరరావు అను కేంద్ర ప్రభుత్వోద్యోగులపై 1947 అవినీతి నిరోధక చట్టం క్రింద 2 సంవత్సరముల కఠిన శిక్ష, రు. 5000 జుర్మానా, జుర్మానాచెల్లించని పక్షంలో మరొక సంవత్సరము కఠినశిక్ష విధిస్తూ ప్రత్యేకపోలీసు ఎస్టాబ్లిష్‌మెంటు కేసుల ప్రత్యేకజడ్జి శ్రీ ఎస్. బి. ఏ. మూర్తి తీర్పునిచ్చారు.

వైదారిడ్డరు 1958 మార్చి 8 నుండి 59 మే 18వరకు రు. 11,500 పొగాకు వ్యాపారుల నుండి పొంది దుర్వినియోగ పరచినట్లు నేరారోపణ చేయబడింది.

మౌలాలీలోని కుష్ఠురోగుల కేంద్ర విస్తరణ పథకం

హయిదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌చే ఆమోదం

హైదరాబాద్, జూన్ 10

హైదరాబాద్ కార్పొరేషన్‌కు చెందిన మౌలాలీలోని కుష్ఠురోగుల కేంద్రాన్ని యింకా విస్తృతం చేయుటకై వున్న అవకాశాలను మార్గాలను పరిశీలించటం జరుగుచున్నదని హైదరాబాద్ మేయర్ శ్రీదుసాజ్ ఈమధ్య తమ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వెల్లడించారు.

ప్రస్తుతం ఈకేంద్రంలోవున్న 150 పడకలను 250కి పెంచడానికి తయారు చేసిన పథకాన్ని కార్పొరేషన్ ఆమోదించింది. మేనేజింగ్ బోర్డుచే యీ కేంద్రం నిర్వహించబడుచున్నది.

దీని నిర్వహణక్రింద ఖర్చుఅయ్యే 92 వేల రూపాయలను మున్సిపల్ కార్పొరేషన్, రాష్ట్రప్రభుత్వం చెరిసగం యికముందు భరిస్తాయని తెలుస్తున్నది.

ఆఫ్రేషియా తీర్మానమునకు అమెరికాసుముఖత

న్యూయార్కు, జూన్ 10

అంగోలావిషయంలో ఆఫ్రేషియా దేశాలు ప్రతిపాదించిన తీర్మానమునకనుకూలముగాఅమెరికాఓటుచేస్తుంది. నిన్నటి ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సమావేశంలో అమెరికా ప్రతినిధి ఛార్లస్ యోస్టా యీవిషయాన్ని వెల్లడించారు.

[illegible] అనుకేతేంద్ర ప్రయోగశాల
ఉ. 9-43 కృత్తిక రా. 11-23
ఉ. వ. 10-59 మే: 12-38 వరకు
(శాలివాహన శకము: 21-3-1883)
11-6-1961 ఆదివారము

ప్లవ సం॥ అధిక జ్యేష్ఠ బ॥ చతుర్దశి
ఉ. 10-1 రోహిణి రా. 12-36
సా. వ. 4-11 మే: 5-52 వరకు
(శాలివాహన శకము: 22-3-1883)
12-6-1961 సోమవారము

"విను పురుషున కింద్రియములు మనంబుఁ గలిగించుఁ ప్రియల మనుజేశునకుం దనతన తెలుఁగునఁ గార్యము లనేకములు సూపు సచివులట్టుల వత్సా."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

11 జూన్ 1961

ఆదివారము

ఆకాశవాణి రజతోత్సవాలు

ఈవారము ఆలిండియా రేడియో (ఆకాశవాణి) రజతోత్సవాలు జరిగినవి. ఈ సందర్భమున రాష్ట్రపతి రాజేంద్రబాబు ఆకాశవాణి కృషిని ప్రశంసించుచు, ప్రత్యేక సందేశము లిచ్చియున్నారు. పోస్టల్ శాఖవారు, యీ ఉత్సవాల జ్ఞాపకార్థము ప్రత్యేకమైన తపాలబిళ్ళలను జారీ చేసినారు. గడచిన యిరువదియేడు సంవత్సరాలలో ఆకాశవాణి చేసిన అభివృద్ధి ప్రశంసనీయమైనది. రాష్ట్రపతి రాజేంద్రబాబు తమ సందేశములో ఉద్ఘాటించినట్లుగా భారతదేశములోని వివిధ ప్రాంతాల సాంస్కృతిక వేదికగాను, ఆయా సంస్కృతుల మేళవింపునకు దోహదకారిగాను ఆలిండియా రేడియో కృషిగావించి, దేశ సాంస్కృతిక సమైక్యతకు దృఢమైన బంధముగా అభివృద్ధి జెందినది. ఈ మార్గమున భవిష్యత్తులో ఆలిండియా రేడియో యింకను యెక్కువ ప్రయోజనకారి కావలసి యుండును.

భారతదేశానికి స్వాతంత్ర్యము వచ్చినప్పుడు అనగా 1947 సంవత్సరములో ఆరు రేడియో స్టేషన్‌లు మాత్రమే ఉండినవి. తరువాత అనగా స్వతంత్ర భారతములో గడచిన పదునాలుగు సంవత్సరాల కాలమున దేశములోని రేడియో స్టేషన్‌ల సంఖ్య యిరువది యెనిమిదివరకు పెరిగినది. రేడియో స్టేషన్‌లు మన దేశములో క్రొత్తగా స్థాపితమైనప్పుడు వాని నిర్వహణకు కావలసిన నిపుణులు మన దేశములో లేకుండిరి. మొట్టమొదలు ఇంగ్లండునుండి కొంతమందిని పిలిపించుకొనవలసి వచ్చినది. క్రమక్రమముగా, దేశీయులైన నిపుణుల సంఖ్య పెరిగినది; ఈనాడు ఆలిండియా రేడియో పూర్తిగా దేశీయులచేతనే నిర్వహింపబడుచున్నదని చెప్పవచ్చును. స్వాతంత్ర్య ప్రాప్తి తరువాత ఆలిండియా రేడియో అభివృద్ధికి ప్రశంసనీయమైన కృషి జరిగినది. బ్రాడ్‌కాస్టింగ్ శాఖకు కొంతకాలము కార్యదర్శిగా పనిచేసి కీర్తిశేషులైన లాడ్‌గారు ఆకాశవాణి అభివృద్ధికొరకు చేసిన కృషి ప్రత్యేకముగా యీ సందర్భమున అభినందించ దగియున్నది.

ఈ నాడు మనదేశములో రేడియో వినువారి సంఖ్య కూడ కొంత పెరిగినది. ముఖ్యముగా పట్టణాలలో రేడియోలు వ్యాప్తిలోనికి వచ్చినవి. పల్లె ప్రాంతాలలో ప్రభుత్వము రేడియోలను వ్యాప్తి జేయుచున్నది. కాని స్వయముగా రేడియో సెట్లను కొని వినువారి సంఖ్య పల్లె పట్టులలో తక్కువయనియే చెప్పవలెను. విద్యుచ్ఛక్తి సదుపాయాలు లేకపోవుట అక్షరాస్యత తక్కువగా నుండుటతో పాటు రేడియోలను కొనగలిగిన శక్తి ప్రజలకు లేకపోవుటగూడ రేడియోల సంఖ్య విదేశాలలో పెరిగినంతగా మనదేశములో పెరుగకపోవుటకు ముఖ్యకారణమని చెప్పవచ్చును. రేడియోల ధరలు కొంత తగ్గినచో యెక్కువ మంది వీనిని ఉపయోగించుకొనవచ్చును. మన దేశములో రేడియోలను వినువారు చాల మంది సిలోన్ రేడియోవైపు ఆకర్షింపబడుట జరుగుచున్నది. ఇందుకు కారణము అక్కడి నుండి వినిపించు చౌకబారు సంగీతము. మన రేడియో స్టేషన్‌ల కార్యక్రమాలలో శాస్త్రీయ సంగీతముతో పాటు లలిత సంగీతానికి గూడ ప్రాధాన్యత యిచ్చుట జరుగుచున్నది. కావున మన దేశీయుల యీ కార్యక్రమాలను యితోధికముగా వినగలరని ఆశించవచ్చును. గ్రామస్థుల కార్యక్రమాలు, నగరవాణి కార్యక్రమాలు మొదలైనవి ప్రజలను రంజించుటకు ఉపయుక్తములగుచున్నవి.

రేడియో సలహా సంఘాలలో తగినవారు ఉండవలసిన అవశ్యకతకలదు. ఈ విషయమై కొంత అసంతృప్తి వ్యాపించియున్నది. కావున సాంస్కృతిక రంగాలలోని వ్యక్తులకు రేడియో సలహా సంఘాలలో ప్రాతినిధ్యము నీయవలసి యుండును. రేడియోలలో వివిధ భాషల రచయితలకు ఉద్యోగాలు యిచ్చుట జరిగినది. ఇది సంతోషకరమైన సంగతి. రేడియో ఉద్యోగులుకానివారు రేడియో కార్యక్రమాలలో హెచ్చుగా పాల్గొను అవకాశము కొంతకాలమునుండి తగ్గించబడినట్లు తెలియుచున్నది. రేడియోలలో పనిచేయు రచయితలైన ఉద్యోగులు తమ అభిరుచులనే ప్రధానముగా భావించి, తమకు యిష్టులైన వారికి, సారస్వత రంగములో తమ అనుయాయులైన వారికి రేడియో కార్యక్రమాలలో హెచ్చు ప్రాతినిధ్యము యిచ్చి యితరులను విస్మరించుట జరుగుచున్నదను అసంతృప్తి కొంత వ్యాపించి యున్నది. ఇటువంటి లోపాలను సవరించినచో, ఆలిండియా రేడియో యెక్కువ ప్రయోజనకారి కాగలదు. ఈ రజతోత్సవాల సందర్భములో ఆలిండియా రేడియోను అభినందించుచు, భవిష్యత్తులో యితోధికమైన అభివృద్ధి జరుగగలదని ఆశించుచున్నాము.

అస్సాం ప్రజలు ఇటీవలి ప్రతిపాదిత సూత్రాన్నంగీకరించాలి

శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి విజ్ఞప్తి

మద్రాస్, జూన్ 10

ఈమధ్య రేయబడిన భాషా సూత్రాన్ని అంగీకరించి రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని కల్పించాలని కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నిన్న అస్సాం ప్రజలను కోరారు.

అస్సాం ప్రభుత్వం రూపొందించిన ప్రతిపాదనలుఆమోదించినచో అస్సాంలోని బెంగాలీ, అస్సామీప్రజలస్నేహ సంబంధాలు బలపడగలవని ఆయన అన్నారు.

ఇచటికి సమీపాన ఒక పోలీస్ ఔట్ పోస్టును ప్రారంభిస్తూ అస్సాం భాషా సమస్యను ప్రస్తావించి శాస్త్రి పైవిధంగా చెప్పారు.

"ఆకాశవాణి"కి చెస్టర్ బౌల్స్, ఎడ్వర్డుమరోల జోహార్లు

వాషింగ్‌టన్, జూన్ 10

ఆలిండియా రేడియో రజతోత్సవాల సందర్భముగా అమెరికా విదేశాంగశాఖ అండర్ సెక్రెటరీ చెస్టర్ బౌల్స్, అమెరికా సమాచారశాఖ (యు. ఎస్. ఐ. ఏ) డైరెక్టరు ఎడ్వర్డు మరో ఈ క్రింది సందేశాలు పంపారు.

చెస్టర్ బౌల్సు సందేశం

ఆలిండియా రేడియో రజతోత్సవము సందర్భములో భారత ప్రజలకు నా శుభాకాంక్షలు తెలుపుతున్నాను. అమెరికా ప్రభుత్వాధికారిగా నేనీ సందేశము పంపుతున్నాను. కాగా ఈ స్వల్ప వ్యవధిలోనే ఆలిండియా రేడియో చేసిన గొప్ప కృషి పట్ల చిరకాలముగా నాకున్న అభిమానము దృష్ట్యా కూడా నా అభినందనలు తెలుపుతున్నాను.

యావత్ప్రపంచములోనూ దేశాలలో, ప్రజలలో గొప్ప మార్పులు వస్తున్న కాలమిది. కాగా ఈ మార్పు భారతదేశములో కనపడుతున్నంత ఉత్తేజకరముగానూ, నిర్మాణాత్మకంగానూ, ఆశాజనకముగానూ మరెక్కడా లేదు.

సంవత్సరాతరబలడి క్రమించి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్నారు. తరువాత న్యాయము, సమాజములో సమస్త ప్రజలకు విస్తృతావకాశాలు కల్పించగల ప్రపంచములోకెల్లా బృహత్తరమైన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించుకొన్నారు. ఈ మహత్తర కృషిలో ఆలిండియా రేడియో ప్రజాస్వామ్యములో కీలకమైన ప్రసారసాధనగాను ప్రముఖ భూమిక నిర్వహించింది ఉన్నత స్థాయిలో సమగ్రముగా వార్తలందించటము ద్వారా భారతీయ శ్రోతలలో మాతృభూమిని గురించిన జాగృతి, అవగాహన కలిగించింది అంతే కాకుండా ఆలిండియా రేడియో విదేశీ శ్రోతలకు ఉత్తేజకరమైన నవభారత కథను ఉన్నదున్నట్లు నివేదించింది.

గతములో ఆలిండియా రేడియో సాధించిన విజయాలకు ఈ రజతోత్సవ సందర్భములో నా జోహార్లు. దాని భవిష్యత్తుకు అతలాంతి అమెరికన్లతో పాటు నా హృదయపూర్వకాభివందనలు తెలుపుతున్నాను. ఉన్నత స్థాయిలో దానికృషి అప్రతిహతంగా సాగాలని నా ఆకాంక్ష.

ఎడ్వర్డు మరో సందేశం

ఆలిండియా రేడియో భారత ప్రజలకు 25 సంవత్సరాల సేవ చేసి రజతోత్సవము జరుపుకొంటున్న ఈ శుభ సమయములో ఆలిండియా రేడియో దాని సిబ్బందికి అమెరికా సమాచారశాఖ సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతున్నాను. నేటి పటిష్ఠమైన భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆలిండియా రేడియో ముఖ్య భూమికను నిర్వహిస్తున్నది. దాని దేశీయ ప్రసారాలలో రసవంతమైన భిన్న సంస్కృతుల మధ్య సమన్వయ సాధనకు కృషిచేస్తూ, విదేశీ ప్రసారాలలో స్వేచ్ఛా పథములో ఇండియా సాగిస్తున్న అభివృద్ధికృషిని వివరిస్తున్నది.

ఆలిండియా రేడియో, వాయిస్ ఆఫ్ అమెరికాల మధ్య నెలకొన్న సన్నిహితమైన స్నేహ సహకారానికి నా కృతజ్ఞతాభినందనలు వెల్లడిస్తున్నాను. మీరు మాకెంత తోడ్పడిందీ మాకు తెలుసు. మేమూ మీకు తోడ్పడినామను కుంటున్నాము. ఈ శుభ సంబంధము చిరస్థాయిగా ఉండగలదని నా విశ్వాసము.

జాంజిబార్‌లో 65గురి మృతి

400 మంది గాయపడ్డారని అధికార ప్రకటన

జాంజిబార్, జూన్ 10

గతవారంజాంజిబార్‌లోజరిగిన ఎన్నికల అల్లరులవల్ల 65గురు చనిపోయారని, 400మంది గాయపడినారని నిన్న అధికారికాఖ్యా ప్రకటించబడింది ఈసంఖ్య చాలా తక్కువగాయుంది. స్థానిక శ్మశానవాటికల్లో పెక్కురు పూడ్చివేయబడి యుంటారని భావించబడుచున్నది.

చింతపండునుంచి పెక్టిన్ టార్టరేట్‌ల తయారీ

మైసూరు సంస్థ కృషి

న్యూఢిల్లీ, జూన్ 10

చింతపండునుంచి పెక్టిన్, టార్టరేట్‌ల తయారీకి మైసూరులోని కేంద్ర ఆహార, సాంకేతిక పరిశోధనా సంస్థ ఒక పద్ధతి రూపొందించింది. ఆహారపదార్థాల తయారీ, ఔషధాల తయారీ పరిశ్రమలలోనూ, రసాయనిక పరిశ్రమలలోనూ ఇవి ఉపయోగపడుతాయి.

వీటిని తయారుచేయడానికి చింతపండుకుతోడు, ఆల్కహాల్, పొటాసియం కార్బొనేటు, హైడ్రోక్లోరికామ్లం, గంధకికామ్లం అవసరమవుతాయి. ఇవన్నీ భారతదేశంలో పుష్కలముగా లభించేవే.

మనదేశంలో చింతచెట్లుఎక్కువగా వున్నాయి. సాలీనా దాదాపుశిలక్షల టన్నుల చింతపండు ఉత్పత్తి అవుతోంది. ఇందులో నూటికి 12నుంచి 15 వంతులవరకూ టార్టారికామ్లమూ, 2నూరనుంచి 3వంతులవరకూ పెక్టిన్ వున్నాయి.

ఈ సంస్థ రూపొందించిన పద్ధతి ప్రకారం వీటిని వాణిజ్యరూపాలో ఉత్పత్తిచేయదలచుకున్నవారు "భారత జాతీయ పరిశోధనాభివృద్ధి కార్పొరేషను కార్యదర్శి, మాండీభవనం, లిటన్‌రోడ్, న్యూఢిల్లీ-1" అనే చిరునామాతో ఉత్తరప్రత్యుత్తరాలు జరపాలి.

కరెంటుషాక్ తగిలి నలుగురి మృతి

నర్సారావుపేట, జూన్ 10

కరెంట్ షాక్ మూలముగా గుంటూరు జిల్లా నర్సారావుపేటలో మున్సిపల్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తున్న నక్కా మరియమ్మ, ఆమె తల్లిరంగ్రుడు గుజ్జరాటపూడి రాజరత్నం, ఆలేమమ్మ, డేవిడ్ అనే పోలీసు కానిస్టేబిలు జూన్ 7వ తేదీన మరణించారు. డేవిడ్ నర్సారావుపేటలో చర్చిపేటలో ఒక ప్రయివేటు గృహంలో నివాసం ఉంటున్నాడు. రాత్రి సమయంలో మరియమ్మ తన ఇంటి పెరట్లోకిపోయి తీగెమీద ఆరవేసిన బట్టలను తీస్తుండగా, తీగెతో కలిసిన ఒక కరెంటు వైరు ఇన్సులేషన్ దెబ్బతినటంవల్ల, షాక్ తగిలి క్రింద పడిపోయిందనీ, అప్పుడే అక్కడకు చేరినరాజరత్నంకు కూడా షాక్ తగిలి పడిపోయాడనీ, ఆతరువాత సినిమా చూసి తిరిగి వచ్చిన ఆలేమమ్మకూడ పెరట్లోకి వెళ్ళి షాక్ తగిలి, క్రిందపడిందనీ, వీరిని రక్షించడానికని వెళ్ళిన పోలీసు కానిస్టేబులుకు కూడా షాక్ తగిలి, చివరకు నలుగురూ చనిపోయారనీ తెలుస్తున్నది.

బెర్లిన్‌లో పార్లమెంట్ కమిటీ సమావేశం

రష్యా ఆక్షేపణకు అమెరికా జవాబు

వాషింగ్‌టన్, జూన్ 10

పశ్చిమజర్మన్ పార్లమెంటు కమిటీ సమావేశాన్ని నగరంలో జరిపివచోట బెర్లిన్ ప్రత్యేకస్థాయిని భంగపరచినట్లు అవుతుందని పశ్చిమ జర్మనీని రష్యాఆరోపించుటనుఅర్థంచేసుకొనలేకున్నామనినిన్న అమెరికాపేర్కొన్నది

ఈప్రాంతసమావేశాలుయేవిధంగా కూడ బెర్లిన్ ప్రత్యేకస్థాయికి భంగకరమైనవిగాని, ఉత్తేజపరచునట్టివిగానీ కావని అమెరికా భావించింది అమెరికా విదేశీయాంగశాఖ ప్రకటించింది

పశ్చిమజర్మనీ పార్లమెంటు కమిటీ సమావేశమును బెర్లిన్‌లో జరుపుటకు తలపెట్టి అచట అసాధారణ పరిస్థితులను కల్పిస్తుందని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమజర్మనీలకు రష్యా ఆక్షేపణ తెలుపగా విదేశీయాంగశాఖ జవాబిస్తూ పైవిధంగా పేర్కొన్నది.

తూర్పుజర్మనీ ప్రభుత్వము యొక్క పీపుల్స్ ఛేంబర్‌ను బెర్లిన్ సోవియట్ విభాగంలో రష్యా అనుమతించిందని యిది గమనించదగిన విషయమని, బెర్లిన్ ప్రత్యేకస్థాయి సోవియట్ పశ్చిమదేశాల విభాగాలకు వర్తిస్తుందని వైటుహౌస్ అధికారి శ్రీలింకోలన్ విలేఖరులతో అన్నారు.

మధిర రైల్వే స్టేషనులో విద్యుద్దీపాలుఅమర్చాలి

తాలూకా రైల్వే ప్రయాణీకుల సంఘ అధ్యక్షుని విజ్ఞప్తి

ఖమ్మం, జూన్ 10

మధిర రైల్వే స్టేషన్‌లో విద్యుద్దీపాలు లేక ప్రయాణీకులు యిబ్బందులకు గురిఅవుతున్నారని, ఇది ప్రాముఖ్యము కలిగినప్రాంతమని, తాలూకా ముఖ్యపట్టణమని పేర్కొంటూ యిక్కడ జనతా ఎక్స్‌ప్రెస్ ఆపాలని యీ స్టేషన్‌లో విద్యుద్దీపాలను అమర్చాలని, మధిర తాలూకా రైల్వే ప్రయాణీకుల సంఘ అధ్యక్షులు శ్రీ సోమయాజుల ధర్మరాజు సెంట్రల్ రైల్వే అధికారులకు నివేదించారు. ఈ రైల్వే స్టేషన్ పరిస్థితిని గమనించి తగుచర్యలు వెంటనే తీసుకోవలసిందని ఆయన రైల్వే అధికారులను కోరారు.

క్రొనీడల పేళ్ళు

అసమర్థతకు పెట్టిన పేరు మన రైల్వేలు

★

ప్రజలనుండి ఎక్కువ ఆదాయాన్ని గుంజుతూ అతి అసమర్థంగా ప్రభుత్వశాఖ లేక సంస్థ ఏదైనా ఉన్నదంటే మన రైల్వేలని తక్కినవి ఆలోచించనక్కరలేకుండానే చెప్పవచ్చును. ప్రయాణాల గూర్చి యాత్రిక సౌకర్యాల గూర్చి ఎంతగాప్రచారం చేయబడుతున్నా పత్రికలలో రైల్వేవారి ప్రకటనలు సువిశాల స్థలాన్ని ఆక్రమిస్తున్నా ఆచరణలో మాత్రం ప్రయాణీకులు ముఖ్యంగా మూడవ తరగతివారు కనీస సౌకర్యాలకు గూడా నోచుకోవడం లేదు. పైపెచ్చు రైల్వేలకు వచ్చే ఆదాయంలో అధిక భాగం వీరి నుండే అన్నది సందేహంపరాని సత్యం.

ప్రయాణీకుల ఛార్జీలు, ప్లాట్‌ఫారం టికెట్ రేటు, సామగ్రి రవాణా ఛార్జీలు, రోజురోజుకూ పెంచబడుతున్నా రైల్వేల నిర్వహణ తీరు అసంతృప్తికరంగా ఉన్నది. నిర్ణీత వేళలకు కట్టుబడి ప్రయాణీకుల రైళ్ళు ఎప్పుడూ నడవవు. ఆ విధముగా నడవడం నియమ నిబంధనల పాటించడం వాని స్వైరప్రవృత్తికి భంగమేమో? నేటి స్వతంత్ర భారతంలో అన్నింటికి స్వేచ్ఛ ఉండాలి కదా? రైల్వే టైమ్ టేబుల్‌ల కొనడం శుద్ధ దండుగమారి పని. అవి రైళ్ళ రాకపోకలు ఎంత ఆలస్యముగా జరుగుతున్నా యోగ్రహించడానికి మాత్రమే తోడ్పడగలవన్న భావన సర్వత్రా ప్రస్ఫుటమైనది.

రైళ్ళుఆలస్యంగా నడువని రోజంటూ ఉండదు. ముఖ్యంగా హైదరాబాద్ - విజయవాడలమధ్య నడచే రైళ్ళు గంటల తరబడి ఆలస్యంగా నడుస్తుంటాయి. ఈ ఆలస్యపు నడకలవల్ల ప్రయాణీకులు పొందే బాధలు వర్ణనాతీతం. వేసవి రోజులలో వీరి అవస్థ మరీ ఘోరంగా ఉంటుంది. శ్రాగేందుకు మంచినీళ్ళు సహితం కొన్ని స్టేషన్‌లలో లభించవు. మూడవతరగతిబోగీల్లో ప్రయాణీకుల రద్దీ చెప్పనలవికాదు. రైల్వే అడ్మినిస్ట్రేషన్ వారు పైతరగతి ప్రయాణీకుల సౌకర్యాల ఆలోచించే బదులు మూడవ తరగతి ప్రయాణీకుల అవసరాలు సౌకర్యాల గూర్చి తగు శ్రద్ధతీసుకుంటే బాగుంటుంది.

రైల్వే స్టేషన్‌లలో ఉండే మూడవ తరగతి ప్రయాణీకుల వెయిటింగ్ రూమ్‌లు మన రాష్ట్రంలో అపరిశుభ్రంగాను, అసహ్యంగాను ఉంటాయి. వాటి శోభను వర్ణించాలంటే వానిని పశువుల దొడ్లతో ఉపమింపవచ్చును. ఈ విధంగా చెప్పడం అతిశయోక్తి కాజాలదు. ఇట్టి లోపాలకు అవకతవకలకు కారణం పూర్తి రాష్ట్రం ఒకే రైల్వేమండలం క్రింద లేక మూడు మండలాల క్రింద విభాగితమై ఉండటమని ఎవరైనా అన్నా అది వాస్తవమైనా ఈ రైల్వేలన్నీ పరస్పరం అంతః సంబంధాన్ని కల్గి ఉన్నవేనన్న సత్యం గ్రహించవలసినదే.

ప్రస్తుతావశ్యకత రైళ్ళు నిర్ణీత వేళలకు నడవడం. రైళ్ళ రాకపోకలలోఆలస్యానికి కారణాలుఏమైనా అందుకు ఎట్టి పరిస్థితులు లేక ఎవరు బాధ్యులైనా ఈ లోపాలు తక్షణం సవరింపబడవలసినదే. రైళ్ళు స్టేషన్‌లలోను గంటల తరబడి ఆపబడరాదు. రైల్వేలలో అసమర్థత బాగా పేరుకొని పోవడానికిగల కారణాల విచారించవలెను. ప్రతి సిగ్నల్ మన్, ప్రతి స్టేషన్ మాస్టర్, మొదలుకొని ఇంజను డ్రైవరు,గార్డు మొదలుగాగల ఉద్యోగులంతా సమర్థంగా పనిచేసిన పరిస్థితులు ఎందుకు అభివృద్ధి చెందవు? ఇది యదార్థం కాదని ఎవరంటారు?

రైల్వే బోర్డు రైల్వే ఉద్యోగులలో సమర్థతను పెంపొందించుటకు తగు శ్రద్ధతీసుకోవలెను. రైల్వే ప్రయాణీకుల సౌకర్యాల స్థితి ఇలా ఉండగా రవాణా సౌకర్యాల స్థితి ఇంకా ఘోరంగా ఉన్నది. కొన్ని కోట్ల రూపాయల విలువచేసే బియ్యం వాగెన్‌ల కొరతవల్ల మన రాష్ట్రంలో నిలువ ఉండిపోయిందని వ్యాపారవర్గాలవారు ఘోషిస్తున్నారు. ఒకవైపు ఈ విధంగా బియ్యం నిల్వలు పేరుకొనిపోయాయంటే మరో వైపు కోస్తా జిల్లాల్లో ధరలు విపరీతంగా పెరిగాయట. ఈవాగెన్‌లకొరతకు ధరల పెరుగుదలకు ఎట్టిసంబంధమున్నదో దురూహ్యం.

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రైల్వేమండల నిర్మాణానికి సికింద్రాబాద్‌లో అవసర మదుపాయాల కల్పనకు తన సంసిద్ధతను ప్రకటించింది. తగు వసతిని చూపిస్తానన్నది. ప్రస్తుతంగల ఇబ్బందుల నివారణకు కొంతగానైనా తోడ్పడటానికి సెంట్రల్ రైల్వేజోనల్ హెడ్‌క్వార్టర్స్‌ను ఏర్పరచ చేసేందుకుప్రయత్నాలుగూడా జరుగుతున్నాయని వినికిడి. రైల్వే ప్రయాణీకుల మరియు వ్యాపార వాణిజ్యవర్గాల అవసరాల తీర్చడానికి రైల్వే పరిపాలకవర్గం ఏమాత్రం చర్యలతీసుకోగలదో చూడవలసి ఉన్నది.

పరిపాలనలో అసమర్థత ఉద్యోగులలో అలసత్వం ఏమాత్రం తమింపరానిది. క్రొత్త రైల్వే లైన్లవేయడం ముఖ్యంగా ప్రయాణీకుల రైళ్ళలో మూడవ తరగతి పెట్టెలు పెంచించడం ఈ రోజుల్లో అవసరంగా కాన్పిస్తున్నది. స్లీపింగ్ కోచీలు,డిలక్స్ రైల్వేల ఏర్పాటు చేయడం లేక పైతరగతి ప్రయాణీకుల సౌకర్యాలపట్ల శ్రద్ధవహించే కన్నా మూడవ తరగతి బోగీల పెంచడంవల్ల సామాన్య ప్రయాణీకుల అవసరాలు చాలా భాగం తీరగలవు వాగెన్ల పరభాగ పరిస్థితిని గూడా అభివృద్ధి పరచినప్పుడే వివిధ ప్రాంతాలకు రవాణా చేయవలసిన బియ్యం లాంటి అవసర వస్తువులు పేరుకోపోకుండా ఉండగలవు. వాణిజ్య వర్గాల అవసరాలు తీరగలవు.

[సిహెచ్]

టాగూర్ శతవార్షిక జయంతి

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం నుంచి యువజన కార్యక్రమం

హైదరాబాదు, జూన్ 10

ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుంచి రెండువేల కొకసారి ప్రసారమయ్యే "తరుణ భారతి" అన్నయువజన సంచికా కార్యక్రమం టాగూర్ శతవార్షిక జయంతి సందర్భంలో ఒక ప్రత్యేక కార్యక్రమంగా యీనెల 11వతేదీ ఆదివారంనాడు మధ్యాహ్నం 3 గంటలకుప్రసారమవుతుంది. ఈ కార్యక్రమాన్ని సుభద్రా శ్రీనివాసన్ తయారుచేశారు. టి. యస్. పార్థసారథి సమర్పిస్తారు.

టాగూరుకవికి జోహార్లు అర్పిస్తూ కందుకూరి రామభద్రరావు రచించిన రెండు ప్రత్యేక కృతులు ఇందులో వున్నాయి. శ్రీ ఎమ్ వి. రమణమూర్తి, శ్రీ వోలేటి వెంకటేశ్వర్లు వీటికి సంగీతం సమకూర్చారు. గాయకులు శకుంతలా రామన్, సి. అనంతలక్ష్మి, విజయమూరిలక్ష్మి పాల్గొంటారు.

రేడియోలో ప్రసారం చేయడానికి అనుగుణ్యముగా కందుకూరి రామభద్రరావు అనువదించిన "చిత్రాంగద" అన్న నాటకంలో శ్రీ సి. రామమోహనరావు, ఆర్. బాలకోటేశ్వరి, కె. ఆర్. రాజేశ్వరి, వి సుబ్బలక్ష్మి, సంత్రాజు బాబా పుండరీ పాల్గొంటారు. టాగూర్ రచించిన "చిరుకుమార్ సభ" అన్న హాస్య నాటకంలో కొన్ని దృశ్యాలను శ్రీ టి ఎస్. పార్థసారథి అనువదించి "బ్రహ్మచారుల సంఘం" అనేనాటకం తయారుచేశారు. రాఘవ కళా కేంద్రం సభ్యులూ, ఎమ్ నాగరత్నమ్మ యీ నాటకంలో పాల్గొంటారు.

"అతివో తే శతవర్ష పారే నేటి నుంచి వందసంవత్సరాల తరువాత అన్న వంగగేయాన్ని శ్రీమతిసాధనా బక్షీ, దాని తెలుగు అనువాదాన్ని శ్రీరంగంగోపాలరత్నం గానంచేస్తారు

టాగూర్ కవి రచించిన కథాగేయాలకు సత్యచేసిన తెలుగు అనువాదం "పూజారిణి" అన్న పేరిట ఈ కార్యక్రమంలో ప్రసారితమవుతుంది. ఇందులో శకుంతలా రామన్, సి. అనంతలక్ష్మి,విజయమూరిలక్ష్మి,ఎమ్. వి. రమణమూర్తి పాల్గొంటారు.

ఈనెల 11వ తేదీ మధ్యాహ్నము 3 గంటలకు ప్రసారమయ్యే యీ తరుణభారతి కార్యక్రమాన్ని హైదరాబాదు- ఎమీటర్ల పై కూడా వినవచ్చును.

ఉస్మానియా బి.ఇ. ఫలితాలు

హైదరాబాద్, జూన్ 10

1961 మార్చి, ఏప్రిల్ నెలలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన బి.ఇ. 1,2,3,4 (సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్) పరీక్షల ఫలితములు దిగువ ఇవ్వబడినవి:

బి.ఇ. మొ॥ సంవత్సరం

ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులయినారు:

1 2 3 4 7 9 10 11 13 14 15 17 18 23 25 26 27 29 30 44 46 47 49 50 54 55 56 57 59 60 61 62 63 68 70 71 75 76 77 80 82 83 84 90 91 93 95 97 109 10 11

గోలకొండ పత్రిక

వ్యాసానుబంధం

హైద్రాబాదు. 11 - 6 - 1961 ఆదివారం

ప్రణాళికలు:

సమసమాజవ్యవస్థకు సాధనం

శ్రీ గుల్జారీలాల్ నందా

(ప్రణాళికాసంఘం మంత్రి, ప్రణాళికా సంఘఉపాధ్యక్షులు)

ఒక దశాబ్దంపాటు ప్రణాళికాబద్ధంగా దేశాభివృద్ధి కోసం కృషిచేశాము. మొన్ననే ఒక నెల క్రిందట యీ కృషిలో ఒక కొత్త ఘట్టం - తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైంది. మన మెంతవరకు పురోగమించాం - ఇకపై మనం తీసుకోవలసిన చర్యలేమిటి అని ప్రశ్నించుకోవలసిన సమయం ఇది.

ఆర్థిక పురోభివృద్ధిని సాధించేందుకు ఒక మార్గంగా ప్రణాళికలను అనుసరించడంలో మనకు ఇంకా విస్తృతమైన లక్ష్యాలున్నాయి. ఆర్థిక వ్యవస్థ పునాదులను బలపరుచుకోవడం వ్యవసాయ, పారిశ్రామిక వ్యవస్థను పునర్నిర్మించుకోవడం సాంఘిక సేవా సౌకర్యాలను త్వరితంగా పెంపొందించుకోవడం అత్యావశ్యకంగా కన్పించింది. ఇది జరగకపోతే ప్రజల అవసరాలను తీర్చేందుకు చాలినంతగా త్వరగా మన ఆర్థికవ్యవస్థ అభివృద్ధి చెందలేదు. అందరికీ సమాన అవకాశాలు కల్పించి సాంఘిక సంబంధాలను మరింతగా పెంపొందించేటటువంటివన్నీ సహకారం ఆరోగ్య సహాయాల మూలంగా ప్రజాసామాన్యం సమానంగా పురోగమించడానికి వీలు కల్పించేటువంటిన్ని ఒక సవ్యమైన ధర్మసాంఘిక వ్యవస్థను సాధించేందుకు ప్రణాళికను సాధనంగా పరిగణించాం. కొన్ని సంవత్సరాల క్రితం మన పార్లమెంటు మన సాంఘిక లక్ష్యాలను "సోషలిస్టిక్ సాంఘిక వ్యవస్థ" అన్నమాటల్లో నిర్వచించింది. ప్రజల అవసరాలను తీర్చగలిగే బలీయమైన దినదిన ప్రవర్ధమానమైన ఆర్థిక వ్యవస్థ ద్వారా యీ లక్ష్యాన్ని సాధించదలచాము.

రాజ్యాంగచట్టపు ఆదేశ సూత్రాలలో నిర్దేశించిన ప్రాతిపదిక లక్ష్యాలనే మన పంచవర్ష ప్రణాళికలు ప్రతిబింబిస్తున్నాయి. సాంఘిక న్యాయం, ఆర్థిక న్యాయం, రాజకీయ న్యాయం, మన జాతీయ జీవనంలో సంబంధం వున్న ప్రతిసంస్థలో దాని మూర్తరావాలనీ జీవికకు చాలిన సాధన సంపత్తిని ప్రతివ్యక్తి సమకూర్చుకోవడానికి అవకాశం కల్పించాలనీ, సమాజశ్రేయస్సును దోహదకరమయే విధంగా దేశంలోఉన్న వనరులపై స్వతంత్రం యాజమాన్యం పంచకం కావాలనీ సమాజానికి అవసరమయే రీతిగా ఉత్పత్తి సాధన సంపత్తులు కొద్దిమంది చేతులలో కేంద్రీకృతం కాకుండా చూడడానికి అలా ఆదేశసూత్రాలు నిర్దేశిస్తున్నాయి. ఈ అన్ని లక్షణాలతోకూడిన సమాజ వ్యవస్థను స్థాపించేటట్లు చేయడమే మన ఆశయం. అందువల్ల వర్తమాన సమస్యలను ఒక వంక పరిష్కరించుకుంటూనే మరో వంక భారత జాతి నిర్ణయించుకున్న యీ దీర్ఘకాలికమైన అభ్యుదయ యాత్రాపథంలో మన ఆర్థిక వ్యవస్థను ఒక్కొక్క అడుగే ముందుకు నడిపించుకుపోవడంకోసం మన పంచవర్ష ప్రణాళికలు రూపొందించబడుతున్నాయి.

నిరంతర కృషి ఆవశ్యకత

మనకంటే ఎక్కువగా దారిద్ర్య బాధను ఎదుర్కొంటున్న దేశాలు ప్రపంచంలో కొద్దిమాత్రమే ఉన్నాయి. జనాభా పెరుగుదలకు తగినట్లు అభివృద్ధి చెందకుండా భారత ఆర్థిక వ్యవస్థ అనేక శతాబ్దాలుగా దాదాపు స్తబ్దంగా వుండిపోయింది. అయినప్పటికీ మనకు సహజ వనరులు, అంగబలం విస్తారంగా ఉన్నాయి. అందువల్ల మనం తగిన కృషి చేస్తే మనకు సంకల్ప బలం చేకూరితే, మనం ఊహించుకొనేదానికంటే ఎక్కువ వేగముగా పురోగమించగలం. తన అభివృద్ధికి స్వయంశక్తిపై ఆధారపడగల స్వయంపోషకమైన, స్వయంచోదితమైన ఆర్థిక వ్యవస్థను సాధించగలం. అటువంటి ఆర్థిక వ్యవస్థను మనము లక్ష్యంగా ఎంచుకొన్నాము. ఈలక్ష్య సాధనకై మొత్తం జాతి అంతా కూడా దీర్ఘకాలం తీవ్రకృషి జరపవలసివుంది.

ముఖ్యంగా మనకున్న అంగబలాన్ని వినియోగిస్తూ, సహకార సంఘాలను ఏర్పాటు చేస్తూ వ్యవసాయాభివృద్ధి సాధించడమే మన అధిక పురోగమనానికి ప్రధానమైన మార్గం. వ్యవసాయోత్పత్తి అధికము చేయడం, ఉన్న ఉత్పత్తి సామర్థ్యమును పెంచడమే కాకుండా గ్రామీణ ప్రజలకు ప్రత్యేకంగా వెనుకబడిన వర్గాలకు చెందిన గ్రామీణులకు ఆదాయికాదాయం అధికావకాశాలు చూపించే వివిధమైన ఉత్పత్తి సాధనోపాయాలను కల్పించడం లక్ష్యముగా పెట్టుకున్నాం. అభివృద్ధి కార్యక్రమంలో వ్యవసాయం, పరిశ్రమలు యీ రెండూ ఒకదానితో ఒకటి సన్నిహితంగా ముడిపడిన అంశాలు. పరిశ్రమకు ప్రముఖమైన పాత్ర ఉన్నదనుట వాస్తవమే. కాని వివిధ వర్గాలలోటు వివిధ ప్రాంతాలలోను సమముగా పరిశ్రమల వ్యాప్తమై, ప్రతి ప్రాంతంలోను గ్రామీణాభివృద్ధి మరింత సమన్వితముగా సాగినప్పుడే అవి ఎక్కువగా ప్రజలందరికీ అనుభవానికి వస్తాయి.

ఇటీవలి వరకు భారతదేశ పారిశ్రామిక వ్యవస్థ పునాది అతి బలహీనముగా వుండేది. ప్రాతిపదిక భారీ పరిశ్రమలు, యంత్ర నిర్మాణ పరిశ్రమలవంటివాటిలో అంటే మన సొంత వనరులతో పారిశ్రామికాభివృద్ధిని సాధించలేని స్థితిలో ఉన్నామన్నమాట. ముఖ్యంగా రెండవ ప్రణాళికా కాలంలో ఉక్కు, బొగ్గు, యంత్ర నిర్మాణం, విద్యుచ్ఛక్తి, రవాణా- వీటి విషయంలో చెప్పుకోతగినంత అభివృద్ధి సాధించడముచేత శీఘ్ర పారిశ్రామికాభివృద్ధి! పునాదులు పడినాయి. అయితేనేండ్ల క్రితం పారిశ్రామిక విధాన తీర్మానములో నిర్దేశించినట్లు, ప్రాతిపదిక కీలక ప్రాధాన్యంగల పరిశ్రమలను ఇంకా ఇతరమైనవాటిని పెంపొందించడంలో పబ్లిక్ రంగానికి ఎంతో ప్రముఖ పాత్ర వున్నది. ప్రయివేటు రంగం జాతీయ ఆదర్శాలకు అనుగుణముగా ప్రణాళికా బద్ధమైన ఆర్థిక వ్యవస్థయొక్క ఆదేశాలలో నే పనిచేసేటట్టు చూడాలని మనం నిర్ణయించాం. కాగా పబ్లిక్ రంగాల ద్వారా ఆర్థిక వ్యవస్థలోని కొన్ని పారిశ్రామిక లోపాలను తొలగించడంతోపాటు అధిక శక్తి కేంద్రీకరణం గుత్త వ్యాపారం పెరగకుండా చూడాలనికూడా ఆశిస్తున్నాం. పబ్లిక్‌రంగం క్రమంగా పెరిగి ముమ్ముందు మరింత ప్రముఖ పాత్ర వహించేందుకు వీలుగా క్రమంగా ఇంకా విస్తృతం అవుతుంది. మన ప్రణాళికలద్వారా పబ్లిక్ రంగంతోపాటు, సహకార రంగం అభివృద్ధి చెందాలనీ, చిన్న మధ్యతరహా సంస్థలకు విస్తృతావకాశాలు లభించాలనీ, అన్ని పారిశ్రామిక శాఖలలోనూ కొత్త సంస్థలు ఏర్పాడేందుకు అవకాశాలు ఇతోధికం చేయాలనీ ఉద్దేశిస్తున్నాం.

అంగబల వినియోగం

ఏ అభివృద్ధి పథకంలో అయినప్పటికీ అంగబలాన్ని సక్రమంగా వినియోగించుకోవడం అన్నది ఒక ప్రధానమైన అంశం. విద్య, ఆరోగ్య, గృహ నిర్మాణ కార్యక్రమాల ద్వారానూ, వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాలద్వారానూ పనిలో ప్రావీణ్య ప్రమాణాలు పెంచడానికి కృషి చేయడం శాస్త్ర సాంకేతిక పరిశోధన అభివృద్ధి చేయడం వంటి వాటిద్వారానూ యీ లక్ష్యాన్ని సాధించడానికి ప్రయత్నం చేస్తుంటాము.

విద్య సదుపాయాల విస్తరణ కూడా ప్రధానమైన అంశం. ప్రస్తుతం 6 నుంచి 11 సంవత్సరాల వయస్సుగల పిల్లలకొరకై నిర్బంధోచిత విద్యా విధానం ప్రవేశపెడుతున్నారు. దీని తర్వాత తీసుకొనబోయే చర్యకూడా ప్రధానమైనదే. రాజ్యాంగ చట్టంలో సంకల్పించిన విధంగా 14 సంవత్సరములవరకు వయస్సుగల పిల్లలందరికి నిర్బంధోచిత విద్యా బోధన జరిగేందుకై ఏర్పాటు చేయవలసివున్నది. సాంఘిక సేవా సౌకర్యాలను విస్తరించడం మూలంగా అందరికీ సమానావకాశాలు లభించేందుకు వీలు కలుగుతుంది. అందువల్ల పూర్వంకంటే ఎక్కువగా అన్ని స్థాయిలలోనూ విద్యా వ్యాప్తి, విద్యార్థి వేతనాలు ఇతర రూపాలలో సహాయం మంజూరు చేయడం, ఆరోగ్య పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపరచడం, నీటి సరఫరా గృహ నిర్మాణం ఎక్కువ చేయడం వంటి పనులన్నీ మన ప్రణాళికల ద్వారా నిర్వహించవలసివుంది. ముమ్ముందుగా ఆహారం వస్త్రం, గృహవసతి, విద్యారోగ్యాల విషయంలో దేశంలోని ప్రతి కుటుంబం యొక్క కనీసపు అవసరాలను గుర్తించి వాటిని తీర్చవలసి ఉన్నది.

ఉద్యోగ అవకాశాలు

మనకున్న అనేక సమస్యలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం అనే సమస్య అత్యంత ప్రధానమైంది. సరిగా అభివృద్ధి చెందని ఆర్థిక వ్యవస్థగల దేశంలో ఆర్థిక వ్యవస్థ పునాదులు బాగా బలపడేవరకూ నానాటికీ పెరిగే కూలీ జనానికి సరియైన ప్రతిఫలం ముట్టేవిధంగా పని కల్పించడం కష్టం. పెద్ద ఎత్తున్న పాటకపు జనానికి పని చూపించడానికి అభివృద్ధి కార్యక్రమాలలో అవకాశం కల్పించబడింది.

కాని ప్రారంభ దశలలో యీ కార్యక్రమాలు తగినంత మేరకు తోడ్పడవు. అందువల్ల వీటితోపాటు గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున్న అనువైన కార్యక్రమాలు అమలుజరపాలనీ, ఆ ప్రాంతాలలోకూడా పారిశ్రామిక కార్యకలాపాలు అవిచ్ఛిన్నంగా విస్తారంగా కొనసాగించాలని ఉద్దేశిస్తున్నాం. ఈ విధంగానైన పేర్కొన్న పద్ధతులలో మనం తీవ్రంగా కృషి చేయవలసి ఉంది. ప్రణాళికాబద్ధంగా జరిగిన పది సంవత్సరాల కృషి ఫలితంగా జాతీయాదాయం పూర్వం కంటె దాదాపు 42 శాతం పెరిగింది. అయితే జనాభాకూడా పెరగడంవల్ల తలసరి ఆదాయంలో పెరుగుదల నూరు 18 శాతం మాత్రమే ఉంటుందని లెక్కగట్టారు. నిలకడగా ఏడాదికి 5 శాతం చొప్పున ఆర్థిక అభివృద్ధిని సాధించగల్గుతామని పూర్వం ఆశించాం. కాని మనం ఆలోచనచేసిన దానికంటె ఎక్కువ శీఘ్రంగా జనాభా పెరుగుతున్నదని ఇటీవల జనాభా లెక్కలవల్ల తేలింది. అంటే ముమ్ముందు చాలా సంవత్సరాలవరకూ జనాభా పెరుగుదలను అరికట్టడానికి గట్టిగా ప్రయత్నం చేయవలసి ఉంది. అయినా జనాభా కొంతవరకు పెరుగుదు ప్రమాణాల అభివృద్ధిని కుంఠితం చేయడం తప్పకపోవచ్చును. అంటే భవిష్యత్తులో మనం అభివృద్ధికొరకై ఇంకా తీవ్రంగా ఇంకా శీఘ్రంగా కృషి జరుపవలసి ఉన్నది.

వివిధ రంగాలలోనూ ఇంకా ఎక్కువగా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు పూర్వంకంటె అధికంగా ప్రజా సహకారాన్ని స్వచ్ఛంద కృషినీ సాధించేందుకూ అవసరమైన సామ్మును పెద్ద ఎత్తున ఆదా చేసేందుకు కృషి చేయవలసిఉంది. ఇది మనచేతిలోని పని. అట్టి బృహత్తర కృషి కొనసాగించబడుతుందనీ, తన్మూలంగా సోషలిజంవైపు పురోగమిస్తూ దేశం ఇంకా ఎక్కువ అభివృద్ధిని సాధిస్తుందనే నమ్మకంతోనే తృతీయ ప్రణాళిక రూపొందించబడింది.

ప్రజలు ఉత్సాహంతో సర్వశక్తులా కృషి చేసినప్పుడే యీ ప్రణాళిక లక్ష్యాలు సిద్ధిస్తాయి. అందువల్ల యీ ప్రణాళికలను వాటి ఆశయాలను దేశంలోని ప్రజలందరికీ విశదపరచడం అవశ్యకం.

(ఆకాశవాణి సౌజన్యంతో)

కథ:-

దేవతలు-దెయ్యాలు

శ్రీ ఎ. డి. పాల్‌సన్ బి. ఏ.

"అ ఇన్‌పన్ ఫ్లీట్" అన్న రఘుపతి ఎకౌన్సుమెంటుతో, అప్పటి వరకూ ఆఫీసు ఫైల్స్‌లో తలలుకూర్చి బిడీగాఉన్న మా సెక్షన్ గుమస్తాలంతా ఒక్కసారిగా తలలు పైకెత్తి వాడివైపు చూచారు, క్వశ్చన్ మార్కు ముఖాలతో. "తాచెడ్డకోతి వనమెల్ల చెరచినట్టు" వాడు పనీ చేయడూ, ఇతరులను చేయనీయకుండా, ఎప్పుడూ ఏదో ఒకటి వదురుతూ ఉంటాడని మా అందరికీ తెలుసు. చట్టున ఓగంట పనిచేస్తాడో లేదో, నాలుగ్గంటలు ఏవో ఊకదంపుడు ఉపన్యాసాలు కొడుతూ, అన్ని సెక్షనులు గాలించి వస్తూంటాడు. మా సూపరెంటు అసలే పూర్వశాలపు మనిషి, అమాయకుడు. దానికితోడు శాస్త్ర చెడుతుకూడానూ ఎవరెటుపోతుందీ, ఏంపని చేస్తుందీ కూడా ఆట్లే పట్టించుకోడు-ఎప్పుడూ ఫైల్స్, పేపర్ల గుట్టలలో మునిగి తేలుతూ ఉంటాడు. వేరే లోకంతో నిమిత్తం లేకుండా ఇవన్నీ అవకాశంగా తీసికొని రఘుపతి, ఆఫీసంతా గాలిగొడ్డులా తిరుగుతూ, గాలి వార్తలన్నీ పోగేసుకొచ్చి, మా సెక్షనులో కుమ్మరిస్తూ ఉంటాడు- ఆఫీసులో ఎవరెవరికి ప్రమోషనులొచ్చింది, ఎవరెవరికి రివర్షనులొచ్చింది- శ్రీముఖాలిచ్చింది- ఎవరెవరిని క్రొత్తగా అపాయింటు చేసింది- చివరికి కాన్ఫిడెన్షియల్ మేటర్స్‌తోసహా అన్నీ వైర్‌లెస్ మెసేజ్‌లా సేకరించి, మా సెక్షన్‌కు ప్రెస్సిమిట్ చేస్తుంటాడు- ఇదీ వాడి రొటీన్ బిజినెస్.

ఈరోజు లేటెస్టు న్యూస్ ఏమి ప్రసారము చేయబోతున్నాడోనని మా అందరి కళ్లూ వాడి ముఖాన్నే చూస్తున్నాయి. రఘుపతి ఓ చిన్న ఉపన్యాస ధోరణిలో మొదలు పెట్టాడు. "ఎంతో కాలముగా వర్షం లేక, ఎండకు ఎండి, బీటలువారిన నేలమీద కాసిని వర్షపు చినుకులు పడగానే సంతోషంతో భూదేవి ఒళ్ళు పులకరించినట్టుగా ఎంతో కాలం నుంచి నిర్జీవంగా, కళావిహీనముగా ఉన్న మన సెక్షనుకు నేడొక జీవకళ రాబోతుంది. ప్రతి ఆఫీసుల్లో ఈ రోజుల్లో స్త్రీలకే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారని మనందరికీ తెలుసు. ఎందుకో తెలుసా? పని చురుకుగా చకచక సాగడానికి. అందుకే పక్కన ఆఫీసు వాళ్ళంతా మన ఆఫీసులాగ కాక ఎంతో సంతోషంతో ఉల్లాసంతో పనిచేస్తున్నారు. నేటికి మన ఆఫీసుకూడా పుణ్యం చేసుకోబోతోంది. ఈ దినమే మిస్. వసుందరా దేవి బి.ఏ.అనే ఒక లేడీ అపాయింట్‌మెంట్ అయిందని, ముప్పాతిక మూడుపాళ్లు మన సెక్షన్‌కే రావచ్చునని అభిజ్ఞవర్గాలద్వారా ఇప్పుడే తెలియవచ్చింది. ఇకమనసెక్షన్‌కు ఒక కళా కాంతి చేకూరుతాయని ఆశించవచ్చు" అంటూ ఉపన్యాసము ముగించి మూలకెళ్ళి ఓ గ్లాసెడు మంచి నీళ్ళు త్రాగి, జేబురుమాలుతో ముఖం తుడుచుకుంటూ నా ప్రక్కనే ఉన్నవాడి సీటులోకొచ్చి కూర్చున్నాడు రఘుపతి.

నుందరం అసలే పోజిస్టు. ఎప్పుడూ చెక్కుచెదరని, మడతనలగని, స్టార్చ్ పెట్టిన డ్రైవాషింగ్ బట్టలుతప్ప మరేవీ తొడగడు. ఆడపిల్లలా టాయిలెట్ చేయుండేబయటకుకదలడు. వాడిమేకప్పూ టకప్పూ హెయిర్ స్టయిల్ అన్నీ చూచి మా ఆఫీసంతా వాడిని "హీరో" అని పిలుస్తుంటారు. రఘుపతి ఉపన్యాసం విన్నాడో లేదో తన డ్రాయరులాగి ఎక్కడో మూల నుంచి ఒక, పొట్లం తీసి విప్పాడు. పౌడరు వాసన ఘుమ ఘుమలాడింది. రెండడుగులలో రేస్సు చాటుకెళ్లి ఒక చిన్న ప్యాకెట్ మిఅర్ తీసి, ముఖానికి పౌడరద్దుకొని, హైర్ డ్రెస్ చేసికొని, పై సరిజేసుకుంటూ వచ్చి కూర్చున్నాడు. సత్తార్ సాయిబు నలభైయో పడిలో పడినా, పదుచుపిల్లలంటే మోజు ఎందుకో! గబగబా ప్యాంటు జేబులోనుండి ఒక చిన్న అత్తరు బుడ్డి తీసి ఒక చుక్క చేతికి పులుముకొని, ఇంకొక చుక్కతో దూదిని తడిపి చెవులో దోపుకుంటూ హాలు అంతా ఒక్కసారిగా పెంటు వాసనతో గుప్‌మనిపించాడు. వాడిని ఎవరైనా అత్తరు సాయిబుని పిలిస్తే కన్నుమంటాడు. మరి! రామారావు మేకప్ చేసుకోడానికి టైములేక కంగారుగా కాలరు సర్దుకుంటూ టై సరిజేసినంటూ కొంచెం సడిలించాడు హీరో సుందరం, ఆమెను ఫస్టుసైట్‌లోనే ఇంప్రెస్ చేయాలని.

నల్లకళ్ళద్దాలను వయ్యారంగాతీస్తూ గాలికి చెవులమీదుగా ముఖంమీద పడుతున్న కత్తిరించిన గుర్రం జూలులాంటి ఎర్రని రాగి వెంట్రుకలను మెడవూపుతో సరిజేసి పంటూ గులాబీ రేకుల్లా ఎర్రగా గు పూసుకున్న పలుచని పెదాలమధ్య మల్లె మొగ్గలా తెల్లగా వరుసగా బారులు తీర్చివున్న తన సొగసైన పండ్ల వరుస కనుపించేలా ఓ చిరునవ్వు విసిరింది ఆ యాంగ్లో ఇండియన్ వనిత. ఆమె తన చిరునవ్వుతో మా సెక్షన్నంతా ఓ పూపువూపి అందరినీ ఉక్కిరి బిక్కిరి చేసేయించింది ఓ క్షణంసేపు.

తన నాలుగైంటుకల ముడి వుందో వూడిపోయిందోనని చేతితో తడిమి చూసుకుంటూ వచ్చాడు మా సూపరెంటు. "ఈమె మిస్ లిలియన్. మన టైపిస్టు" అంటూ అందరికీ పరిచయం చేశాడు.

"అరే...బాబ్‌రే బాబ్...ఇటువంటి ఆడదాన్ని ఏ మగవాడు హేండిల్ చేయగలడురా బాబు! ఆశ్చర్యంతో కళ్లు పెద్దవిచేసి ప్రక్కనున్న వాడి చెవిలో వూదుతున్నాడు సత్తారు సాయిబు.

"బ్యూటీ అంటే ఇలా ఉండాలి. దేవతలాంటి మిస్ లిలియన్ రాక వల్ల మన సెక్షన్‌కేగాదు మన ఆఫీసు మొత్తానికే ఒక కళాకాంతి చేకూరాయి. ఈమె మన ఆఫీసుకు ఓ పోపీస్ లాంటిదని చెప్పాలి" అంటూ ఏవేవో నా చెవిలో గుర్రు పెడుతున్నాడు హీరోగాడు జోరీగలాగ.

ఇంతా కష్టపడి న్యూసు సేకరించి మోసికొచ్చిన రఘుపతి ఈగలు జొరబడేలా అలానే నోరు తెరుచుకొని చూస్తున్నాడు ఆమెవంక. చీకిపాలైనే తాటి టెంకాయలాంటి జుత్తుతో మట్టితినే పింజేరులా ఎప్పుడూ జేవురుమంటూ ఉసూరుమియాలా ఉండే నుబ్బారావుకూడా ఎలక్ట్రిసిటీలాంటి శక్తి ఏదో వాడితో జనరేటయినట్టు హుషారుగా, చకచకా పని చేస్తుంటే నాకే గాదు, అందరికీ ఎందో ఆశ్చర్యమేసింది. నిజంగా మిస్ లిలియన్ మా ఆఫీసు మొత్తాన్నే మోపన్‌లో పెట్టిందంటే ఆశ్చర్యంలేదు.

ఇక మా హీరో సుందరం హడావుడి చెప్పలేము. ప్రతి చిన్న దానికి, పెద్దదానికి లేనిపోని పనులు కల్పించుకొని ఆమెతో మాట్లాడుతూ వస్తూ, ఏరకమైనవిలన్న తన్రోపక్కడ్డు రాకుండా చూసుకుంటూ బిజీబిజీగా తిరగడంతోటే సరిపోయేది వాడికి దినమంతా. దానికితోడు వాడు మా కల్‌చరల్ అసోసియేషన్ ట్రజరరు కూడా. ప్రతిరోజు సాయంత్రము ఆమెతో కలిసి క్లబ్బులో టేరమ్సు ఆని, టేబిల్ టెన్నిస్ ఆని ఆడడం; ఆమెను వెంటేసుకొని గార్డెన్స్ ఆని, రెస్టారెంటులని,అబూ-ఇబూ తిప్పుతుంటే, ఇంతతొందరలో ఆ పోజులరాయుడు ఆమెను వలలో వేసుకున్నందుకు మా ఆఫీసంతా ఆశ్చర్యపోయింది. కొంతమంది చిన్నకారు హీరోలు వాడి వైపు వేపకాయలు నమిలినట్టుగా చూచేవారు. ఇలా రోజులు, వారాలు, నెలలు దొర్లిపోతున్నాయి.

ఒకరోజు ఆదివారం ప్రొద్దున్నే కాఫీ తీసుకొని, పేపరు తిరగేస్తూ కూర్చున్నాను మా రూములో. మజ్జానపోజులో వచ్చిన హీరోను చూచి నేను [illegible] యి పో యా ను సారకాయిలా ముఖం వ్రేలాడేసుకొని నా ప్రక్కనే కూర్చుంటూ "అ[illegible]..." అంటూ నాపోయాడు [illegible] మాట పెకిలి రాక. నాకంతా అయోమయంగా అనుపించింది. అసలేమి జరిగిందో చెప్పకుండా, ఇలా శాస్త్రంలో కూర్చున్నవానిలా ముఖం వ్రేలాడేసుకొని కూర్చున్నానేమిటా అనుకున్నాను. ఏదుగా ఏ విలనైనా అడ్డు తగిలి తన హీరోయిన్ని గద్దలా తన్నుకుపోయాడేమోనని అన్నాను. "ఏమిటన్నా? అసలేం జరిగింది?" వాడి భుజం తట్టుతూ అన్నాను.

"మొన్న నేనూ మిస్ లిలియన్ కలిసి ఒక ఇంగ్లీషు పిక్చర్ చూడడానికి వెళ్ళాంగదా. షో అయిపోయింతరువాత బయటకొచ్చి చూసుకునే సరికి నాపర్సు కనిపించలేదు. నా డబ్బూ మన అసోసియేషన్ డబ్బూ మొత్తం మూడు వందలకుపైబడున్న పర్సు కనిపించకపోయేసరికి నాకు కంపం పుట్టుకొచ్చింది. ఈ నెలంతా తిండి ఎలా గడువాలో లేదు అసోసియేషన్‌కు ఏం సమాధానం చెప్పాలో తోచక అయోమయ స్థితిలో పడిపోయాను. నా పర్సు పోయిందని లిలియన్‌తో చెప్పాను. ఆమె కనీసం

(6 వ పేజీ చూడుడు)

కావలెను

గవర్నమెంట్ టెక్నికల్ పరీక్షలకు దిగువ కోర్సులకు బాలబాలికల నుండి దంఖాస్తులు కోరబడుచున్నవి;

సివిల్ ఓవర్‌సీస్, డ్రాఫ్టుమన్ సర్వేయర్స్ కోర్సులు (అన్ని కోర్సులు లోవర్ అండ్ హయ్యర్ పరీక్షలు గలవు)

రేడియో ఇంజనీరింగ్ అండ్ మెకానిక్ కోర్సులు సిటీ అండ్ గిల్డ్సు (లండన్) పరీక్ష.

పోస్టల్ అండ్ రైల్వే టెలిగ్రాఫ్, సిగ్నలింగ్, వైర్‌లెస్ అండ్ టెలిఫోన్ ఆపరేటర్ల కోర్సులు:

యోగ్యతలు:- హెచ్ ఎస్.సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. లేక పి యు సి. ప్యాసు లేక తప్పిన. విజయము గాంచిన అభ్యర్థులు.

సెంట్రల్, స్టేట్ గవర్నమెంట్, ఇంజనీరింగ్ డిపార్టుమెంటులలో ఉద్యోగములు పొందగలరు.

(పాస్పోర్టుపై లకు 6 నెలపై మన్నియార్డరు ప్రిన్సిపాల్. కారక్ టెక్నికల్ ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూట్, తిలక్ రోడ్, హైదరాబాద్-1 కు పంపించి పొందండి.

[Excellent]

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సుపరిసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశ చెందిన వేలకొలది ముసలివారికుసీవించుటకు ఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ. 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కులీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్.పబ్లిక్‌గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

వసంతకుసుమాకరము
అతిమాత్రముమదుమేహమునివారించిమంచి బలమునిచ్చును
సిద్ధమకరధ్వజము
రక్తపుష్టి నరములపటుత్వము బలము సంతోషముకలిగించును.
సువర్ణక్షవ్యాదరసము
అగ్నిమాంద్యము అజీర్తి పోగొట్టును.
శాస్త్రీయమైన ఆయుర్వేద దోషధములు లభించును
శ్రీభుజంగరాజైవద్యశాల
తాళ్లరేవు(పోస్టు)తూర్పుగోదావరిజిల్లా.

ధారావాహిక నవల

జీవన స్రవంతి

శ్రీ పుచ్చా హృషీకేశ్

క్రాలేజీ ఫండ్సులో కొంత వీరికి యిస్తూంది. కనుక దీని బాగోగులు బాధ్యత వారికీ వుంటుంది.

ఆ సలహాలు యిక్కడే యివ్వకూడదా అని...

నో ప్లీజ్- అంటూ రవి ప్రయాణమయ్యాడు.

అయితే- నీవు వెళ్లు- నేను రేపు కలుస్తాను.

నో! నో!- సాయంత్రమే నన్ను కలుసుకోవాలి. నీవు చేయవలసిన పనులు చాలా వున్నాయి. ఎల్లుండే వార్షికోత్సవం జ్ఞాపకం వుంచుకో! అని ముళ్ళ డొంకలోంచి తప్పించుకున్నట్లు రవి అక్కడినుండి బయటపడ్డాడు.

రమణా! మీ మిత్రుడు ఒట్టి పాత చింతకాయ అనుకుంటాను! అన్నది రూప అసూయగా!

అంతేకాదు, వచ్చి వెళ్ళాక్కాయ. బి. పి. వాటి మనిషి. పాత సంప్రదాయాలను విశ్వసిస్తాడు. కాని చాల తెలివైన ఘటం. ఫ్లూటు బ్రహ్మాండంగా వాయిస్తాడు.చక్కగా నటించగల శేరక్టరు యాక్టరు. ఇక అందచందాలలో- చూచావుగా- ఒక్కప్పుడు కాకే లవ్ చెయ్యాలనిపిస్తుంది.

అలాగైతే మన యింట్లోనే రిహార్సల్ జరిగితీరాలి!

నో- నో- అతని మాట- మా ప్రిన్సిపాలుకు వేదవాక్కు. మనల్ని- మన ప్రోగ్రామును కూడ "కేన్సల్" చేయించగల సమర్థుడు. గట్టి చట్టుబట్టరు. ఈ వార్షికోత్సవానికి గొప్ప గొప్ప రాజకీయవేత్తలు, మంత్రులు, పురప్రముఖులు హాజరౌతారు. నీవు తప్పక సన్మానింపబడగలవు. రవి మంచివాడే కానీ, మన యిండ్లకూ...

ఓహో! అదా సంగతి, మా ఇండ్లకు రాడన్నమాట!

మంచివారు ఎప్పుడూ ఒక అడుగు దూరంగానే వుంటారు అన్నాడు దాను ఎగతాళిగా.

ఎవరికి? కోపంగా ప్రశ్నించింది రూప:

మనకే రూపా! నిప్పుతో చెలగాటం ఆడి ఒళ్ళు కాలిన పిదప పశ్చాత్తాపం పొందటంకన్నా ముందుగానే జాగ్రత్తపడ్డాడు తెలివైన మిస్టరు రవి.

అంటే నీ అభిప్రాయం?

నీ చూపుల్లో తగుల్కొని, నీ వలలో పడి, మోహంలో చేపపిల్లవలె తన్నుకోకుండా యెగిరిపోయాడు! "హూ! మన కర్తవ్యం చూడు" అని తబలా లాక్కున్నాడు దాను.

యెగిరిపొయ్యాడా! చూస్తానుగా! ఇతగాడు విశ్వామిత్రునికన్నా, బిల్వమంగళునికన్నా ఎక్కువ కాదు. ఎప్పటికైనా నా దానుడు నావల సిందే- మన యింటికి వచ్చే విద్యాధికులు, ధనవంతులు, కళాకారులకన్నా ఎక్కువా? అని చెదిరిన ముంగురులు సర్దుకుంటూ అంది రూప.

రూపా! యీ దానుడుండగా నీకేం భయం లేదు. ముందు నన్ను అనుగ్రహించు అన్నాడు రమణ.

నీవుండవోయ్, అన్నిటికీ నేను వున్నానంటావు! చేజిక్కిన అదృష్టాన్ని జారిపోయాడు!

శాంతించు రూపా! శాంతించు. నీవన్నట్లు నేను నాకుగా పాపాల భైరవుణ్ణి ముందు నన్ను ప్రసన్నం చేసుకో. రూపా- నిన్ను- నీ కోపాన్ని చూస్తుంటే- ఆహా! ఏమి చెప్పను. నాకదోలా వుంది రూపా! హోల్మీనిస్టుని చూచి పాయిందవోయ్ అటాజా! (విరహంతో పద్యము పాడును.)

పూర్ణచంద్రుని సొగసు- నీ మోము
జూడ
మనను దాళకయున్నది-ఏమని
పచింతు
మునుప గోపీల- బిగియించు
మునుల్ల గాన వశముకానిది-

ఏమిటి? అంటాడు దాను మధ్యలో.

మనస్సు- దానూ! అంటూ

వశము కానిది- నాకెట్లు? వశము

లలనా...

అని పద్యాన్ని ఆలాపిస్తూంటే- రూప చకచక నవ్వేస్తుంది.

అబ్బా! కోపం పోయిందా- రూపా.?

కోపానికేంగాని- ఈ మా టె ఆ రవి అంటూ నా పాదాలమీద వాలాలి! అదీ నా ప్రతిజ్ఞ.

అలా జరక్కపోతే? అన్నాడు రమణ. మళ్ళా రెచ్చగొట్టూ!

నేను సర్వం విడిచి అతనికి దాసురాలౌతాను. అతన్ని పూజిస్తాను; గౌరవిస్తాను.

అందుకూ రవి ఒప్పుకోకపోతే?!

ప్రాణత్యాగం చేస్తాను.

ఏం? రవి అంత రూపసియా! మన్మథుడా! నీవు చూచినవారిలో యింత రూపసి కనుపించలేదా?

లేదు రమణా! ఆ చక్కని శరీరం- పొడవైన బాహువులు, విశాలమైన నుదురు. కమలరేకులవంటి ఆ కండ్లు ఆ-ఆ. యితడు ఓ దేవతామూర్తి- మేకప్ లేకుండా మెరిసిపోతున్నాడు అని మైమరచి అంటూంటే

గట్టి చిక్కే వచ్చిందే అన్నాడు రమణ.

మరేం ఫరవాలేదు. మీ వార్షికోత్సవం ముగిసేవరకూ జాగ్రత్తగానే వుంటాను. నీవు యీ విషయంలో నాకు తోడ్పడాలి సుమా అన్నది రూప.

సరే! ఆ తర్వాత నా మెహం యెవరు చూస్తారు? అన్నాడు రమణ నిరుత్సాహంగా!

అబ్బా! అలా అనకు రమణా! మా దానుకూడ నీకు సహాయపడుతాడు.

ఆ మాట విసేసరికి దాను ఎలా అన్నాడు.

ఓమాట రూపా! నీ ప్రతిజ్ఞ జ్ఞాపకం వుంచుకో! మానవ కులవారు ప్రాణ త్యాగం చేసినా ఆత్మవంచా పాపం అంటదు. కాని నీవు ప్రాణత్యాగం మాత్రం చెయ్యకు, అది నీకు నిష్ప్రయోజనం. పైగా శాశ్వతంగా అపకీర్తి పాలౌతావు.

నన్ను అవమానపరుస్తున్నావా మామా (దాను.)

అవమానంకాదు. వున్నమాట అన్నాను. చదువుకున్న వారితో పని ఏమంటావ్ రమణా!

ఛీ-ఛీ-యెంతమాట. ఆవమానమే. ఆపద్భాంధవురాలు! అన్నాడు రమణ.

అతని మాటల్లోని భావం రూపకు అర్థం కాకపోలేదు.

కాని ప్రస్తుతానికి మౌనం వహించింది.

ఈ పూట నీ అనుగ్రహం కలుగలేదు. వచ్చినదారిని పోతున్నా- చీర్యో! రూపా అంటూ రమణ నిష్క్రమించాడు.

రూపా! నేను వెనుక ఓ మాట అన్నాను. జ్ఞాపకముందా! నీవు నీ వంద్రెంలో నెగ్గాపంటే ఆరవిసేఆరాధ దేవతగ భావించి యీ పానివృత్తి విడిచిపెట్టు.నుభించు.నీలోఎన్నినుగుణ సంపదలు, సంగీతం సాహిత్యం, వున్నా. సంఘం నిన్ను ఓ చీడ పురుగులా చూస్తుంది. విన్నావుగా రమణ మాటలు. ఛీ-ఛీ-యేం బ్రతుకు-నీతి జాతిలేని వైభవ బ్రతుకు. కాకిలా కలకాలం బ్రతకటంకన్నా హంసగా ఆరు నెలలు బ్రతికితే చాలు. అని దాను మంచి మార్గంలోకి త్రిప్పుటకు ప్రయత్నిస్తున్నాడు.

అవును! మామా! నీవు చెప్పినట్లు నా యీ శరీరాన్ని యీ తుచ్ఛులకు ధారపోయను. అయినా నేను, పీరికి యిచ్చింది శరీరమే. నా హృదయం ఎవ్వరికీ అంకితం కాలేదు. నా పవిత్ర ప్రేమ యెవ్వరికి లభ్యం కాలేదు.

నీ వు చెప్పినట్లు నేను మంచి మార్గం అవలంభిస్తాను. యీ రోజు నా హృదయం బాగా గాయపడింది. నిన్ను మా అమ్మ ఆదరించినందులకు, నా జన్మ ధన్యంచేయ సంకల్పించినందులకు నేను సర్వదా కృతజ్ఞురాలను.

అని కంట తడిపెట్టి వల వల యేడ్చింది.

దాను ఆనంద బాష్పాలు రాలుస్తూ- నేను సర్వసంగ పరిత్యాగినై. జడధారినై-మరల యీ నరక కూపంలో ప్రవేశించినందులకు-నేచేయు మంచి పని నిన్ను సన్మార్గంలోకి మార్చటమే అదే నా పాపాలకు ప్రాయశ్చిత్తం రూపా! అంటూ రూపను ఓదార్చాడు. రూప భారమైన వేదనా నూదయంతో తన మేడ గదిలోకి వెళ్ళిపోయింది.

(6)

ఆ రోజు వార్షికోత్సవ ప్రారంభ శుభదినం. కాలేజీ పాడుగునా, బయట విశాలమైన పందిరి, రక రకాల విద్యుద్దీపములతోనూ, రంగు రంగుల తోరణాలతోనూ, చక్కగా అలంకరింపబడినది. ఆ రోజు జిల్లా జడ్జి అధ్యక్షత వహించారు.

పాత విద్యార్థులు, పెద్ద పెద్ద ఉద్యోగస్థులై, తమ తమ విద్యార్థి దశను తలుచుకుంటూ సభను ఆనందోత్సాహములతో అలంకరించారు. పురప్రముఖులు, అతిథులు హాజరైనారు. జిల్లా జడ్జికూడ ఆ పాఠశాల పాత విద్యార్థే కనుక, తన హోదాను మరచి ఆనందంతో, తన సతీమణితో వేదిక అలంకరించారు. ప్రిన్సిపాలు తమ నివేదిక చదివారు. పండితులు శ్లోకాలు వల్లించారు.

అన్ని అయిటములు పూర్తి అయ్యాక (ఫేన్సీ) విచిత్ర వేషధారణ అని ప్రకటించారు. ఈ లోపున ప్రిన్సిపాల్ గారు జడ్జీగారిని సమీపించి పురస్కరించమని కోరారు.

వారు వెంటనే లేచి. యిలా అన్నారు.

"నేను ఫేన్సీ డ్రస్సులోని వ్యక్తిని కాను. నా ప్రసంగం తర్వాత వారువస్తారు". అనగానే సభాసదులు గొల్లున నవ్వారు. తదుపరి అధ్యక్షులు ప్రసంగిస్తూ నేను ఈ పాఠశాలలో చదివి, యీ నాడు అధ్యక్షులుగా వచ్చినందుకు-ఎంతో సుకృతంచేసి యుండాలి! ఈ పాఠశాల వెనుకటి కన్నా చాల అభివృద్ధి చెందుతూంది.

ప్రతి యేడాదీ క్రొత్త తరగతులు ప్రవేశపెట్టుచూనే వున్నారు. ఈ పాఠశాలలో చదివినవారు గొప్ప గొప్ప పదవులలో వున్నారు. వారందరూ నేడు పాత విద్యార్థులుగా మారి వారి హోదాలను మరచి మన యెదుట వున్నారు. మాకు మొన్న ఆటల పోటీలు జరిగినవి. నేను అంటే నా శరీరం ఆడే పరిస్థితిలోలేదు. అందుకు విచారించాను. కాని మా పాత మిత్రులందరూ మరల లాగులు తొడుక్కొని ఆటలాడుతూంటే నేను చెప్పలేనంత ఆనందాన్ని పొందాను. కండ్లుమూసి తెరచేలోగా ఒక్కసారి ప్రపంచం వెనుకకు తిరిగి మమ్ము విద్యార్థి దశలోనికి తెస్తే ఎంత బాగుండునో అనిపించింది. అని తన ఆనందాన్ని తెలిపుచ్చారు. అనంతరం విచిత్ర వేషధారణ జరిగింది. అందు వృత్తమైన వాటికి జడ్జీగారి శ్రీమతిచే బహుమతులు యిప్పించారు.

ఆటల పోటీలో కృతార్థులైన పాత విద్యార్థులకుకూడ పారితోషికాలు యివ్వబడ్డాయి. ప్రిన్సిపాలుగారు చిన రకు పందిన సమర్పణచేస్తూ మరుసటి దినం కార్యక్రమం వివరించారు. ఇలా వరుసగా మూడు రోజుల కార్యక్రమాలు జరిగాయి. నాల్గవరోజు విద్యాశాఖా మంత్రిగారిని అధ్యక్షులుగా ఆహ్వానించారు. ఆ రోజు విద్యలో హెచ్చు మార్కులు వచ్చిన వారికి ప్రయిజులు యిచ్చారు. రవికి చాలా ప్రయిజులు ముట్టాయి. అనంతరం రవి నిర్వహణ క్రింద సోక్రటీస్ నాటకం ప్రదర్శింపబడింది. అందు రవి నటనకు అందరూ శ్లాఘించారు. ఉత్తమ నటుడిగా పొగిడి మంత్రిగారు ప్రత్యేకమైన బహుమతులిచ్చారు- "తెలివికితగ్గ శీవి, అందం, ఆరోగ్యం, విద్యవున్న రవి భవిష్యత్‌లో బాగా అభివృద్ధిపొంది యీ కాలేజీకి మంచి పేరు తెచ్చే విద్యార్థిగా ఆశీర్వదిస్తూన్నా"నన్నారు.

ప్రతిదినం అన్ని కార్యక్రమాలకూ రూప హాజరౌతూంది. నాటికి రవియందు ప్రేమ అభివృద్ధి చెందుతూంది. వేషధారణలో రవిని, అతని నటనా కౌశల్యాన్ని చూచి, ముగ్ధురాలైంది. మంత్రిగారి పొగడ్తలు విని, సుగుణవంతుడు, రూపవంతుడు విద్యావేత్త అయిన రవి తనకు లభిస్తాడా అని, తన కంఠటి యోగం కలదా? అని పరి పరి విధాల చింతిస్తూ, "వ్యసనం" అంటే యేమిటో తెలియని రూప మనో వేదనతో యిల్లు చేరుతుంది.

మరుసటి దినం ఐదవరోజు కార్యక్రమం. ఈ దినం రూపకు రవియొక్క వేణు గానం వినే భాగ్యం కలిగింది. వేలాది ప్రజలను సంతోషసాగరంలో ముంచిన ఆ సౌందర్యమూర్తిని, రెప్పవాల్చకుండా నిండు మనస్సుతో చూస్తూ, మన్మథ జ్వర తాపమున, యెప్పుడాతని ఆలింగన సుఖం లభిస్తుందో అని, అతని బిగి కౌగిటచేరు అదృష్టం తనకున్నదో లేదో అని వ్యాకులత చెందుచూ, వుంటే కొందరి దృష్టి ఆమెయందలి ఆస్వస్థతను గుర్తింప కలిగినది. ఇంకలో కార్యక్రమం ముగిసింది. సభ చెదిరిపోతూంది. కొందరు వేదిక చుట్టూ మూగారు వారిని త్రోసుకుని ముందుకు వచ్చి:

నమస్తే రవిగారూ! అన్నది రూప! నమస్తే!

మీ వేణు గానం నన్ను సంతోషపరిచింది. నా ధన్యవాదాలు అందుకోండి.

అలాగా-థాంక్సు.

రవీ యువర్ ప్రోగ్రాం యక్సలెంటు (ఒక వ్యక్తి) ఐ, నెవర్, యక్సుపెట్టు, సచ్ ఎనార్టు విత్ యూ! (మరియొకడు)

యింతలో ప్రిన్సిపాల్ గారువచ్చి! రవీ-వెరిగుడ్-థాంక్సు. ఫర్ యువర్ బిటం.అన్నారు. ఓ రూప! యువర్ డ్యాన్సు టుమారో అన్నారు-రూపను చూసి-

అవునండీ! మరి మీ రవిగారిని మాక్కూడా వాయించమని చెప్పండి ప్రిన్సిపాల్ గారూ! అన్నది రూప.

ఓ యస్-రవివి చూచి రవీ యుమస్టు ఫాలో దెమ్. అన్నారు- యస్- సార్ అన్నాడు రవి-

అలాగైతే! మా యింటికి రావాలి రవిగారూ అన్నది సంతోషం పడుతూ!

క్షమించండి! నేనక్కడకు రాలేను- మీరే వుదయం మీ ఆర్కెస్ట్రాతో కాలేజీ మీటింగు హాలుకు రావాలి

రమణను చూచి "రమణా" నీవు వాళ్ళను మీటింగు హాలుకు తీసుకు రావాలి- అన్నాడు రవి-

యస్- యువర్ ఆనర్-అన్నాడు రమణ చిరునవ్వు విరజిమ్ముతూ!

(ఇంకా వుంది)

నిర్మల్‌లో భూములేని హరిజనులు

ముఖ్యమంత్రికి మెమోరాండం

నిర్మల్, జూన్ 10

భూములేని హరిజనులకు పోరంబోకు మెహసూరా గాయిరాన్ భూములిచ్చి కేటాయించాల్సిందిగా కోరుతూ స్థానిక హరిజనులు పంపిన మెమోరాండాన్ని నిర్మల్ మున్సిపాల్టీ ఉపాధ్యాయుడు తాలూకా కాంగ్రెసు కమిటీ సభ్యుడు నగు మహ్మద్ ఫకుద్దీన్ నాల్గోతేదీన హైద్రాబాదులో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యనుకలిసి అందజేశారు.

భూములకేటాయింపునకై ఫిబ్రవరి 7న పెట్టుకోబడిన దరఖాస్తుపై ఎటి చర్యలూ తీసుకోబడనందున ఫకుద్దీన్ ముఖ్యమంత్రిని స్వయంగా కలిశారు ఆయన ఎపిసి. కార్యదర్శి శ్రీ వి.వి.రాజునుకూడా కలిసి మెమోరాండం ప్రతిని అందజేశారు.

చిటగాంగ్ విప్లవ వీరుడు:

అనంతసింగ్

శ్రీ గొట్టుముక్కల కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

ఆ విధంగా తనకుతానే పోలీసువారికి పట్టుబడడంలోకూడ; ఆత్మ విశ్వాసమూ, నిగ్రహమూ, గొప్ప దనమూ వున్నవి. 1930వ సంవత్సరం జూన్ 28వ తేదీన కలకత్తాలో అతను పట్టుబడ్డాడు. అతను పట్టుపడడానికి ముందుగా ప్రభుత్వపు రహస్య పరిశోధక శాఖ డి. ఐ. జి. మిస్టర్ లోమన్‌గారికి తాను పట్టుపడనున్నట్లు వ్రాశాడు.

అందులో "కొన్ని వ్యక్తిగత కారణాల వలన నేను పట్టుబడిపోతున్నాను. నేను పశ్చాత్తాపపడినానని కానీ, యెవరూ ఆశ్రయమిచ్చేవారు లేకుండా అయిందని కానీ, అందువల్లనే పట్టుబడుతున్నానని యేమాత్రము తలంచకండి. నేను యేమాత్రమూ పశ్చాత్తప్తుని కాలేదు. ఇప్పటికీ రక్షణలు పొందడమూ యేమంత దుస్సాధ్యం కాదు. ఈ బెంగాలులో యొక్కడైనాకానీ, ఇండియాలో నైనాగాని ..... యొక్కడైనా ఆశ్రయ రక్షణలు కలిగించుకోగలను" అని వ్రాశాడు.

పోలీసువారిని అనేక సందర్భాలలో మీద మీద కన్నుగప్పి తప్పించుకుంటూ విసిగించిన వ్యక్తి అవిధంగా తనకు తానే చిక్కిపోవడానికి ఒకే బలవత్తరమైన కారణము. తన అనుచరులైన యువక బృందాన్ని దృఢదీక్షా క్రమశిక్షణా బద్ధులను చేసి; పోలీసుల చిత్రహింసలకూ, క్రాను పరీక్షలకూ కూడా మోసపోయి లొంగిపోకుండా వుండగలిగినట్లు చేయాలన్న సంకల్పమే యిందుకు కారణము.

ప్రజలు "సెభాష్ అనంతసింగ్! యెంత అసాధ్యుడవయ్యా, బాబూ ఈ సాహసం యింకెవరిలోవుంది? చిక్కాడనేకాని, జైల్లో తనవారితోటి పనులు కాగానే మళ్ళీ బయటికి వచ్చేస్తాడు" అని చెప్పుకొనేవారు. గొప్పగొప్ప ప్రభుత్వాధికారులుకూడ అతనిముందు తలలు వాల్చేవారు. చిటగాంగ్‌లోని డి.ఐ.బి. సూపరింటెండెంటు మిస్టర్ స్పెంగ్ ఫీల్డు నన్ను (శ్రీమతి కల్పనాదత్) అరెస్టు చేసిన తర్వాత "అనంతసింగ్ అంటే నాకు పరిపూర్ణ గౌరవము వుంది. అలాంటి యువకుని నేను యెక్కడా, ఆఖరుకు స్వతంత్ర దేశాలలోకూడా చూడలేదు. ఉండబోడుకూడ" అన్నాడు.

అతనిలో విచిత్రమైన మూర్తిమత్వమూ, సమయోచిత భావనా సంపదలూ వుండేవి. జైల్లో మామూలు నేరస్థులనే కాకుండా జైలు కాపలాదార్లను కూడా తన వలుకుబడిక్రిందికి తెచ్చుకున్నాడు. జైల్లోవున్నా, బయటి ప్రజలతో సంబంధాలు నిరాటంకంగా పెట్టుకొనడమనేది ప్రజల్లో అతనికతడే సాటి. జైల్లో వుండగా పుస్తకాలూ, వార్తా పత్రికలేకాకుండా జైలు విధ్వంసనకు వేసుకున్న ప్లాను అమలు చేయడానికి కావలసిన ఆయుధ పరికరాలు కూడ తనకు అందే యేర్పాట్లుగావించుకున్నాడు. కాని జైలు విధ్వంసకపు ప్లాను దానికి సంబంధించిన జైల్లోని కొందరు అనుచరుల చిన్న పొరపాటు కారణంగా విఫలమైంది. మాష్టర్‌దా (సూర్యసేనుడు) అనేవాడు. "అనంతసింగు యీ ప్రపంచాన్ని తల్లకిందులు చేస్తాను అని కనుక అంటే, నేను నమ్మలేను అని చెప్పుటకు నాకు సాహసంలేదు. దానికైనా అతను సమర్థుడే!" అని.

అతను బయట వుండగా చూడడానికే నాకు తటస్థించలేదు. అతను జైలుకు వెళ్లిన తర్వాత నే నాకు నేరుగా పరిచయం కల్గింది. ఆడవాళ్ళను రహస్య విప్లవ ఉద్యమాలలోకి తీసుకొనే విషయంలో అతను తీవ్ర వ్యతిరేకి. సుమ్ములను నమ్మేవాడు కాదు. ఆడవాళ్ళతో కలిసి తిరిగే మగవాళ్ళనుకూడ నమ్మేవాడు కాదు. "అలాంటివారిని నేను నమ్మలేను. అందుకే అల్లంత దూరంలోనే వుంటి తాను. ఇది అన్యాయ ప్రవృత్తి అనుకుంటారేమో? కావచ్చు. కాని ప్రతిజ్ఞానిని విశ్వాసంలోకి తీసుకొని ప్రతి పనిలో ప్రమాదాలకు లోనుకాజాలను" అనేవాడు. ఈ విషయములో మహాకఠినముగా ప్రవర్తించేవాడు. అతను పట్టుబడిన తర్వాత నాతో పరిచయం కలిగింది. అనంతసింగ్ విశ్వాసపాత్రురాలను అయినానంటే, అనంత ప్రపంచంలోనే మహోన్నతమైన గౌరవం సంపాదించినట్లయింది నాకు. అతనిలోని ఆత్మ విశ్వాసం అతిదృఢమైనది. అందరికీ ఆకర్షణీయమైనది. నేనుకూడ యేదీ దుస్సాధ్యమైనది కాదనీ యేదైనాసరే చేయవచ్చునని అనుకొనేదాన.ను. అందునుంచే అతను తన ఒక సరికొత్త కార్యక్రమ వివరాలు నాకు చెప్పే సరికి ఆశ్చర్యమూ, సంతోషములతో ఉబ్బితబ్బిబ్బై పోయినాను. పట్టణములో అంతటా ఉద్యమ కార్యక్రమాలు ఆరంభించాలనీ, అలా చేస్తే జైల్లోకికూడా ఆ ఉద్రేకమూ సంచలనమూ వ్యాపిస్తుందనీ దాని ద్వారా యెలాగైనా అతనిని (అనంతసింగును) జైలునుండి బయటికిరప్పించుకోవచ్చుననీ ఆ ప్లాన్ ముఖ్యాంశాలు. ఆయన వద్దనుండివచ్చిన వార్తాహరుడు "ఈ పని చేయగల నమ్మకముఉన్నదానికా?" అన్నాడు. "చేయగలననే అనుకుంటాను" అని జవాబిచ్చాను. ఆ యువకుడు "ఈ విశాల ప్రపంచంలో చేయలేనిదంటూ లేనేలేదు అని అనంతసింగ్ అనే మాట జ్ఞాపకం ఉంచుకో!" అన్నాడు.

అనంతసింగ్‌తో యేమాత్రం పరిచయమైన వాడికైనా యొక్కడ లేని అపారమైన బలమూ ఆత్మవిశ్వాసమూ కలిగేది. అందుచేత తుపాకి పత్తులూ తదితరమయిన దాగ్ధనిక పరికరాలు తయారు చేయడానికి పూనుకున్నాను. అతని ఆదేశాల ప్రకారం కలకత్తానుంచి దారిపకాలూ వగైరాలు సీసాలకొద్దీ తెచ్చేదాన్ని. ఆపుడు 16 లేక 17 యేళ్ళ వయసే నాకు. అయినా యేపని అయినా చేయగలను అనిపించేది.

మా యత్నమంతా ఒక చిన్న దుస్సంఘటన కారణంగా బయటకు పొక్కింది. కాని అంత పెద్దయెత్తున చేసు చేసుకున్న పథకమూ మా ధైర్య సాహసాలకు ప్రభుత్వాధికారులు ఊగిపోయినారు. జైలుకు చుట్టూరా పట్టణంలో అనేక కీలకస్థానాలల్లోనూ డైనమేట్లూ వైరింగూ అమర్చబడి వుండేవి. ఆయుధాలు జైల్లోకే చేరిపోయినవి.

ఆరేడుగురు మా పిల్లకాయలు పోలీసులకు పట్టుబడినారు కాని యేమీ వాళ్ళనుండి పోలీసులకు కూపీ తీయడానికి సాధ్యపడలేదు. అంతపెద్ద యెత్తున పట్టణాపు నడిగర్భంలో పట్టపగలే జరిగిన విప్లవ సన్నాహాల కూపీ తీయజాలకపోవడంతో తమకు చెడ్డపేరేకాక సంజాయిషీ నోటీసులు కూడా రాగలవేమో పై అధికారుల నుంచి అని పోలీసులు గడగడ లాడిపోయినారు. ఇంక వేరే మార్గమేమీ లేదక అనంతసింగుతో రాయబారాలకు దిగి రాజీ ఒడంబడికకు అంగీకరించారు. ఆ పట్టుబడిన బాలురమీద సాధారణ నేరంక్రింద కేసులు తయారుచేసి స్వల్పశిక్షలతో వదలాలని ఒప్పందల అయినది. కాని అలా కాకపోతే వాస్తవంగా అప్పటి పరిస్థితులలో యేమాయాలు సాక్ష్యముతోనైనా వాళ్ళందరినీ ఆజన్మాంతి జైలుశిక్షలు సులభంగా పోలీసులు వేయించగలిగేవారు. కాని ఆ ఒడంబడిక కారణంగా ఒక సంవత్సరలలోగానే వాళ్ళందరు బయటవడ్డారు.

అతను జోనులో వున్నపుడు యెప్పుడూ ప్రాసిక్యూషన్ వైపు సాక్షులను ప్రతివాదుల పక్షాన నిలచి క్రాను పరీక్ష చేసేవాడు. అతను ఆ క్రాను పరీక్షలో ప్రాసిక్యూషన్ వైపు సాక్షుల వాంగ్మూలాలను ఛిన్నాభిన్నం చేయడంలోమాపే నేర్పు తీక్షణవాదనా విధానమూ చాకచక్యమూ న్యాయస్థానంలో తెలుపడిన న్యాయవాదులనుసైతము దిగ్భ్రాంతులను చేసేవి. ఆ స్థానికంలోని "పాంచజన్యము" అనే దినపత్రిక మొదటి పేజీలో పెద్ద అక్షరాలతో "ప్రాసిక్యూషన్ సాక్షులను సింహంపిల్ల క్రాసుపరీక్ష!" అనే శీర్షికతో ప్రచురించేది. పత్రిక కార్యాలయంనుండి వెలువడిన మరుక్షణంలోనే వేల సంఖ్యలో ఆ పత్రిక సంచికలు మిగలకుండా అయిపోయేవి.

తెలుగులోనూ, తెలుబయటా ప్రతివాడూ అనంతసింగు ఉరితీయబడుతాడని పూర్తిగా నిశ్చయం చేసుకున్నారు. ఆఖరు దర్శనానికని బహిర్మండలంగా ప్రజలు గుంపు గుంపులుగా కోర్టువద్ద వారిధి కట్టినట్టుగా వచ్చి కాచుకొన్నారు. కాని అనంతసింగుకు ఉరిశిక్ష పడలేదు; సరికదా ఆజన్మాంత జైలుశిక్షనుకూడ ప్రకటించడానికి ప్రభుత్వానికి ధైర్యం చాలకపోయింది. ప్రజలకు అతనిపట్ల వున్న భక్తివిశ్వాసాలూ ప్రజలకు ఆగ్రహావేశాలు కలిగితే రాబోయే పరిణామాలూ ప్రభుత్వం తెలుసుకొన్నది. ఇంగ్లీషు జడ్జి జైలులోపలనే జడ్జిమెంటువ్రాసి పెట్టి నిముషాలమీద విమానమెక్కి చిటగాంగునుంచి వెళ్లిపోయినాడు. ఆరోజు వుదయం మొదలు ప్రతిరోడ్డు మలుపుల్లోనూ ముఖ్యప్రదేశాలలోనూ మిలిటరీ దళాలను ఏర్పాటుచేశారు. పట్టణంలోని యువకులను యెవరినీ వారివారి యిళ్ళ గడపలు దాటనివ్వలేదు ఆనాడు.

ఆరోజు చిటగాంగులో మా కాలేజిలో సైన్సు క్లాసులో కూర్చొని వున్నాను. కాలేజి సమీపంలోనే వుండే యే యొకరిద్దరు విద్యార్థులో మాత్రమే కాలేజికి వచ్చారనాడు. ప్రొఫెసరుకూడ ఆలస్యం చేశాడు. ఒక గంట ఆలస్యంగా వచ్చాడు. మా క్లాసులోకి వచ్చీరావడంతోటే "ఆయుధాగారంమీద దాడిచేసి పట్టుబడినవారికి శిక్షలు యివ్వబడినవని అన్నాడు. ఊపిరి బిగపట్టి ఆలకించాను ఆ మాటలు. మిగతా విద్యార్థులనూ చెవులు నిక్కపొడుచుకొని ఆలకించారు. వాళ్ళ మొగాల స్థితి చెప్పలేను. నెత్తురు చుక్కలేదు. స్తబ్ధులై పోయినారు. మాడిపోయినట్లయినవి మొగాలు. మా ప్రొఫెసరుగారు "యెవరికీ ఉరిశిక్ష పడలేదు. అనంతసింగుకు కూడా" అన్నాడు. ఆ వాక్యం విన్నప్పటి మా విద్యార్థుల ఆనందం, నోటమాట రానీయలేదు. కొన్ని నిముషాలతర్వాత "వాళ్ళందరినీ స్టీమరులో చిటగాంగునుంచి అన్యప్రదేశాలకు తీసుకవెళ్ళారు" అన్నాడు మా ప్రొఫెసరు.

చిటగాంగు నగరంలో ప్రతిఇంటా ప్రతి వీధిలో ప్రతివాని నోటా "అనంతసింగ్ ఉరితీయబడలేదు" అన్నమాటే మారుమోగి పోయింది. నేను కాలేజీనుంచి యింటికివెళ్ళేసరికి మా తాయనమ్మ "రోజూ ఈశ్వరుని మొక్కుకొనే దాన్ని ఉదయంపూట మా అనంతుని రక్షించుమని నా ప్రార్థనలు ఈశ్వరుడు అంగీకరించాడు" అన్నది ఆనందంతో.

అనంతసింగ్ వీరోచిత కృత్యాలు, ప్రశంసలు ప్రజాసామాన్యం నుంచి మాత్రమే కాకుండా మాష్టర్‌దా (సూర్యసేనుడు) నోటకూడ విన్నాను. అతని వ్రాతలనుంచి కూడ తెలుసుకొన్నాను. అతను తన జీవిత చరిత్రను జైల్లో వుండగా వ్రాసి బయటకు మాకు పంపించాడు. అతను ఆ రచన సరళమైన భాషా, శైలీ గలిగి విషయాలు డొంకతిరుగుడు లేకుండా మామూలువానికికూడ సులభముగా తెలిసే విధంగా వ్రాశాడు. కఠినమైన మారుమూల శబ్దాలు కానీ దీర్ఘ సమాసాలు కానీ వెతికినా దొరకవు. అతను తన హృదయంలో నుంచి వచ్చిన భావాలను యథాతథంగా చిత్రించాడు. ఆబాలగోపాలానికీ చదవడానికి ఆకర్షితమైపోయింది. ఆయన రచనలు చదివిన తర్వాత యెవరు యే విషయాన్ని అయినా తీవ్రంగా మనసుపెట్టి ఆలోచించుతాడో, చెప్పదలచుకున్న విషయాలలో నుస్సందైమైన విశ్వాసం కలిగివుంటాడో అట్టివాడు ఉత్తమ రచనలు వ్రాయగలుగుతాడు అని గ్రహించగలిగినాను.

ఇతరులతో వ్యవహరించే సందర్భాలలో యెప్పుడూ మాయామర్మమూ లేకుండా యథార్థంగా మాట్లాడేవాడు. తనకు తోచినదానిని కుండ బ్రద్దలు కొట్టినట్లుగా వున్నదున్నట్లు మాట్లాడాలని అతని విశ్వాసము. తాను యథార్థంగా వ్యవహరిస్తే బాధపడే వాళ్ళను తనకు దూరంగా వుండేవాడు. తనకు సరిపడనివాళ్ళనుకూడ జంకూ, గొంకూ లేకుండ దూరంగా వుండుమనేవాడు. కాని ఒక విషయముతో తాను నమ్మినది పొరపాటు అని తెలుసుకున్నా. తెలుసుకొనిన వెంటనే అందరిముందూ తన పొరపాటును అంగీకరించడానికి జీడియుపడలేదు.

నాకు మొట్టమొదట అతనితో పరిచయమైన తర్వాత నాలా వాళ్ళను విప్లవోద్యమాల విషయంలో స్త్రీల శక్తిసామర్థ్యాలను గురించి నాకు తెల్పుడు ఆ భిప్రాయం వుండినది. నా తెల్పులను వాళ్ళు క్షమించమని కోరుకున్నాను" అని వ్రాసి పంపినాడు. అనంతసింగుకు "కార్య నిష్ఠలతో" అనే పదమే తెలియదు. తాబట్టిన పనిని పూర్తి చేయకుండా అతడు యెన్నడూ వుండలేదు" అని మాష్టర్‌దా అనుకుంటూండేవాడు.

ఎంతోకాలం తీవ్రంగా ఆలోచించి, ఆలోచించి హృదయ పరిశోధన చేసికొన్న తర్వాత అండమాన్ దీవులలో వుండిన ఖైదీలు కమ్యూనిజమును అంగీకరించుటకు నిశ్చయము చేసికొన్నారు. విప్లవాత్మక విధానాలద్వారా లక్ష్యసిద్ధి కాలేదని పరిస్థితులు చూచి గ్రహించుకొన్నారు. ఆఖరులో మారినవారు అనంతసింగూ, అతని అనుయాయులూ. బయట దేశం మారిన పరిస్థితులు వాళ్ళకు తెలియలేదు. తమ యెత్తులు కార్య సాధనలో కావడమే చూచినారు. కాని వారి పరిణామాలవైపు దృష్టి పోలేదు. వారి వుద్యమాలపట్ల ప్రజాసామాన్యపు సానుభూతీ, సహకారాలూ రోజురోజుకూ పెరిగిన ప్రజా సంచలనము మాత్రమే వాళ్ళు చూచినారు. విప్లవాత్మకములైన తిరుగుబాటు విధానాలు సమంజసమైన పద్ధతును కావని వాళ్ళు ఎన్ని విధాలకూడా నమ్మడము దుర్ఘటమైపోయినది.

కాని క్రమేణా దీర్ఘమైన ఆలోచనా తీవ్రచర్చల అనంతరం కమ్యూనిజాన్ని అంగీకరించినారు. మరు నిముషంనుంచే తమ వెనుకటి విషయాలు పూర్తిగా విస్మరించినారు.

జపాను విమానదళాలు చిటగాంగు పైన బాంబులు కురిపించినపుడు అనంతసింగ్‌వర్గం వూరక కూర్చోలేకపోయినార

శ్రీనాథభారతము

హరవిలాసము (4)

కె. విజయలక్ష్మి

శ్రీనాథుని శైలి

శ్రీనాథుని గ్రంథములన్నిటిలో హరవిలాసము మృదు మధుర రచన గలది. అనువాద గ్రంథముల నున్నంతగా బహు ప్రౌఢ సంస్కృత పద ఘటనలు, అన్వయ క్లేశములు, కారక ప్రయోగ వైచిత్రియములు నిందంతగా లేవు. శైలి సంస్కృత పద భూయిష్ఠముగాక సంస్కృతాంధ్రములు సమపాలుగా గలది. అవ్యటదచ్చట నౌచితికి దగినట్లు "చంకడుడ్డుం శరణార్థి" మున్నగు లోకోక్తుల నిమిడ్చి యున్నాడు.

"చాగు, ఉక్కెడపడి మున్నగు నూతన పదప్రయోగములు ప్రయోగించినాడు. "ఖుసీమిరన్ సురధాణి, సేబాసువంటి అన్యదేశ్యములుగూడ నిందు గలవు. హరవిలాసము స్వతంత్ర గ్రంథము. ఇది శివుని వివిధ విలాసములను బోధించు కావ్యము. శ్రీనాథుడు టీకలో దీనిని శైవ ప్రబంధమని పేర్కొనెను. కావున ప్రబంధ యుగమున వెలసిన కాళహస్తి మాహాత్మ్యము వంటి భక్తి ప్రబంధముల కిది మార్గదర్శక మయ్యెనని చెప్పవచ్చును.

ఇందలి కథలన్నియు ననుస్యూతముగ గ్రుచ్చబడిన పుష్పములవలె గాక నెక్కడి పక్కడ ముడిపేయబడిన వానివలె నున్నవి. కాని యీ పుష్పములం దంతర్వర్తియైన సూత్రమొక్కటియైన ట్లీ కథలన్నిటి యందు నాయకుడు పరమ శివుడే! అన్నిట పర్యవసానముగా భక్తియే బోధింప బడినది. ఇందు వస్త్వైక్యము కొరవడినదని కొందరాక్షేపింతురు. శివ భక్తిని బోధించుటయే ఇందలి వస్తువు. అది అన్ని కథలలోను గలదు. అన్నిట నాయకుడైన యీశ్వరుని మహిమ కీర్తింపబడినది.

ఈ కవి పురాణ ప్రబంధ యుగములకు మధ్యనుండిన వాడగుటచే నితని కావ్యములలో దీ యుగద్వయ కవితాలక్షణములును ప్రస్ఫుటముగా గోచరించును.

(ఇంకావుంది)

మెదడులో జరిగే సూక్ష్మ గుణకారాలు

దేహంలో గ్రంథులూ,కండరాలూ, నరాల చిగుళ్ళూ పని చేసే ప్రక్రియలో, విద్యుచ్ఛక్తికి సంబంధించిన లక్షణా లున్నాయి దేహంలోని విభిన్న ప్రాంతాలలో, దైహిక రసాయన ప్రక్రియ వల్ల భిన్న లక్షణాలు గోచరమవుతాయి. వీటిని ప్రాణ విద్యుత్తరంగాలు. అంటారు. వీటిని యంత్ర పరికరాల సహాయంతో కొలవవచ్చు, పత్ర బద్ధం చెయ్యవచ్చు, రోగనిదానం కోసం వినియోగించవచ్చు.

మెదడులో ప్రాణ విద్యుత్తరంగ క్రియలు విజ్ఞానశాస్త్రంలో అత్యంత సక్తి కరమైన విషయాలు. మెదడు ఎలా పనిచేస్తుందో చెపుతే, సరిగ్గా దాన్ని పోలిన దానిని సృష్టించగలం అంటారు. క్లిష్ట గణిత సమస్యా పరిష్కార యంత్రాల నిపుణులు. (ఈ యంత్రాలను విద్యుద్గణిత ఫల నిర్దేశక యంత్రాలు అనవచ్చు.) ఇది ఊరికే చెప్పిన మాటకాదు. విద్యుద్గణిత యంత్రాలు అతి క్లిష్టమైన గణాంక సమస్యలు పరిష్కరిస్తాయి, చదరంగం ఆడతాయి, కవిత్వం కట్టగలవు, అనువాదం కూడా చెయ్యగలవు. మెదడులో యంత్రం గురించి బాగా తెలిసినట్లయితే, ఈ విద్యుద్గణిత యంత్రాలు ఇంకా సమర్థంగా రూపొందుతాయి.

మనం ఆలోచించే టప్పుడు, బుర్రలో ఉపయోగించే యంత్రాంగాన్ని పరిశీలించడం కోసం, ఇవాన్ పావ్లోవ్ తన జీవితంలో అనేక సంవత్సరాలు గడిపాడు, అత డొకసారి ఇలా అన్నాడు.

"శిరస్సు లోపలి భాగాన్ని మనం చూడగలిగినట్లయితే, గురుమస్తిష్కం అంటే అన్నిటికన్నా వైతన్యోత్తేజితమయిన మెదడులోని ముందు భాగం వెలుగులో మెరిసి కనబడినట్లయితే, తీవ్రాలోచన సాగించే మనిషి మెదడులో, ఆ గురు మస్తిష్క భాగంలో ఒక విత్రమైన శాంతిచ్ఛట, అటూ ఇటూ కదలాడుతూ, కనబడుతుంది. ఆ కాంతి చ్ఛట ఆకారం అతిరమ్యంగా ఉంటుంది. ఆ ఆకారం ఒక తీరులో, సరిసమానమైన పరిమాణాలలో ఉండదు. ఆ కాంతి గురుమస్తిష్కంలోని గాఢాంధకారపు కోణాలలో కూడా సంచరిస్తుంది."

ఆకాంతిని ఈనాడు మనం సృష్టించవచ్చు.

మెదడుని పరిశోధించడానికి, సోవియట్ శాస్త్రజ్ఞులు ఒక ప్రత్యేక యంత్రాన్ని కనిపెట్టారు. దీని పేరు "ఎలెక్ట్రో ఎన్‌సెఫలో స్కోప్" ప్రపంచంలో ఇటువంటిది ఇదే మొదటిది. దీన్ని కనిపెట్టినవారు, ఆచార్య యం. వివనోవ్, ఇంజనీరు వి. అనసేవ్ మెదడులో ఎక్కడెక్కడ ఎలాటి పని జరుగుతోందో - అంతా కలిపి ఒకేసారి ఈ యంత్రం రికార్డు చేస్తుంది. అంటే కపాలానికి మూత తెరిచి, లోపల అతి క్లిష్టమైన మానవ మేధస్సులోని ప్రక్రియలను. మనకు చూపిస్తుందన్నమాట

ఈ మోస్తరు మొట్ట మొదటి యంత్రాలు, మెదడులో 50 మొదలు 100 స్థానాల దాకా ప్రక్రియలు ఒకేసారి రిజిస్టర్ చేశాయి. 400 పోట్లు పరిశీలించే యంత్రాన్ని ఇప్పుడు సోవియట్ శాస్త్రజ్ఞులు తీర్చి దిద్దుతున్నారు.

అయితే, మెదడుకి సినిమా తెర మోస్తరయిన ఈ యంత్రంలో, ఇన్ని అంశాలనే అర్థమేమిటో కనిపెట్టడం దుర్ఘటం" పందలాది సూక్ష్మ స్థలాలలో జరిగే వాటికి, ఆలోచనకి, లేదా దేహంలో అంగాల పనులకీ, సంబంధాలు కనిపెట్టాలంటే, మనిషికిపుష్కరాలు కావాలి, ఇప్పుడే పనికాస్తా విద్యుద్గణిత యంత్రాలకు అప్పగించారు. అవి పొరపాటు లేకుండా ఇట్టి లెక్కలు తేల్చి వేస్తాయి.

"మెదడులో గుణకారాలు" శోధించే శాస్త్రజ్ఞులు ప్రత్యేకంగా సూక్ష్మ నరాల పరిశోధన కోసంఉన్న సంస్థలో పని చేస్తున్నారు.

మెదడులో అనేక సూక్ష్మకేంద్రాల నుంచి అంటే లెక్క లేనన్ని సంకేతాలను ఈ "తెర" రికార్డు చేస్తుంది. ఇవి అంకెలూ, గుణకారాల రూపంలో కూడా ఉంటాయి, వీటిని పోల్చి చూడటంవల్లా, శోధించటంవల్లా, శాస్త్రజ్ఞులు "ఆలోచించే యంత్రం"- అంటే మెదడు-ఎలా పని చేస్తుందో తెలుసు కుంటున్నారు. మెదడులోని వివిధ ప్రాంతాలలో విభిన్న సూక్ష్మ స్థలాలలో కనపడే "క్రియలలో" వేటి వేటికి సామ్యం ఉంటుందో కనిపెట్టాలని చూస్తున్నారు. మెదడులో వివిధ భాగాలలోనూ ఉత్తేజ పరిణామాలు ఒకేసారి సంభవిస్తూ ఉంటాయా, లేదా, అని కూడా పరిశీలిస్తున్నారు.

ఈ పరిశోధనల ద్వారా, అనారోగ్యానికి హేతువులైన, వికారక్రియలు, మెదడులో ఎలా జరుగుతూ ఉంటాయో కనిపెట్టడానికి, శాస్త్రజ్ఞులకు వీలవుతోంది. ప్రమాద కరమైన మానసిక రోగాల విషయంలో తగుచర్యలు తీసుకోడానికి వీలవుతోంది. విద్యుద్గణిత యంత్ర శాస్త్రం అవసరాల కోసం, మెదడుతో సరిసమానమైన యంత్రాన్ని రూపొందించటానికి కూడా, ఈపరిశోధన తోడ్పడుతుంది.

దానంతటదే, ఒక తీరులో, శాస్త్రీయ పద్ధతిలో, సకల ప్రక్రియలనూ విశదపరిచే సంకేతాలను సిద్ధంచేసే, ప్రత్యేక యంత్రాన్ని, ఇప్పుడు రూపొందిస్తున్నారు. ఇది పూర్తయిన ప్పుడు "మెదడులో గుణకారాలు" పరిశోధించటానికి అవసర పరికరాలు పూర్తవుతాయి. ఇవి మెదడుని శోధించే ఎలెక్ట్రో ఎన్‌సెఫలో స్కోప్ (మస్తిష్క ప్రక్రియా పరిశీలక యంత్రం), సంకేత నిర్ణయ యంత్రం, చిన్న విద్యుద్గణిత యంత్రం.

—వై. లక్తియొనోవ్

వ్యవసాయ విజ్ఞానం- జూన్ నెలకు సూచనలు

ఇది తొలకరి కాలము. కృషీవలులకు మంచితరుణం. మండు టెండలకు ఎండి నీటలు లిచ్చిన భూమి తొలకరి వానలతో తడిసి కొత్త పైరులకు అనుకూలవతి అవుతుంది. రైతు వానలో తడుస్తూ బురదలో తిరుగుతూ కొత్త పంట కొరకు నాందీ ప్రస్తావన చేస్తాడు.

వరినాట్లు

వరినాట్లు అదనులో వేయడం పైరనే పంట దిగుబడి ఆధారపడి వుంటుంది. నారు ఎంతదూరాన నాటాలి? ఒక్కొక్కచోట ఎన్నెన్ని మొక్కలు నాటాలి? ఇవి ముఖ్యంగా ఆలోచించాలి. సత్తువగల నేలల్లో ముదురుగా నాటినప్పుడు కిచిడీ సంబా వంటి దుబ్బుచేసే స్వభావంగల వరులు పల్చగా నాటినా నేలను కమ్ముకొని మంచి పంట నిస్తాయి. దుబ్బు చేయనివాటిని వొత్తుగా నాటాలి. మొత్తంమీద బలంగల నేలల్లో పునాస వరులను 6 అంగుళములదూరాన, పెద్దవరులను 9అంగుళముల దూరాన నాట వచ్చును. ఎక్కువ మొక్కలను ఒక్కొక్కచోట కుచ్చుగా నాటితే వెన్ను చిన్నదవుతుంది. గడ్డికి తగిన ధాన్యం కాదు. నారు కట్టలలోని నీరసపు మొక్కలను తీసివేసి నుంచి వాటిని మాత్రమే నాటాలి. నాటే సరికి నారు పొడవుగా ఎదిగి వుంటే రేకుల చివళ్ళను కొంత వరకు కోసివేయడం మంచిది. నారు నాటు నప్పుడు మొక్కలను చేతికి వచ్చినట్లు నాటకూడదు. అలాచేస్తే మొక్కలు వరుసలుగా సమదూరంలో వుండవు. తీసిన నారును నాటడం అవశ్యమైతే నారుకట్టలను నీటిలో వేళ్ళుండేట్టు పెట్టి వుంచాలి. నిలవవుంచిన నారు త్వరగా మూన తిరగదు.

సజ్జపైరు

కొన్ని ప్రాంతాలలో ఇది సజ్జ విత్తే కాలం. సజ్జవేసే పొలానికి ఎకరాకు 8 బండ్ల కొట్టపు ఎరువు వేస్తే అది మరుసటి పంటకి కూడా ఉపయోగ పడుతుంది. ఈ పైరుకు ఇసుక గరుముటలు, తేలిక నేలలు అనుకూలమైనవి. తొలకరి వర్షాలు హెచ్చుగా కురిసి నేల ఇనక చేస్తుందని తోచితే సత్తువచేసి తయారు చేసిన నేలపై విత్తులుకు ముందు బరువైన పట్టె నొకసారి తోలి నేల బిగిసేట్టు చేయడం మంచిది. ఇలాచేస్తే విత్తిన పిమ్మట వర్షాలు అధికమైనా నేల అంతగా ఊట చేయదు.

మొక్కజొన్న

సంకరజాతి మొక్కజొన్న లాభదాయకము. ఈ జాతి మొక్కలు దృఢంగా మొలుస్తాయి. పైరంతా సమంగా పంట కొస్తుంది. పంట దిగుబడి హెచ్చు. టెక్సాస్ 26, ఎస్. సి. 37 రకాలు విత్తడం మంచిది. విత్తుకు విత్తుకు ఒక అడుగు, వరుసకు వరుసకు రెండు అడుగుల ఎడముండాలి. ఎకరాకు 12–15 పౌనుల విత్తనంచాలు. విత్తు సమయంలో ఎకరాకు 100 పౌనుల సూపర్ ఫాస్ఫేటు, 100పౌనుల అమోనియం సల్ఫేటు వేయాలి. ఈ ఎరువులను విత్తనపు వరుసలకు 3-4 అంగుళముల దూరాన, 2-3 అంగుళముల లోతున వేయాలి. సంకరజాతి మొక్కజొన్న విత్తనం క్రితం సంవత్సరపు దైతే దానిని ఉపయోగించకూడదు. అవి పగుళ్ళిచ్చి వుంటాయి. పంట దిగుబడి బాగా వుండదు కనుక తాజా విత్తనాలనే వాడాలి.

వేరుసెనగ

ప్రతి యేటా ఒకే భూమిలో వేరుసెనగ వేస్తే పురుగులు తెగుళ్ళ బాధ ఎక్కువవుతుంది. ఫలసాయం తగ్గుతుంది. కాబట్టి జొన్న, సజ్జ, పత్తి పైరులతో మార్చుతూ సాగుచేయాలి. మేలురకం విత్తనాలు నాటాలి. తెలంగాణా ప్రాంతానికి స్పానిష్ ఇంప్రూవ్డ్. ఆంధ్ర ప్రాంతానికి టి. ఎమ్. వి. 2, టి. ఎమ్. వి. 3 రకాలు అనుకూలమైనవి.

తొలకరి వానలు కురిసిన వెంటనే విత్తితే మంచిది. హెచ్చు పంట పండగలదు. ఎక్కువ విత్తనం వేస్తే అది దండుగ కావడమే గాక మొక్కలు బలహీన మవుతాయి. ఎకరాకు గుత్తి రకమైతే 70-80 పౌనులు, తీగెరకమైతే 80-100 పౌనుల విత్తనంచాలు. గుత్తిరకం చూళ్ళు 9అంగుల ఎడంగాను, మొక్కకు మొక్కకు 6 అంగుల ఎడము వుండాలి. తీగెరకమైతే చాళ్ళ మధ్య 10 అంగుల ఎడము, మొక్కకు మొక్కకు 10 అంగుళముల ఎడము వుండాలి. విత్తిన 8 రోజుల తరువాత ఎక్కడైనా కాళీలుంటే నింపాలి.

ఆముదాలు

ఎక్కువ ఆముదపు పంట పండించడానికి కాలువ గట్లు, పొరంబోకు భూములు, చెరుకు తోటల గట్లు మంచివి. చెరుకు పొలాల గట్లపై వేసిన మొక్కలు మంచి పంట నివ్వడమే గాక చెరకు పంటను గాడ్పునుండి కాపాడుతవి. ఆముదపు పైరు తగిన ఫలసాయ మివ్వక పోవడానికి ఎరువులు వేయక పోవడమే కారణం. ఎకరాకు 5 బండ్ల పశువుల పెంట లేక కంపోస్టు వేయాలి. అవి లేనప్పుడు 100 పౌనుల అమోనియం సల్ఫేటు, 60 పౌనుల సూపర్ వేయవచ్చు. విత్తుటకు ముందే ఎరువులను బాగా దుక్కిలో కలపాలి. తెలంగాణ ప్రాంతానికి హెచ్. సి. 6, ఆంధ్రప్రాంతానికి టి.ఎం.వి. రకాలు ప్రశస్తమైనవి. వీటిలో నూనె బాగా వుంటుంది. అంతేగాక, కాయలు పగిలి గింజలు రాలిపోవు గనుక బాగా ఎండిన తరువాత సరైన కాలంలో కోయవచ్చు. తెలంగాణా ప్రాంతంలో ఆముదమును కలువు పంటగా వేయరు కాబట్టి ఎకరాకు 12 పౌనుల విత్తనం చాలు. చాళ్ళమధ్యన 8అడుగులు, మొక్కకు మొక్కకు 1 న్నర అడుగు దూరం వుండాలి.

నువ్వు

నువ్వు పైరుకు నత్తువ కావాలి. ఎకరాకు 10-15 బండ్ల పశువు పెంట వేసి దుక్కిలోనే బాగా కలిపి వేసెయ్యాలి. తెలంగాణా ప్రాంతానికి ఎ 85 రకము, ఆంధ్రప్రాంతానికి టి. వి. 3 రకం మంచివి. ఎకరాకు టిలేక 4 పౌనుల విత్తనం చాలు. లోతుగా దగ్గిరగా విత్తడం మంచిది కాదు. గుబురుగా వున్న మొక్కలను తీసివేసి మొక్కకు మొక్కకు మధ్య 4-6 అంగుల దూరం వుంటే పైరు ఏపుగా పెరుగుతుంది.

పొగచేల సాగు

తొలకరి చినుకులుపడి మంచి వర్షం కురిసినవెంటనే పొగనారు మళ్ళను పొలమును బాగా దున్నాలి. తొలి దుక్కికి మోట్టు బోర్డు నాగలిని ఉపయోగించడం నుంచిది. తరువాత కొయ్యనాగలితో దున్ని అవసరమైతే గొర్రుతోలాలి. నారు మడిని పోయిన సంవత్సరం పొగాకు పండించ కుండా వుండి ముదుగునీరు పెళ్ళిపాయ్యే పీటున్న భూమిలో వేయాలి. అలా చేస్తే పాత కొత్త రకాలు కలిసిపోయి కేళీలు రావడం తప్పుతుంది. ప్రతిసంవత్సరం నారు మళ్ళను కొత్త భూములలో కట్టితే నారుమడి తెగుళ్ళను తగ్గించవచ్చు.

పొగ తోటలకు మొక్కజొన్న మొదలగు పైరులను పచ్చి రొట్ట ఎరువుగా వేయదలుచు కుంటే తొలకరిలోనే విత్తనాలు చల్లాలి. దిగుబడి బాగుండి ఆకు మాత్రం కారెక్కుతూ వున్న పొలాలలోనే పచ్చిరొట్ట ఎరువు వేయాలి. మొక్కజొన్నవేసే పైతుబు విత్తనం చేనిలో చల్లుటకన్న చాళ్ళలో వేయడం మంచిది. ఎకరాకు 16 పౌనుల విత్తనం చాలు.

తమలపాకు తోటలు

వర్షం తక్కువగా కురిసే చోట్ల తొలకరిలోనే తమలపాకుల తీగెలు నాటుతూ వుంటారు. తమలపాకులకు వడలు తెగులు పడుతూ వుంటుంది. ఆ తెగులు నేలలో వుండే ఒక రకం చీడవల్ల వస్తుంది. ఒక్కొక్కప్పుడు యీ తెగులు మరీ ఉధృతంగా వుంటుంది. దీనికై వర్షాకాలంలో ఒక మారు, తీగెలు నాటునప్పుడొక మారు, ఆకులు దింపునప్పుడొక మారు బోర్డో మిశ్రమము చల్లాలి. ఆకు మచ్చ తెగులును నివారించుటకై 1g పాళ్ళు ఫార్మాలిన్, 55పాళ్ళు తుమ్మబొగ్గు బూడిద కలిపిన మిశ్రమమును చవనపు అడుగుకు 2కాన్సుల చొప్పున చల్లాలి.

తమలపాకు తోటలకు మే-జూన్‌లో ఒకమారు, జనవరిలో మరొకమారు ఎరువు వెయ్యాలి.

కొబ్బరి నారుమళ్ళు

ఆవేసవిలో నిలవ చేసిన విత్తనపు కాయలను ఈ జూన్‌లో నారుమళ్ళలో నాటాలి. నీరెండి పోయిన కాయలు నాట కూడదు. కాయలమ నిలువుగా నాటినప్పుడు ముచిక గుంటలో నీరు వుండకుండా ఏటవాలుగా రెండు అంగుళాలనడిమి భాగం కన్పించేట్టు నాటాలి. నడిమి చాళ్ళలో బూడిద, ఉప్పు బాగా వేయాలి. అవి ఎరువుగా, క్రిమి నాశకంగా పనిచెస్తాయి. నాగుమడిలో విత్తనపు కాయలు మునిగి పొయ్యేట్టు నీరు పారించకూడదు.

త్రాళ్ళు వేయుటకు పనికిరాని కొబ్బరి డిస్కలను ఎండకూ వానకూ గురికానీయక కొబ్బరి చెట్లకు రెండు వైపులా గల వరుసలలో 6 అడుగుల వెడల్పు, 15 అంగుల లోతున నట్టవలు త్రవ్వి అందులో రెండు వరుసలుగా పేర్చి మట్టి కప్పితే కొబ్బరి చెట్లకు కొంత మేలు కలుగ గలదు.

పశువులకు దొమ్మ రోగం

తరచు తొలకరిలో పశువులకు దొమ్మ రోగం కన్పిస్తూ వుంటుంది. ఇది తీవ్రమైన అంటురోగము. దీనిని కలిగించే సూక్ష్మజీవులు నేలలో నుంచి పశువులుమేసే గడ్డిగాదముల ద్వారా సంక్రమిస్తాయి. దొమ్మ రోగం రెండు రకాలు. ఒకదానిలో పశువు కాలు ఏదైనా ఒకటి వాచుతుంది. దీనిని జబ్బవాపు అంటారు. రెండవ దానిలో పశువులకు కడుపులోని రక్తంతో కూడిన విరేచనాలు అవుతాయి. ఈ వ్యాధి మనుష్యులకుకూడా వ్యాపించవచ్చు. దీనికి అర్థశేరు అవిసె మానెలో 60 చుక్కలు కార్బాలిక్ ఆసిడ్ కలిపి పశువుకు తాపాలి.

[ఐ.సి.ఎ.ఆర్.]



రత్న సింహాసనం

పూర్వం మాళవదేశాన్ని భర్తృహరి అనేరాజు పాలించాడు. ఆయన గొప్ప పండితుడేకాక ప్రజలను మిక్కిలి ధర్మంగా పాలించేవాడు. ఆతనికి గొప్ప పరాక్రమశాలియైన విక్రమార్కుడనే సోదరుడుండేవాడు. మాళవానికి రాజధానియైన ఉజ్జయినీ నగరం స్వర్గాన్ని మించిపోట్లుగా ఉండేది. ఆ నగరంలో పండితుడైన ఒక దరిద్ర బ్రాహ్మణుడుండేవాడు. ఆ బ్రాహ్మణుడు దరిద్రం పోగొట్టుకోవడానికి గొప్ప తపస్సు చేశాడు. ఆయన తపస్సుకు మెచ్చి భువనేశ్వరీ దేవి ప్రత్యక్షమై ఒక పండిచ్చి మాయమైంది. ఆ పండు తిన్నవాని దగ్గరకు ముసలితనం కాని మరణం గాని రాలేవు. ఆ తిండామనుకోగానే బ్రాహ్మణుడికి ఒక ఆలోచన కలిగింది. ఎంత కాలం బతికినా తానెవ్వరికీ మేలు చేస్తాడు? కాకులు వెయ్యేళ్లు బతికి ప్రయోజనం ఏమిటి? ధర్మంగా పాలించే భర్తృహరికి పండిస్తే తన దరిద్రమూ తీరుతుంది లోకానికి మేలూ కలుగుతుంది. ఇట్లా ఆలోచించి ఆ పండు భర్తృహరికిచ్చి తన దరిద్రం పదిలించుకున్నాడు.

రాజుకు అనంగసేనంటే ప్రాణం కంటే ఎక్కువ ప్రేమ. అనంగసేన లేనిది తాను బతికలేనని రాజు ఆఫలం అనంగసేనకిచ్చాడు. అనంగసేనకు ఒక అశ్వపాలకుడంటే మహాప్రేమ కాబట్టి ఆ పండు వానికిచ్చింది. వానికొక దాసీమీద మక్కువ కాబట్టి వాడు దానికిచ్చాడు. దానికొక గొల్లవానిమీద వుండే అమితమైన ప్రేమచేత ఆమె వానికిచ్చింది. వానికి పేడ కళ్లమనిషిమీదవుండే ఇష్టముతో ఆ అమరఫలం దానికి ఇచ్చాడు. ఆమె ఆ పండును పేడతట్టలో పెట్టుకొని రాజవీధిని పోతూంటే షికారుకు బయల్దేరిన రాజుచూసి బ్రాహ్మణుడు తనకు ద్రోహం చేశాడనుకున్నాడు. రాజగృహానికిపోయి బ్రాహ్మణ్ణి పిల్చి అడుగుతే అది నిజంగా అమర ఫలమేనని దైవసాక్షిగా చెప్పాడు బ్రాహ్మణుడు. పండు విషయం పూర్తిగా తేల్చుకోవాలని అనంగసేననుపిల్చి గట్టిగా అడిగాడు రాజు. అనంగసేన తానా పండు అశ్వపాలకుని కిచ్చానని చెప్పింది. తర్వాత ఆ పండు తనకు కనిపించేవరకు జరిగిన కథంతా తెల్పుకున్నాడు రాజు. రాజుకు రాజ్యం మీదా సంసారంమీదా విరక్తి కలిగి వైరాగ్యంకంటె గొప్ప భాగ్యంగానీ జ్ఞానంకంటే గొప్ప మిత్రుడుగానీ లేడనుకొని రాజ్యంవదలి అరణ్యాలకు వెళ్లిపోయాడు. అప్పుడు విక్రమార్కుడు రాజై అన్నను మరిపించేటట్లుగా ప్రజల్ని పాలించడం మొలుదపెట్టాడు.

ఒకనాడు విక్రమార్కుని దగ్గరకు ఒక దిగంబర సన్యాసి వచ్చి తాను కష్టి చతుర్దశిరాడు మహాస్మశానంలో ఒక గొప్ప హవనం చేసుతలపెట్టానని, అందుకు రాజు సహాయం కావాలనీ కోరాడు. పరోపకారమే తన ధర్మంగా పెట్టుకున్న రాజు సన్యాసితో స్మశానం ప్రవేశించాడు. ఆ సన్యాసి రాజును చంపి దానికి ఒక పన్నాగం పన్నాడు. ఆ పన్నాగంలో తానే చిక్కుకొని మరణించాడు. ఆ హవనం ఫలించి భేతాళుడు రాజుకు దాసుడైనాడు. ఆతర్వాత ఆతని కీర్తి గంగవలె అన్ని లోకాలలోనూ ప్రవేశించింది.

ఒకసారి స్వర్గంలో రంభకూ, ఊర్వశికీ ఒక పెద్ద తగాదా వచ్చింది. నాట్యంలో తానే గొప్పలుటుంది రంభ; తానే గొప్పంటుంది ఊర్వశి. వీరి తగాదా పరిష్కరించడం స్వర్గములో ఎవ్వరికీ సాధ్యం కాలేదు. వారదుడు, విక్రమార్కుడు తప్ప ఎవరూ ఈ జగడంలో తీర్పు చెప్పుతారని ఇంద్రునితో చెప్పాడు. ఇంద్రుడు విక్రమార్కుణ్ణి స్వర్గానికి పిలిపించి గొప్పగా సన్మానము చేశాడు. తర్వాత రాజును పిలిపించిన కార్యం వివరంగా చెప్పాడు, ఊర్వశీ, రంభా విక్రమార్కుని ముందు గొప్పగా నాట్యం చేశారు. రాజు ఊర్వశికే జయమని తీర్పు యిచ్చాడు ఇంద్రుడు ఆతని తీర్పుకు మెచ్చుకొని ఒక రత్నసింహాసనం బహూకరించాడు. దానికి ముప్పైరెండుపాలరంజి కలువైన, సాలభంజికంటె దంతం మొదలైనవాటితో చేసిన చక్కని బొమ్మ. ఆ బొమ్మలే ఆ సింహాసనానికి మెట్లు, రాజు మళ్ళీ భూలోకమునకు తిరిగి వచ్చి, మనుహూర్తం నిర్ణయించి ఆ సింహాసనంయెక్కి చాలా కాలం రాజ్యం పాలించాడు.

ఒకనాడు ఉజ్జయినీ నగరంలో ఆకస్మాత్తుగా పెద్ద భూకంపము వచ్చింది లోకమంతకూడా పొడిచింది. వీటి ఫలితాలనుగూర్చి తెల్సుకోడానికి రాజు జ్యోతిష్కుల్ని పిలిపించి అడిగాడు. వారు నక్షత్రాలు లెక్కకట్టి "ఇది రాజుకు అరిష్టాన్ని సూచిస్తున్నాయ"ని

(రివ్యూ చూడుడు)

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,

గోలకొండ పత్రిక.

చిత్రకారుడు రవీంద్రనాథటాగూర్

[యస్. తుల్యాయెవ్]

రవీంద్రనాథ టాగోర్ వయసు మళ్లిన తరువాతనే చిత్రకళ ప్రారంభించి పన్నటికీ మొత్తం రెండు వేలకుపైగా చిత్రాలు వేశాడు. సాహిత్యం గేయ రచన సంగీతం మొదలైన ఇతర వ్యాసంగాలతోపాటు చిత్రరచనకూడా సాగించాడు. కళాసృష్టిలో ఆతడి దుర్దమనీయశక్తి అత్యంత విస్మయకరమైనది.

రవీంద్రుని చిత్రకళ అపూర్వమైనది. ఇందులో ఆధునిక పాశ్చాత్య రీతులూ విశుద్ధ భారతీయ కళారీతులు మేళవించినాయి.

రవీంద్రుడు మొదట తన వ్రాత ప్రతులలో దిద్దుబాట్లు చెయ్యడంలో చిత్రవిచిత్రమైన ఆకారాలు సృష్టించడంతో ఆతడి చిత్రకళ ప్రారంభమయింది. ప్రాచీన సంస్కృత లిఖిత గ్రంథాలలో పుటలకు చుట్టూ చిత్రాలంకరణలో ప్రారంభమై చిన్న చిన్న ఆకారాలలో ప్రాచ్య చిత్రకళలో ఒక తరహాశాఖ రూపొందినతీరుకే రవీంద్రుని చిత్రకళ పరిణామానికీ పోలిక ఉందన్నమాట.

రేఖా విన్యాసం

రేఖా చిత్రణ పద్ధతిలోనూ రేఖా విన్యాసంలోనూ రవీంద్రుని తీరు భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉంటుంది. ప్రాచీన భారతీయ శిల్పంలోనూ చిత్రకళలోనూ అలంకార శాస్త్రంలోనూ సౌందర్యరూప సంప్రదాయంలోనూకూడా యతికీ లయకీ అత్యంత ప్రాముఖ్యం ఉన్నది. చిన్న చిన్న వర్ణ చిత్రాలలోనూ అనంతా కుడ్య చిత్రాలలోనూ కూడా మూలాకార రేఖలో అంగవిన్యాసంలో ముద్రలలో లాస్యంలో శిల్ప కళలలోని సజీవ చైతన్యమూ సంచలనమూ ఉన్నట్లు భ్రాంతి కల్పించటంలో - అన్నిటిలోనూ భారతీయ నృత్య సంప్రదాయంలోని మనోహర కమ్యలాస్యం చూపిస్తూ కానవస్తుంది.

"జా చిత్రాలు, రేఖలలో గేయాలు" అన్నాడు రవీంద్రుడు: మహాకవి రచించిన చిత్రాలలో తొలి రేఖలూ, రేఖా విన్యాసమూ గమనించినట్లయితే కవిగా, గాయకుడుగా, స్వర కర్తగా, భారతమాత మానవపుత్రుడుగా ఆతడి కళా సృష్టిలో, ఆతని వ్యక్తి విశిష్టతలో అవి అంశాలేవని తోచకమానవు. ఆతడి హృదయం లో సౌందర్యస్ఫూర్తి కళారాధనలోని లయ విన్యాసంతో స్వరం కలుపుతున్నట్లు స్పష్టపడుతుంది.

రసస్ఫూర్తి

భారతీయ విశిష్ట సంప్రదాయానికి రవీంద్రునికి చిత్రాలు అతి సన్నిహితం కావడానికి మరో కారణము ఏమిటంటే, ఆతడి చిత్రాలలో గాఢ రసస్ఫూర్తీ విస్పష్ట వ్యక్తీకరణా కొట్టవచ్చినట్లు కనపడతాయి.

మనుష్యుల చిత్రీకరణ, ముఖ్యంగా స్త్రీల చిత్రాలు కేవలం భావోద్వేగాలు ఏర్చి కూర్చినట్లు కానవస్తాయి. దాదాపు ఆకార విలుప్తమైపోయిన స్త్రీ మూర్తులలో అడొక ఆవేగపూర్ణమైన జగత్తు గోచరిస్తుంది. ఈ చిత్రాలకు ఈ జగత్తు కువసంతమూ, క్షేమా ఇతివృత్తాలు.

తార స్వరంలోఉన్నట్లు తోపించే రేఖాచిత్రిత రూపాలు, చైతన్యము ఉట్టిపడే అంగ భంగి, విన్యాసం, ప్రబల తారతమ్య నిరూపణ, భావాతిరేకంతల రవీంద్రుని చిత్రాలలోని ఆకారాలలోని అపూర్వ వ్యక్తీకరణ కనపడుతుంది. వస్త్రరహిత చిత్రాలూ. విచిత్రకారాలలో కూడా గాఢమైన భావప్రకటన కనపడుతుంది.

భిన్నకళల సన్నిహిత సంబంధం

విభిన్న కళల మధ్య సన్నిహిత సంబంధం ఉన్నదనిచెప్పే భారతీయుల ప్రాచీన సిద్ధాంతమే అవతరించి వచ్చిందా అనిపిస్తుంది రవీంద్రుని చిత్రకళ పరిశీలిస్తే. సర్వకళలలోనూ లయ విన్యాసం ప్రాణంవంటిదని రవీంద్రుడు నొక్కి చెప్పాడు. ఉదాహరణకు నృత్యంవల్ల అల్లకల్లోలముగాఉండే గుంపులో ఒక క్రమమూ, తీరూ ఏర్పడతాయి. అదేవిధంగా చిత్రకళలో నిర్జీవమై అయోమయంగా ఉండే రేఖలు సజీవమైన కళాఖండాలుగా రూపొందుతాయి.

భారతీయుల చిత్రరచనలోని సహజరీతులు, సంప్రదాయసిద్ధమైన ఆదర్శధర్మాలు, పశ్చిమ యూరప్‌కు చెందిన సంప్రదాయసిద్ధమైన రీతి మేళవించాడు రవీంద్రుడు.

భారతీయ జానపద కళా సంప్రదాయం ఏనాడూ కేవలం ఆకార ప్రధానమైన రీతిలోకాని, ఆకారము అప్రధానమై చాలవరకు లోపించిన కేవల భావాత్మక రీతిలోకాని సాగలేదు. ఎల్లప్పుడూ అర్థవంతంగానే ఉంది. ప్రాచీన కళలలో అతిశయోక్తితో చిత్రించబడిన లత పుష్పాది అలంకరణలో ఆడంబరం కనపడినప్పటికీ, ఈ ఆడంబర శైలిలోకూడా వాస్తవిక లక్షణాలు బొత్తిగా లోపించలేదు. ఇది ప్రజలందరికీ బోధపడే కళ. సామాన్య జనుల సాధారణ కష్టసుఖాలు, దుఃఖాలు, ఆనందం, వారి జీవితం చిత్రించే భారతీయ జానపద చిత్రకళా, ప్రాచీన దేవాలయ శిల్పకళలో వేదాంత,సిద్ధాంతాలు వ్యక్తీకరించే కళ కూడా భారతీయుల సృష్టి ప్రతిభకు నిదర్శనాలు. ఈ కళకు మూలంలో ఉత్కృష్ట భావసంపద, యథార్థ స్వరూప చిత్రణా ఆధారం.

భారతీయ స్త్రీ అమరమూర్తి

మొదట కేవలం ఆకారం నిరూపించే రేఖా చిత్రాలు, ఆకార రూప ప్రధానమైన చిత్రాలతో ఆరంభించి వికారరూపాలు ఆకార రహిత రూపాల చిత్రాలుచిత్రించి రవీంద్రుడు చిట్టచివరకు ఆఖరుదశకు వివక్షప్రధానమైన రీతిని అందుకొన్నాడు. సమకాలీన వ్యక్తులను దృశ్యాలను అతి నైపుణ్యంతో చిత్రించాడు. రూపాలలో సర్వసామాన్య రూపాలను పశ్చరచుకొన్నాడు. ముఖ్యంగా భారత స్త్రీ రూపాన్ని ఆకళించుకొని తన చిత్రాలలో వ్యక్తపరిచాడు. ఇవి కేవల భావాత్మక చిత్రాలుగావు. సజీవమైన చైతన్యవంతమైన రూపాలు. ఆర్ద్రమైన రసస్ఫూర్తి కలిగించే స్వరూపాలు. కడవనెత్తుకొన్న స్త్రీ చిత్రం ఇటువంటి ఉత్తమ కళాఖండం. స్త్రీ రూపాన్ని స్పష్టాస్పష్టమైన రూపంలో రచించాడు. ఆమె కుడిప్రక్కదృశ్యం కూడా అదేరీతిగా చిత్రించాడు. కాని ఎడమవైపున గాఢ నీలవర్ణం ఆ చిత్రాన్ని స్వరసంపదతో నింపివేస్తున్నట్లు తోపింపచేసి స్త్రీ రూపాన్ని స్పష్టంగా వ్యక్తీకరింపచేస్తున్నట్లు కనపడుతుంది.

స్త్రీ రూప చిత్రణలో రవీంద్రుడు దేశీయ భావం మనదృష్టికి కొట్టవచ్చినట్లు కనపడుతుంది. భారతదేశపు చిత్రకళలోనూ శిల్పకళలోనూ కూడా ఇతర కళలన్నిటిలోనూ కూడా ఈ స్త్రీ రూపాన్ని వేయేళ్ళుగా ఆత్మీయతానురక్తితో ఉత్కృష్ట సమ్మానంతో చిత్రించారు. తరుణులను చిత్రించినప్పుడూ మాతృమూర్తులను చిత్రించినప్పుడుకూడా ఇది కనపడుతుంది.

"ఆమె" అనే చిత్రంలో రవీంద్రుడు, సరళంగా చిత్రించిన స్త్రీల ముఖాకారాలు, తనశాలపు స్త్రీల ఆకారాలు. అవి ఎంత సజీవంగా, యథార్థంగా, ఔదార్య ఔన్నత్యాలు ఉట్టిపడుతూ ఉన్నాయి! రవీంద్రుడు ఎంత అప్యాయంగా వాటిని చిత్రించాడు! ఈ లక్షణంవల్లనే రవీంద్రుని స్త్రీ చిత్రాలు, భారతీయ సంప్రదాయ చిత్రాలకు వాటి రూపాలకు అతి సన్నిహితంగా ఉంటాయి. కేవలం తీరులో కాదు, మూలసారంలో సాన్నిహిత్యం కనపడుతుంది.

ఉదార మానవ తత్వం

భారతీయ చిత్రకళ సంప్రదాయం ప్రాచీన రీతులను రవీంద్రుడు ప్రత్యేకంగా పరిశీలించకపోయినప్పటికీ, అవి అతడి హృదయంలోతులలో, కల్పనా ప్రజ్ఞలో నిబిడమై ఉండటం ఎంతో ఆశ్చర్యకరమైన విషయం.

రవీంద్రుని చిత్రకళలో, భారతీయ కళా సంప్రదాయలక్షణం ఉదార మానవతత్వం.

బాల విహార్

(రేపు పేజీ తరువాయి)

చెప్పాడు. అప్పుడు రాజు సవినయముగా దైవజ్ఞులతో ఈవిధంగా మనవి చేశాడు "నేనొక సారి పరమేశ్వరుని గూర్చి తపస్సు చేశాను. నా తపస్సుకు మెచ్చుకొని ఆయన ప్రత్యక్షమై అమరత్వంతప్ప ఏదైనా వరం కోరుకొమ్మన్నాడు. నేను బ్రాహ్మణ కన్యకు పుట్టిన బాలునితో చావు కలిగేట్లు వరం ఇమ్మని కోరాను. పరమేశ్వరుడు దయతో తథాస్తు వరం ప్రసాదించాడు" సావధానముగా విన్న పండితులు అయితే ఎక్కడో అలాంటి బాలుడు పుట్టి ఉండాలి అన్నారు. వారికి గొప్ప గొప్ప బహుమానాలిచ్చి పంపివేశాడు. రాజు తదుపరి భేతాళున్ని పిలిచి తన విషయమంతా వివరంగా చెప్పి, అలాంటి బాలుడు ఎక్కడ జన్మించాడో తెలుసుకొని రమ్మని పంపించాడు. భేతాళుడు అనేక దేశాలు తిరిగి ప్రతిష్ఠానం చేరుకున్నాడు. అక్కడ ఒక కుమ్మరి ఇంటిముందు ఒక కన్యా, ఒక బాలుడూ ఆడుకుంటూండటం చూశాడు. వారిపల్ల ఆ బాలుడు, ఆ బాలిక కుమారుడని తెలుసుకున్నాడు. ఆ బాలిక ఒక బ్రాహ్మణుని కుమార్తె అని తెలుసుకొని ఆ బ్రాహ్మణునిద్వారా అన్ని విషయాలూ తెలుసుకున్నాడు. అదిశేషుడు ఆ బాలిక సౌందర్యానికి మురిసి ఆమెను పెండ్లి చేసుకున్నాడు. ఆదిశేషునివలన పుట్టిన వాడే ఆ బాలుడు. భేతాళు అతిశీఘ్రంగా ఉజ్జయినీ నగరం చేరి, తాను తెలుసుకున్నదంతా రాజుకు విన్నవించాడు. రాజు భేతాళునికి అనేక బహుమానములు యిచ్చి పంపివేశాడు. తర్వాత తన చావుకు, కారణమైన బాలుణ్ణి చంపాలనే ఉద్దేశంతో కరవాలం తీసుకొని ప్రతిష్ఠానం బయల్దేరాడు. భేతాళుడు చెప్పిన జాడవెంట పోయి బాలుణ్ణి చూచి తన కరవాలం ఆ బాలునిమీదికి విసిరాడు. కాని ఆ కరవాలం ఆశ్చర్యంగా తిరిగి వచ్చి రాజుకేతగిలింది. దానివలన కలిగినగాయాలతో బాధపడి రాజుమరణించాడు.

రాజు మరణించేప్పటికి రాజుకు పుత్రుల్లేరుగాని ఒక రాణి మాత్రం గర్భిణి. ఆ గర్భానికి పట్టాభిషేకం చేసి రాజుకు విశ్వాసపాత్రుడైన భట్టి రాజ్యపరిపాలనచేయడం మొదలు పెట్టాడు. కొంతకాలం గడిచిన తర్వాత ఒకనాడు ముత్రులందరూ సమావేశమై యుండగా వారికి ఆకాశవాణి తనవిధంగా చెప్పింది "మంత్రులారా! ఇంద్రుడు విక్రమార్కునికి బహూకరించిన సింహాసనం సామాన్యమైందికాదు. దానిమీద మిక్కిలి ధర్మంగా పరిపాలించే విక్రమార్కుని వంటివాడు తప్ప ఇతరుడు అధిష్ఠించడానికి అర్హుడుకాడు. అలాంటిరాజు ఈ వంశంలో నేగాక ఏ వంశంలో ఇకముందు జన్మించే జాడకానరావడం లేదు. కాబట్టి ఆ సింహాసనాన్ని భూమిలో పాతిపెయ్యండి" ఆకాశవాణి మాటలువిని ఆ సింహాసనాన్ని భూస్థాపితంచేసి ఆ క్షేత్రాన్ని ఒక బ్రాహ్మణునికి దానం చేశారు.

—శ్రీ డి. రంగాచార్య

మనుష్యుల గురించిన రవీంద్రుని చిత్రాలు అలౌకికంగానూ ఉంటాయి, సహజంగానూ ఉంటాయి. ప్రపీణులు కిష్టరీతులుండవు. అయినా భావస్ఫోరకంగా ఉంటాయి. కొన్నిటిలో విస్మయకరమైన ప్రజ్ఞా మేధస్సు కానవస్తుంది. అవి మనలను మనిషి అంతర్లోకాలలోనికి తీసుకొనిపోయి, మనిషి పట్ల మనకొక అభిమానం కలుగచేస్తాయి. స్త్రీ రూపాలు, స్త్రీల శరస్సుల చిత్రాలు మానవంగానూ ఎంతో భావ ప్రకటన పూరితంగానూ ఉంటాయి.

కొన్ని రమణీయమైన అచేతన వస్తు చిత్రాలనూ కూడా రవీంద్రుడు చిత్రించాడు. సొంత చిత్రం ఒకటి చిత్రించుకొన్నాడు. అతడి దృశ్య చిత్రణలో అతడి విశిష్టత స్పష్టం. వానిలో ఒకటి ధూమ వర్ణంలో రచించిన దానిలో, తన అంతర్వాణిని, తన స్వప్న ప్రపంచాన్ని సృష్టించాడు. అది అలౌకికంగా సూచనగా ఉంటుంది. వాస్తవ సన్నిహితంగానూ ఉంటుంది. నీటినీ, చెట్లనీ వాని సహజ వర్ణాలలో చిత్రించడు, అయినా దృశ్య చిత్రాలు అపురూపంగా ఉంటాయి.

రవీంద్రుడు చిత్రకారుడు. తన కళా ప్రతిభను పరిపూర్ణంగా ప్రకాశింపచేశాడు. మానవోదార తత్వ విహితమూ, కవితాతన్మయపూర్ణమూ అయిన అతడి చిత్రకళలో సౌందర్యాశయమూ ఆదర్శమూ స్పష్టంగా కనపడతాయి. ప్రపంచ చిత్రకళా సంపదకు రవీంద్రుడు పెన్నిధి నిచ్చి కూర్చాడు.

స్కెచ్ :

పరిచయ రహస్యం

ఒక్కొక్క వ్యక్తితో పరిచయం గలగడం చాలా తమాషాగా వింతగా వుంటుంది. నిజంగా ఆలోచిస్తే మనం ఏమాత్రం కోరుకోకుండా అయే పరిచయాలకు ఆశ్చర్యపడే స్థితిని దాటిన వాణ్ణి. కాని ఏ వ్యక్తివైతే నేను ప్రతి రోజూ అసహ్యించుకుంటూ, కనపడగానే చీదరించుకుంటూ వుండేవాడినో ఆ వ్యక్తితోనే నాకింత పరిచయం కలుగడం నాకు చాలా ఆశ్చర్యం కలిగిస్తోంది. అవును జీవితం అంటేనే ఒక ప్రవాహం. నుడిగుండాల్తో చుట్టుకుంటూ కాలవేగంతో పరుగులిడుతూ మునుగుతూ, తేలుతూ జారిపోయే ప్రవంతి యేగదా. పరిచయం ఆగిపోతే బాగుండేదిఅని. ఎవరైనా చూసే సరికి అనిపించేది నాకు. కాని వానితో నాకు ఇంతటి స్నేహం కల్గడం, నేను అనమర్థుడను అనే అభిప్రాయం నా మీద నాకు ఏర్పడడం కూడా ఒక విధంగా నాకు భాగాకరమే అయినది. ఇంతకు నువ్వు, నేను, అతను కలసి మెలసి హాయిగా త్రిమూర్తులు మాదిరిగా సంచరించుతూ అందరి హృదయాలకు ఆనందాన్ని కలిగించే ఆచంద మామ వెల్గు కిరణాల మౌదామనే కదా.

లోకంలో మనకు అవసరమైన అనేక విషయాల్ని గురించి ఆలోచిస్తూ వుంటాము. అందులో అత్యంత అవసరమైన దాన్ని అసలు ఆలోచించనే ఆలోచించము ఒక్కొక్క సమయిమున. అలాగే నన్ను గురించి కూడా నువ్వు ఆలోచించి అతడొక నీచుడని, చెడ్డవాడని, స్థిరబుద్ధి లేనివాడని నిశ్చయానికొచ్చి ఎంతో తేలికగా తలంచావు. ఏ తుచ్ఛాన్నయితే ఈ నిర్ణయానికి వచ్చావో ఆవాటి నుంచీ అతను చేసే ప్రతిపనిలోను నీకు ఎంతో నీచత, స్పష్టంగా కనుపించి తీరుతుంది. ఒక మనిషిమీద దురభిప్రాయం కలిగినప్పుడు, ఆ మనిషిచేసే ప్రతిపని కూడా మనలో అతని మీద దురభిప్రాయాన్ని మరింతగా ఇనుమడింపచేస్తుందిగాన ఏ మాత్రం తగ్గించదు. అది ప్రకృతి సహజమైన మానవునిలో నుండు బలహీనతగదా?

నా గుణాల్ని బట్టి బహుశా అసహ్యయ్యుండవచ్చు. వాడివేమో పూర్వం. నాకు ఏమీ తెలుసు నిజానిజాలు. నేను అందరిలాగే నిన్ను ప్రేమించి, నమ్మి నా స్నేహాన్ని బలిపెట్టు కుందామని తలంచాను. ఆతని మీద అసహ్యాన్ని నాకుతూపాలం కొంత వరకూతొక్కివేయ గలిగిందేమో నని నా అభిప్రాయం కూడా. నేను కూడా సమయం కోసం ఎదురుచెన్నులు చూస్తున్నాను. ఏకాస్త అవకాశం వొచ్చినా దానిని సద్వినియోగం చేసుకోవాలనే లెక్కలోనే వున్నా. అయితే అసమయం రావద్దామరి అంతా మనచేతిలో వుంటే ఈ సృష్టి యెందుకు? దానిని సృష్టించే దాత ఎందుకు. అంతాబూడిదలో పోసిన పన్నీరే గదా?

దురభిప్రాయాన్ని మనస్సులో పెట్టుకున్న వ్యక్తికి అనీ ఆశ్చర్యంగానేవుంటాయి. పచ్చకామెర్లు వచ్చిన రోగికి ప్రపంచమంతా పచ్చగా కనిపించినట్లు. అతను ఎంతో సౌమ్యంగా, స్నేహ పూర్వకంగా మాట్లాడటమే వింతగా వుంటుంది. అవును లోపల అంతా హాలాహలమేగదా? సరియైన నిజతత్వాన్ని గ్రహించలేనందుకు నేనే కాక నా మిత్రులు మరికొందరు కూడా ఆశ్చర్యపడ్డారు. నేను అనుకొని సత్యం కొరకు సిగ్గు పడ్డాను. స్నేహానికి ప్రాణమిచ్చే వాడని గ్రహించేందుకు వాకు ఎక్కువ కాలం పట్టలేదు. అతన్ని బాగా పరిశీలిస్తే అతని మనస్తత్వంలో వుంది ఈ మార్పు అంతా! మా స్నేహం ఏమండీ,"అండీ", "గారు" దగ్గరనుంచి మొదలయి చివరకు "ఏమోయి", రావూ, "రా" వరకూ వచ్చింది ఎంత చప్పున. నిరుద్ధి భావాలు కూడా ఒకదాన్నొకటి అంత త్వరలో ఆకర్షిస్తాయ్ కాబోలు. నత్త గుల్లలన్నీ ఒకచోటికి, నవరత్నాలన్నీ ఒకచోటికి పోయినట్టుగా.

తెలిసిన వారి ఎదుట ఎప్పుడన్నా కూర్చుంటే వారు నన్ను అతనిలో ఎందుకు స్నేహం చేస్తావు. నిన్ను అందరి ఎదుట తేలికగా మాట్లాడుకాడే అంటే చిరునవ్వు నవ్వి సమాధానం చెప్పలేక పోయేవాడిని. మనస్సులో నాకు అతని మీద ఏ దురభిప్రాయం వుండేది కాదు గనుక.

నన్ను స్నేహితుల ఎదుట అతను తేలికగా భావించి చూపించినా తెక్కచేసే వాడిని కాను. ఎందు కంటే నమ్మిన స్నేహితులు అవమానంచేసినా, ఇతరులు నన్ను అభినందిస్తూంటారు. అప్పుడప్పుడు చికటిలో మబ్బులు క్రమ్మివున్నా ఆకాశంలో పైకిప్రాకేందుకు దొరికిన పట్టుకొమ్మ. హృదయానందం స్వర్గసీమలో విహరించే స్వేచ్ఛా మేఘంతో నాకు నేనే పోల్చుకుంటాను.

మానవకోటిలో నీతి బలము తగ్గిన కొలది, జాతిబలముకూడా తగ్గి పతితమగుట సహజమే గదా? మనము ధర్మ సూత్రాలను నమ్ముతూ ద్వేషం విడిచి శాంతంతో ప్రేమతో చూడడం అలవర్చుకొంటే అదే శాశ్వతమైన విజ్ఞాన సత్యంగా గోచరిస్తుంది. స్నేహమంటే పూవులో వుండే తావిలాగ నుండాలి. నిందుకుండ తొలకకుండా ఏ రీతిగా నమ్రతతో గంభీరంగా కనుపించుతుందో అవిధంగానే మానవునికి మానవుడు సాభ్రాతృత్వంతో మెలగినప్పుడే అతని హృదయం ఒక సుందర దేవళముగా మారుతుంది.

నన్నుచూసి, ఈర్ష్య గలిగి తెలివి తక్కువ వాని క్రిందగట్టి నీరాశి ప్రాయాలతో ఏడిచే మానవుణ్ణి ఇంకా ఏడిపించి, నేను ఎల్ల వేళలా ఆనందం పొందేందుకే ప్రయత్నిస్తాను. ఒక కవి అన్నట్టుగా "ఏ దేవా వాళ్ళను, ఏడువనీ, నవ్వే వాళ్ళను, నవ్వనీ లోకంతో నాకేమిటి లోలాడి పోదామురా" అని మానవుడు తన తప్పుడు భావాలను తెలుసుకొని పశ్చాత్తాపహృదయుడైతే అతనికి నా మీద వుండే దురభిప్రాయం వర్తి తెలివి తక్కువది అన్నమాట. కూకటి వ్రేళ్ళతో సహా కదలి పోయేందుకై ప్రయత్నించాలి అ భావాలను. పశ్చాత్తాపపడిన వెంటనే మిత్రుడైన వాడ్లు ఉత్తరోత్రా నువ్వు ఇంకా తెలిసికోవాల్సిన కీలకాలున్నవని ఇట్టే గ్రహించాలే లేదో తెలియదు కాని వెంటనే తిరిగి స్నేహాన్నిస్థిరోరుతూ శుశ్రూషకు సిద్ధపడుతావని, గౌరవంతో హృదయమిచ్చి వస్తానని తలుస్తాము. అదితప్పు కాదుగా అలోచిస్తే. వివేకుల హృదయాలకు అది ఒక మలిన భావం.

పూలతో పాటే మళ్ళు కూడా వుంటాయని నీకు తెలుసునో తెలియదో. అవి గూడా ఉండాలి జీవితంలో కలిగే కష్టసుఖాలు, వెల్గునీడలు లాగా, అప్పుడే జీవితంలో విచిత్రముంటుంది.

ఒక ప్రక్క ఆకర్షణ, రెండో ప్రక్క విఘ్నం. ఒక ప్రక్క విషాదం, మరో ప్రక్క సంతోషం కలసి మెలసి వున్నవాడే కఠోరమైన జీవితపుబాటల గుండా ప్రయాణంచేసి ఆశ, నిరాశలనే ఒడ్డును దాటగల్గుతాం. జీవితమంటే ఆటలాడుకొనే బంతిలాటిది కాదుగా. ప్రేమలో కరుకుదనం వున్నట్లు, వైరుధ్యంలో చాలెంజి వుంటుంది. శీవి పుద్భవిస్తుంది. స్థైర్యం కలుగుతుంది. హృదయ సౌందర్యం ఆనందంలో మేఘపంక్తినిచూసి, ఘర్జనలు విని పురివిప్పి తన్మయత్వంతో ఆటలాడే మయూరి మాదిరిగా పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహిస్తుంది. ఆ ఛాలెంజి పందెం వేసినవారిని రమ్మనమని పిలిచి నిజాన్ని తెలుసుకోగోరుతుంది. ప్రంచానికి శాశ్వతమైన సత్యాన్ని చాటుతుంది. అందరి కన్నులలో జ్యోతిని నిలిపి వెలిగిస్తుంది. ఒక వేళ అన్నిటిని వదలివైచి, స్నేహాన్ని కసరు మొగ్గలాగా కాలిక్రిందవైచి త్రొక్కివేస్తే నీకు కలిగే ఆనందం ఏమైనా వున్నదా, లేదని నీకు తెలియదు గదా? అంతతెలివివుంటే అమృతంతో తుల్యమైన ఆ సహవాసాన్ని ఎందుకు మరుస్తావు. నది మధ్యన నీళ్ళు ప్రవాహం పరవళ్ళు త్రొక్కుతూ పారుదల అవుతూ వుంటాయి. కాని ఒడ్డుకు ఆనుకుని క్రుళ్ళి పోతూవున్న గడ్డి పోచను మాత్రం కదపక అక్కడే పడి వుండ నిస్తుంది ఆ ప్రవాహం. అర్థం గ్రహించుకో, చెడ్డను విడనాడి అందులోని మంచిని గ్రహించు. అలుచిప్పను పారవైచి అందులోని ఆణిముత్యాన్ని స్వీకరించినట్లుగా అప్పుడే నీ స్నేహం, నా స్నేహంతో కలసి ఒక దివ్య జ్యోతిగా మారి వెయ్యి కాంతుల నీనుతూ వెల్గిపోతూ వుంటుంది. అదే నా కోరిక. నీ కిదే నా సముచితమైన కానుక అనే హెచ్చరిక.

నీతో అభిప్రాయభేధం కలవారే, నీ అభివృద్ధికి, ఆత్మత్యాగానికి ఎక్కువ కారణ భూతులవుతారు అని మాత్రం గ్రహించు.

-యజ్ఞశ్రీ

.....

ఉప్పుగల్‌లో గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

ఘనపూర్ పంచాయతీచే

హైద్రాబాద్, జూన్ 1

ఘనపూర్ పంచాయతీ ఆధ్వర్యాన గత నెల 28 నుంచి 31 వరకు మూడు రోజుల పాటు గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం ఉప్పుగల్ గ్రామంలో నిర్వహించ బడినది.

కునూరు, తమ్మడ్‌పల్లి, గ్రామిళ్ళపల్లి కోనైచేలం ఉప్పుగల్ గ్రామాలకు - ందిన 50 మంది విద్యార్థులకు శిబిరం యాజమాన్యాన వ్యవసాయ పశుపోషణ, పంచాయతీలు, సహకారము మొదలైన రంగాలలో శిక్షణ యివ్వటం జరిగింది. సమితి అధ్యక్షులు శ్రీ యం. కిషన్‌రావు శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. బ్లాక్ అభివృద్ధి శాఖాధికారి విద్యార్థులకు శిబిరంలో యిచ్చే శిక్షణకు సంబంధించిన ప్రాముఖ్యమును గురించి వివరించారు.

చిత్రసీమ

గుండెలోని రక్త ప్రవాహాన్ని చూపగల చలన చిత్రం

అమెరికన్ శాస్త్రజ్ఞుల ఉపజ్ఞ

గుండెకు రక్తాన్ని అందించే సున్నిత నాళాలను చూపగల ఎక్సురే సినిమా తీసే పద్ధతిని అమెరికన్ డాక్టర్లు రూపొందించారు.

సాహసోపేతమైన ఈ కొత్త పద్ధతిలో ప్లాస్టిక్ నాళాన్ని శుద్ధరక్తాన్ని గుండెకు అందజేసేకరోనరీ రక్తనాళాలలోకి జొనిపి జయప్రదంగా పరిశీలించటం జరిగింది. ఇట్లా 600 మంది గుండె రోగులను పరిశీలించారు. క్లీవ్‌లెండ్ (ఒహైయో రాష్ట్రంలోని) ఆస్పత్రిలో డాక్టర్ ఎఫ్. మేసన్ సోన్సు ఆయనతోడి డాక్టర్లు ఈ పద్ధతిని కనిపెట్టి ఈ పరీక్ష చేశారు.

డాక్టర్లు కొన్ని సంవత్సరాలుగా కేథెటర్స్ అనే నాళికలను గుండెలోనికి పోనిచ్చి కొన్ని రకాల గుండె జబ్బులను పరిశీలిస్తున్నారు. సోన్సు పద్ధతిలో ఒక మృదువైన కేథెటర్ నాళికను కరోనరీ రక్త నాళాలలోకే పోనిస్తారు. తేడా చూపే రంగును లోపలికి ఇంజెక్షన్ ద్వారా పంపుతారు. ఎక్సురే తెరమీద ఇది కనపడుతుంటుంది. దానిని సినిమాగా తీస్తారు. ఈ రంగు గుండెలోనుంచి రక్తంతో కలిసి ప్రవహించటం ఈ చలన చిత్రంలో స్పష్టంగాకనపడుతుంది. మధ్యలో ఏవైనా అవరోధాలుంటే బయట పడతాయి.

ఈ పద్ధతిని ఉపయోగించి, క్లీవ్‌లెండ్ వైద్యులు, గుండె రోగాల లక్షణాలు ఉన్నా నిజంగా గుండె రోగం లేదని కొందరు రోగులకి నమ్మకం కల్గించ కల్గుతున్నారు.

ఇతర రోగులకు-గుండె రోగాన్ని కనిపెట్టటానికి ఈ పద్ధతి బాగా పనికి వస్తుంది. గుండె పోటు వచ్చిన మీదట రక్తనాళం నన్నపడటమో, గడ్డ కట్టటమో మూలంగా రక్త ప్రసారానికి ఏర్పడే అవరోధాన్ని ఈ పద్ధతివల్ల తెలుసు కొంటారు. ఈ పరీక్షలు జరిపినప్పుడు ఏ రోగానికి ఏ చికిత్స అవసరమో, మరింత కచ్చితంగా చెప్పగల్గుతారు.

ఎక్కువ రోగులకు చలన చిత్ర పద్ధతి తరుచూ కరోనరీ గుండె జబ్బులను కనిపెట్టటంలో ఉపయోగపడగలదని వీరు అశిస్తున్నారు. ప్రధాన గుండె రక్త నాళంలో ఉండే అవరోధాలను ఈ పద్ధతివల్ల 10 మొదలు 20 శాతం వరకు కనిపెట్టవచ్చునని డాక్టర్ సోన్సు అన్నారు 50 శాతం అవరోధం ఏర్పడినప్పుడు మాత్రమే మామూలు రక్త ప్రసారానికి దెబ్బ తగులుతుందని ఆయన చెప్పారు.

గుండెనుంచి రక్తం శరీరంలోఅన్ని భాగాలకు పంపబడుతుంది. గుండె కరోనరీ ఆర్టరీస్ అనే నాళాలద్వారా రక్తంతో నింపబడుతుంది. ఈ రక్తం నాళాల ద్వారా కండరంలోకి పంపబడుతుంది. ఈ నాళాలలో ఒక చోట ఏదైనా అడ్డం పడితే వచ్చే వ్యాధిని కరొనరీ హార్ట్‌డిసీజ్ అంటారు. రక్తం గడ్డకట్టి ఆకస్మికంగా కరొనరీ నాళంలో ఎక్కడైనా అవరోధం ఏర్పడితే గుండె పోటు వస్తుంది. ఒకసారి రక్త ప్రసారం ఆగిపోతే గుండె కండరంలో కొంతభాగం పూర్తిగానిరుపయోగమై పోవచ్చును.

వివిధ భారతి కార్యక్రమం

రచన: నరేంద్ర శర్మ

వివిధ రచనల సారాన్ని సేకరించి రూపొందించే సంగ్రహ సంచిక కంటిదే వివిధ భారతి కార్యక్రమం. వివిధ ఆకాశవాణి కేంద్రాల కార్యక్రమాలను రూపొందించి సమర్పిస్తాయి. వివిధ భారతి సంపాదకులు వాటిని అందుకుని ఏర్పి కూరుస్తారు. ఆకాశవాణి డైరెక్టరేటు జనరల్ కార్యాలయంలోని టాస్క్ ఫోర్స్ -ప్రోగ్రామ్ ఎక్స్పేంజి సర్వీసు శాఖ యీ కార్యక్రమాల సేకరణ పంపకం పని చూస్తున్నది. ఈ శాఖ సహాయం ద్వారానే వివిధ భారతి తమ దిన, వార కార్యక్రమాలు ఇతర ప్రత్యేక కార్యక్రమాలు వెలువరించగలుగుతున్నది.

కర్నాటక సంగీతం

ప్రతి వివిధ భారతి కార్యక్రమాలలోను ఒక కర్నాటక అనుబంధం ఉంటుంది. అందులో దక్షిణ భారత దేశంలోని ఆకాశవాణి కేంద్రాలు ప్రసారంచేసిన ప్రసిద్ధమైన సంగీత కార్యక్రమాలనుండి దీనిని కూరుస్తారు. ఈ అనుబంధం ప్రధానంగా ఒక కర్నాటక సంగీత సమ్మేళనంగానే ఉద్దేశింపబడినప్పటికీ దీని శ్రోతలలో దక్షిణ దేశస్థులు కాని వారుకూడా కొందరు ఉంటూ ఉంటారు. సంగీతం ఏ ప్రాంతానిది అయినప్పటికీ సంగీత మనగానే దానికి విశ్వవ్యాప్తమైన ఆకర్షణ ఉంటుంది.

అందువల్ల హిందూస్థానీ లలిత సంగీతాన్ని దక్షిణ దేశీయులుకూడా ఆసక్తితో వింటున్నారు. ఈ విధంగా వివిధ భారత కార్యక్రమాలను మొత్తం భారతదేశంలోని ప్రజలే కాకుండా నేపాల్, పాకిస్తాన్, తూర్పు ఆఫ్రికా ఇంకా ప్రపంచంలోని అనేక ఇతర దేశాల భాగాలలో భారతదేశము నుండివెళ్లి స్థిరపడిన వారనేకులు వింటున్నారు.

శ్రోతలనుంచి ఉత్తరాలు

ఒక కార్యక్రమాన్ని ఎక్కువమంది విన్నారనడానికి ఆ కార్యక్రమం ప్రచారంలోకి వచ్చిందనడానికి శ్రోతలనుండి వచ్చే ఉత్తరాలు సాక్ష్యమైనట్లయితే, యీ వివిధ భారతి కార్యక్రమం బహుజనాదరణీయమైనదని ఘంటాపథంగా చెప్పవచ్చును. వివిధ భారతి ప్రారంభమైన గత మూడేండ్లలో శ్రోతలనుండి 10 లక్షలదాకా ఉత్తరాలు వచ్చాయి. వచ్చే రెండు సంవత్సరాలలోనూ రాగల ఉత్తరాల సంఖ్య ఈ10 లక్షలకు మించకపోతే పో

నేడు
ఉ॥ 11-30 గం॥
ప్రత్యేక ఆట:
సత్యజిత్ రాయ్:
అపరాజిత
(బెంగాలి)
లిబర్టీ
బషీర్‌బాగ్ ఫోన్: 2741.

జూన్ 12 సోమవారమునుండి 15 తేదీ వరకు
సా॥ 2-30 గం॥
ప్రత్యేక మ్యాటినీలు
వి. వి. ఎమ్. వారి
సంఘం
తా: అంజలి, వైజయంతిమాల, ఎన్. టి. రామారావు.
కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

13 వ సంయుక్త వారం!
జెమినీ వారి
ఘుంఘట్
(హిందీ)
తా: వీనారాయ్, ఆషాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగా, కన్హయలాల్, మినో ముంతాజ్.
బసంత్ - హైదరాబాద్
(కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)
(Bahar) ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

10 వ సంయుక్త వారం!
శ్రీకాంత్ ప్రొడక్షన్స్
సతీ సులోచన
తెలుగు (ఇంద్రజిత్)
అంజలీదేవి, ఎన్. టి. రామారావు, రంగారావు, రమణారెడ్డి, చలం.
షాహీన్ హైదరాబాద్ 2-30, 6-00, 9-30.
అలంకార్ సికింద్రాబాద్ 3-0, 6-15, 9-30.
రామా వరంగల్
(Trupix)
—విజయ విడుదల.

తేది, థియేటరుకై ఎదురుచూడండి.
అద్భుత సాహసోపేతగాథా చిత్రము
మద్రాసు సినీలేబరేటరీ సమర్పించు జూపిటర్స్
కత్తిపట్టిన రైతు
(తెలుగు)
తా: ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎమ్. నరోజ & టి. ఎ. మధురం.
దర్శకత్వం: ఎ. ఎస్: ఎ. స్వామి.
సంగీతం: పామర్తి.
—అన్నపూర్ణా విడుదల.



తా: జమున, ఎస్. వరలక్ష్మి, గిరిజ, బాలయ్య, రేలంగి, బాలకృష్ణ, పద్మనాభం మొ॥
కమల్ హైదరాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్. శ్రీనివాస్ వరంగల్.
నేడు 3 ఆటలు: 2-30, 6-15, 9-30
—శ్రీ ఫిల్మ్స్ విడుదల.

4 వ సంయుక్త వారం!
కుటుంబములకు ఉత్తమచిత్రముగా పొగడబడుచున్న కథావస్తువు.
గీతా పిక్చర్స్ వారి:
ఋష్యశృంగ

తా: రాజసులోచన, హర్‌నాథ్, గుమ్మడి, రేలంగి, నాగయ్య, కె. రఘురామయ్య, కాంతారావు.
ప్రభాత్ హైదరాబాద్. చిత్రా సికింద్రాబాద్. లక్ష్మి వరంగల్.
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.
—శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

సోమవారం, జూన్ 12

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని 7-00 తె-వా, 7-15 ఘులామ్ మహ్మద్ ఖాన్, 7-30 ప్రభాత సంగీత ముస్రిఫ్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ. 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వి. లక్ష్మి, 1-30 యూనివర్సిటీలకు, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 వాద్య సంగీత్, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వి వలె, 2-30 వాతావరణసూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 హిందీలో కదంబ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 ముజాదిద్ నియాజీ, 7-30 కర్ణాటక సంగీతకచేరి, 9-00 ఆం-వా, 9-15 ఉ.వా, 9-30 ఆకాశవాణి రజతోత్సవం సంగీతము, సంస్కృతి-వీటిపై రేడియో ప్రభావం రూపకం నిర్వహణ: దేవులపల్లి వెంకట కృష్ణశాస్త్రి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 6-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వి. లక్ష్మి, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

30.12 మీ (9950 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె.వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 లలిత సంగీతం, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తి రంజని (హైదరాబాద్‌నుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 ఎ. యజ్ఞనారాయణశాస్త్రి: వయొలిన్, 1-30 (హైదరాబాద్ నుండి రిలే), 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 నేదునూరి కృష్ణమూర్తి అన్నవరపు రామస్వామి: వయొలిన్ దండమూడి రామమోహనరావు: మృదంగము, 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లంలో ప్రసంగం, 9-30 హైదరాబాద్ వలె. 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

వృత్తివిద్యా సంస్థలలో క్రీడాకారులకు ప్రవేశార్హత

హైదరాబాద్, జూన్ 10

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ విద్యా సంస్థలలో క్రీడాకారులైన విద్యార్థులకు ప్రవేశంకల్పించేవిషయమై క్రీడాకారుల సంక్షేమసంస్థ ఆసక్తిని ప్రకటిస్తున్నది.

కనీస అర్హతలుకల పరీక్షలలో కృతార్థులైనక్రీడాసక్తిపరులైన విద్యార్థులకొరకు రాష్ట్రంలోని వృత్తివిద్యా సంస్థలలో 3 శాతం స్థానాలు కేటాయించబడినవి.

ఈసందర్భంలో ఎస్.ఎం. జీలానీ చేసిన ఒక విజ్ఞప్తిలో యీకోటాను కాపాడవలసిందని ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్ తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని కోరారు.

లేఖావళి

ఆర్. టి. సి. బస్సు ప్రయాణీకుల యిక్కట్లు

ఆర్యా!

కృష్ణా, గోదావరి జిల్లాలలో ఆర్. టి. సి. వారు తగినన్ని బస్సులు నడపక కొద్దిబస్సులతో ఎక్కువ ఆదాయమును సంపాదించుట కొరకు చేయుచున్న ప్రయత్నములవల్ల ప్రయాణీకులు చాలా యిబ్బంది పడుచున్నారు.

ముఖ్యముగా ప్రయాణీకులు గంటలతరబడి బస్సుడిపోలవద్ద, రోడ్ల సెంటరులవద్ద, స్త్రీ పురుషులు, పసిబిడ్డలతో పడు బాధలు వర్ణనాతీతము. ప్రయాణీకులు గమ్యస్థానమునకు సకాలమునకు చేరుతామనే నమ్మకము లేదు.

ప్రయాణము చేయుచున్న సమయములో వర్షము వచ్చిన పైడు కర్టెన్స్ అండ్ డోర్స్ లేక వర్షపుజల్లులకుప్రయాణీకులు తడిసి చలి బాధకు గురి కావలసి వచ్చుచున్నది. బస్సు టాపుమీద ప్రయాణీకుల సామానులు టార్పాల్స్ లేక వర్షమునకు సామానులు తడిసి చాలనష్టమునకు లోనగుచున్నారు.

ప్రయాణీకుల సామానులుఎక్కించి దించుటకు ఆర్.టి.సి. వారు జీతములపైపోర్టర్సును ఏర్పాటు చేయుట చాలమంచిది. పై ఏర్పాట్లు లేనందున ప్రయాణీకులకు, కూలీలనడుమ నిత్య ఘర్షణ జరుగుచున్నది. ప్రయాణీకుల సామానుల బరువునుబట్టి లెక్కలప్రకారము కాక కూలీలు తమ యిష్టము వచ్చినంత వసూలు చేయుచున్నారు.

బస్సు కండక్టర్సు ప్రయాణీకుల సామానులు మధ్యమధ్య ఎక్కించుట, దించుటవలన వారివద్దనున్న డబ్బు సంచి టిక్కెట్లు యితరులకు అప్పజెప్పుట మంచిది కాదుగదా! వీటితోపైకి క్రిందికిదిగుట చాలయిబ్బందిగనుక బస్సువెనుక క్లీనర్లను పంపే ఏర్పాటు చేయుట ఎంతయినావసరమయి యున్నది. క్లీనర్ బండివెంట వున్నందువలన ప్రయాణీకులకు, కార్పొరేషన్ వారికి చాలా లాభమైయున్నది.

బస్సులు రెడిపోయి మధ్యలో ఆగినప్పుడు ఆ బస్సులోని ప్రయాణీకులను వెనుకవచ్చు బస్సులో వెంటనే ఏర్పాటు చేయవలయును.

ప్రతి బస్సు స్టాపువద్ద ప్రయాణీకులకు ఎండ, వాన తగులకుండా వారి సౌకర్యార్థము తెలంగాణాలోవలె యిచ్చటగూడా షెడ్డువేసి ప్రయాణీకులకు కూర్చుండుటకు సదుపాయములు కలుగజేయవలయును.

బస్సుల జాతీయీకరణ వలన ప్రజలు, వర్కర్స్ ఆశించిన సౌకర్యములు కలుగకపోగా పైపెచ్చు అనేక కష్టములు పడవలసి వచ్చుట చాల విచారకరము.

ప్రయాణీకులకు ఇబ్బందిలేకుండా వుండాలంటే ఆర్. టి. సి. వారు తగినన్ని బస్సులువేసి వేళలకు బస్సులు నడుపుచూ పై సూచనలను ఆమోదించి ప్రజల, వర్కర్ల యిబ్బందులను తొలగించ వలసినదిగా కార్పొరేషను వారిని కోరుచున్నాను ఇట్లు

చొప్పరపు సుబ్బారావు
10-6-61 ...—

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో చర్చావేదిక

హైదరాబాద్, జూన్ 10

సభ్యులలో సాహిత్యాభిలాషను, పఠనాసక్తిని పెంపొందించుటకు గ్రంథాలయములో ప్రతినెల "చర్చావేదిక" ఏర్పాటుచేయుటకు నిశ్చయింపబడినది తాము చదివిన గ్రంథములను గురించిగాని, లేక ఏదైనా ఒక నిర్ణీత గ్రంథమును గురించిగాని వారి వారి యభిప్రాయములను సభ్యులు వివరింపవచ్చును.

దీనిలో పాల్గొను సభ్యులు చర్చావేదిక ఏర్పాటు చేయబడిన తేదీకి కనీసము రెండు దినములు ముందుగా, తాము చర్చించు గ్రంథము, గ్రంథకర్త పేరు, మొదలగు వివరములన్నియు లిఖితపూర్వకముగా నిలయములో తెలియజేయవలెను

గ్రంథాలయము వెలువర్చు నెలవారీ సమాచార పత్రములవలన ఈచర్చా వేదిక ఏర్పాటు చేయబడిన తేదీ తదితర వివరములు సభ్యులకు తెలియగలవు. ఈ చర్చా వేదికకు సహాయకార్యదర్శి శ్రీ టి పి విఠల్ సమావేశకర్తగా వ్యవహరింతురు. —

మలయా ఫెడరల్ ప్రభుత్వమంత్రి భారతదేశ పర్యటన

కలకత్తా, జూన్ 10

కేంద్ర ప్రభుత్వపు ఆహ్వానముపై భారతదేశానికి గత నెల 27 న వచ్చిన మలయా ఫెడరల్ ప్రభుత్వ రవాణాశాఖ మంత్రి శ్రీ సర్దాన్ బీర్ హాజీ జబీర్ యిప్పటికే ఢిల్లీ, బొంబాయి, మద్రాసు, డార్జిలింగ్‌లను సందర్శించటం పూర్తి చేసుకొని యిప్పుడు కలకత్తాకు చేరుకున్నారు. తర్వాత ఆయన తాజానగర్, చిత్తరంజన్‌లోని మోటివ్ వర్క్సును చూచారు. ఈ నెల 14 న కౌలాలంపూర్ వెళతారు.

రోమ్‌లో విశ్వకవి టాగూర్ శత జయంత్యుత్సవాలు

ఆచార్య హుమాయూన్ కబీర్ ఉపన్యాసం

న్యూఢిల్లీ, జూన్ 10

ఈ నెల 6 వ తేదీన రోములోని కేపిటాల్ హిల్ వద్ద టాగూర్ శతజయంత్యుత్సవాలు ప్రారంభమైనాయి. ఈ ఉత్సవములో భారత ప్రభుత్వ శాస్త్రపరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి ఆచార్య హుమాయూన్‌కబీర్, ఇంకా అనేక మంది సుప్రసిద్ధ పండితులు పౌరులు విశ్వకవి రవీంద్రుని సర్వతోముఖ ప్రతిభావిశేషాన్ని కొనియాడుతూ ఆయనకు శ్రద్ధాంజలి సమర్పించారు.

శ్రీ కబీర్‌కు స్వాగతము చెబుతూ రోమ్ లార్డు మేయరు, ఇటలీ సందర్శించినప్పుడు శ్రీ టాగూర్ చెప్పిన మాటలు చాలా మంది ఇటలీ ప్రజలకు ఇంకా జ్ఞాపకమున్నదనీ, ఈ ఉత్సవము భారత-ఇటలీ దేశాలమధ్య ఇంకా ఎక్కువ సన్నిహిత సంబంధము ఏర్పడడానికి తోడ్పడగలదనీ అన్నారు.

ఆచార్య హుమాయూన్ కబీర్ తమ ఉపన్యాసములో అనేక విషయాలు ముచ్చటిస్తూ రాజకీయ, ఆర్థిక భావైతన్యానికి టాగూర్ చేసిన సేవను కొనియాడారు. ఆయన ఇంకా యిలా అన్నారు: "సమాజాభివృద్ధి గురించి మొదట ఆలోచించింది టాగూరే. భారతదేశానికి సమాఖ్య పద్ధతి రాజ్యాంగ చట్టము ఏర్పాటు కావాలనీ, భారతదేశము తన ఇరుగుపొరుగు దేశాలతోనూ, విదేశాలతోనూ సామరస్య పూర్వకమైన స్నేహ సంబంధాలు ఏర్పరచుకోవాలని" శ్రీ టాగూర్ కాంక్షించారు. ఆచార్య కబీర్ తమ ఉపన్యాసాన్ని ముగిస్తూ "శ్రీ టాగూర్ వ్రాసిన భారత జాతీయ గీతము సర్వమానవుల యెడల స్నేహ సౌహార్దాన్ని రేకెత్తిస్తుంది. ఆత్మగౌరవాన్ని పెంపొందింపజేస్తుంది" అన్నారు. సువ్రసిద్ధ నటుడు మార్సెలోబొనీని ఓలాస్ టాగూర్ గీతావళిని పఠించిన అనంతరము ఈ ఉత్సవము ముగిసింది. జూన్ 7 వ తేదీన తెనీ విశ్వవిద్యాలయములో ప్రొఫెసర్లు, విద్యార్థులు హాజరైన ఒక సభలో ఆచార్య హుమాయూన్ కబీర్ ప్రసంగించారు.

మహబూబాబాద్‌లో టాగూర్ శతజయంతి ఉత్సవం

మహబూబాబాద్, జూన్ 10

బాపూజీ గ్రంథాలయములో, శ్రీ బి.ఎన్. గుప్తాగారి అధ్యక్షతన విశ్వకవి రవీంద్రుని శతజయంతి ఉత్సవం జరిగినది కుమారి బి. విజయలక్ష్మి ప్రార్థనానంతరం, హిందీపండితులు శ్రీ వి. సూర్యనారాయణ, మాజీ ఎం.ఎల్.ఏ. శ్రీ కన్నేకంటి శ్రీనివాసరావు, సర్వోదయనాయకులు, శ్రీ వి. గోపాలరావు, భారతసేవక సమాజం తాలూకా కన్వీనర్ శ్రీ ఆప్పేవెంకటరాజయ్య, హిందీప్రచార సమితి మాజీ ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. వి.ఎన్. రావు మరియు ప్రఖ్యాతాంధ్ర పండితులు శ్రీమాన్ వి. నరసింహాచార్యులు ఉపన్యసించారు. శ్రీ నరసింహాచార్యులు, రవీంద్రునిచేతరచింపబడిన "రెక్" అను నవలను "నౌకాభంగము" అను పేరుతో అనువదించారు. అందులోని పదహారవ ప్రకరణమునుఆయనచదివి శ్లోకములకు రవీంద్రకవిచంద్రుని అమృతధారను చవిచూపించారు.

పిదప అధ్యక్షులవారు, తాము శాంతినికేతనము వెళ్ళినవాటి ముచ్చటలను వినిపించారు. శ్రీ నరసింహాచార్యులు అనువదించిన టాగూర్ నవలను కలిగినవారు ముద్రించాలని కోరారు. రవీంద్రుని రచనలలో చాలకొద్దిమాత్రమే ఆంధ్రీకృతమైనవనియు, సాధ్యమైనంతవరకు వాటిని బాపూజీ గ్రంథాలయానికి తెప్పించాలనియు కోరారు. అనంతరం బాపూజీ గ్రంథాలయ కార్యదర్శి శ్రీ చౌడవరపు పురుషోత్తం రవీంద్రుని శతవార్షిక జయంతి ఉత్సవము ప్రపంచ పరిధ్యాప్తంగా జరుగుతున్న విధములను వివరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు యీ ఉత్సవనిర్వహణకుగాను ప్రత్యేకశ్రద్ధ గైకొని శ్రీ ఆచంట జానకిరాంగారిని ప్రత్యేకాధికారిగా నియమించుట, దీనిప్రాముఖ్యతకు నిదర్శన మన్నారు. (మా.వి)

రాయ్‌పూర్‌లో వ్యవసాయ కళాశాల

భోపాల్, జూన్ 10

చతీస్‌ఘర్ ప్రాంతంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వము ఒక వ్యవసాయ కళాశాలను స్థాపించుటకు నిర్ణయించినది. ఈ కళాశాల రాయ్‌పూర్‌లో ఏర్పరచబడగలదు ఇది వచ్చే విద్యాసంవత్సరము నుండి పనిచేస్తుంది దీన్ని కలుపుకొని మధ్యప్రదేశ్‌లో 6 వ్యవసాయ కళాశాలలవుతాయి.

ఆంధ్రప్రదేశ్ ముదిరాజ మహాసభ

నూతన కార్యవర్గం వివరాలు

హైదరాబాద్, జూన్ 10

ఆంధ్రప్రదేశ్ ముదిరాజ మహాసభకు కార్యకారిణివర్గము నెన్నుకొనుటకై మహాజనసభవారి తీర్మానము ప్రకారము శ్రీ ఎస్. పోచయ్యగారు ఎన్నుకొనబడిరి పిదప ఈక్రింది కార్యకారిణివర్గము ఏకగ్రీవముగా ఎన్నుకొనబడెను.

ఎస్. పోచయ్యగారు అధ్యక్షులు, నాదాడ ముత్తయ్య, రాజపాల్, మునిస్వామి, రత్నాలుగార్లు ఉపాధ్యక్షులు, కె. నారాయణరావు గారు ప్రధాన కార్యదర్శి, ఇ. ముదిరాజు సంయుక్త కార్యదర్శి, కె. సత్యనారాయణ, ఎం. సత్యనారాయణ, రామ్‌చందర్ నేలే, బి. నరసింహులు గారలు కార్యదర్శులు. బాలరాజ్ కోశాధిపతి

కార్యకారిణి సంఘ సభ్యులు:—

పులిఅయిలయ్య వరంగల్, జానకిరాం మహబూబ్‌నగరం, గుమ్మడి మల్లయ్య తోప్రాన్, బత్తుల రాజారాం బిక్కనూర్, శ్రీహరి మహబూబునగరం, శివనారాయణ లాల్ దర్యాజా, కె. నారాయణరావు సికింద్రాబాద్, కె భీమయ్య ఆదిలాబాదు, అడ్డాలు ఆదిలాబాదు, రాజమల్లు కరీంనగర్, మంద రామదాస్ గంభీరావుపేట, పాండురంగం హైదరాబాద్, మాణిక్య భూమయ్య కామారెడ్డి, రామారం మల్లయ్య భూగీరతిపల్లి, రాఘవపల్లి హనుమయ్య యల్లారెడ్డి, రామస్వామి పాడ్‌నగరం, మామిళ్ల నరసయ్య వరంగల్, ఇంగరి అడివయ్య వర్కాలా, ఉడుతవాగయ్య ధర్మారం, ఎర్రలాగుల లక్ష్మయ్య పట్లూరు, బి. శ్రీరాములు అల్వాల్ జగన్నాథం చందూల్ తెల, ఆకుల బాబయ్య, ఎన్. లక్ష్మీనారాయణ, దయానంద్, రాములు లాల్ దర్యాజా, సత్యనారాయణ భువనగిరి, బి.స్వామి సూర్యాపేట, పి.నరసయ్య కాండూర్, రామపు లింగయ్య కాండూర్.

మిగిలిన 20 మంది కార్యకారిణి సభ్యులను తదుపరి ఎన్నుకొనుటకై కార్యకారిణి సంఘమునకు అధికారమివ్వనైనది. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణరావుగారు ధన్యవాదం లర్పించిరి. మూడుదినముల సమావేశము విజయవంతముగ కొనసాగుటకు తోడ్పడిన మహాశయులకును ఆహ్వాన సంఘమేర్పడిన నాటినుండి ప్రచారం, ప్రకటన, కార్యకలాప నిర్వహణ ధనసేకరణ, ముద్రణాదివ్యవస్థ మున్నగు వాని యందు స్వహస్త, పరహస్తములతో కాయకముగనుమానసికముగనూ తోడ్పడిన సహచరులకునూ, మహాసభలు జరుపుకొనుటకుస్వగృహముగా వాడుకున్నటు స్థానమొసగిన శ్రీ రాజా ప్రభాపగిరిజీగారికిని, పోలీసుశాఖాధికారులకును, పుస్తకాల సంఘాధికారులకును, పత్రికా రచయితలకును, స్వచ్ఛంద సేవకులకునూ కృతజ్ఞతలర్పించుచూ, వివిధప్రాంతములనుండి కష్టములోర్చి మహాసభలకు విచ్చేసి విజయవంత మొనర్చిన ప్రతినిధులు, కార్యకర్తలు మున్నగు వారికిని ధన్యవాదమున లర్పించిరి. జాతీయ గీతంతో సభ ముగిసినది.

ప్రాణేశ్వర వ్యాపారాలు
మెసర్స్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజు కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, జూన్ 10
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు		
పాలకుర్కులు బియ్యం	58-00	61-50
గుజ్జులు ,,	62 00	68-50
నెం 19 నెంబర్లు	59-00	63-50
దొడ్డు బియ్యం	55-00	56-80
గర్కులు	54-00	55-50
నానకరాంలు	61-00	63-00
బంగారు తీగెలు	64-00	65-00
గొట్టె బియ్యం	51-50	53-00
24 నెంబర్లు	64-50	66 50
ఎస్. కె. కె. బియ్యం	64 50	66-00
కొత్త సాంబర్లు	67-00	74-50
పాతసాంబర్లు	68-00	78 00
కుసుమబియ్యం	61-00	62-50
పచ్చ జొన్నలు	85-00	86 50
చట్టి జొన్నలు	84-00	86 50
తెల్ల జొన్నలు	39-00	40 00
పసుపు	115-00	120-00
కందులు పెద్దవి	43-00	44 50
కందులు చిన్నవి	38-00	39-50
మినుములు	58-00	60-00
పెసలు	45-00	47-50
పెసలు	55-00	60-00
పులవలు	86-00	88-50
నెల్లం	23 00	44-00
మిరపకాయలు	100-00	180-00
చింతపండు	75-00	100-00
పుల్లిగడ్డ	15 00	19-00
యెల్లిగడ్డ	45-00	70-00
తెల్ల నువ్వులు	130-00	155-00
ఆముదాలు	65-00	66-00
ధనియాలు	84 00	90-00
కుసుమలు	50-00	54-00
యిలాతిపల్కు పెద్దది	115-00	120-00
యిలాతిపల్కు సం॥15	83-00	90-50
బన్ సిగోధుమలు	55-00	60-00
శర్బతి గోధుమలు	48-00	53-00
పత్తిగింజలు	30-00	37-00
కందిపప్పు పెద్దది	58-50	6[illegible]-00
కందిపప్పు చిన్నది	52-00	54-00
సెనగపప్పు	50-00	55-00
మినుపపప్పు	75-00	76 00
పెసరపప్పు	72-00	78-00
పల్కు నూనె 10 కిలో	21-88	22-00
కల్లిపిండి	26-25	26-50
అనుములు	35-00	41-50

ఈ ప్రకారము యీరోజు అయిధరలు వ్రాయించినాము గిట్టుబాటు సరుకులవి పవచ్చును తెప్పించుకోవచ్చును

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
టెండర్ నోటీస్

దిగువ పనుల నిర్వహించుటకుగాను యీ కార్పొరేషన్ రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి 27-6-61 మధ్యాహ్నం 12-0 గం. యీ కార్యాలయమునకు అందునట్లు సీల్డు టెండర్లు కోరబడు చున్నవి. టెండర్లు అదేరోజు సా॥ 15-30 గం. తెరువబడును.

రిజిష్టర్ కాని కంట్రాక్టర్లు పని అప్పచెప్పేలోపు సాలవెన్సీ, ఇన్‌కంటాక్స్ మరియు అనుభవపు సర్టిఫికెట్లు పంపి రిజిష్టర్ చేయించుకొనే యెడల టెండర్లు పంపవచ్చును.

క్రమ సంఖ్య	పనిపేరు, ప్రదేశము	పనియొక్క అంచనా విలువ	నగదులో చెల్లించవలసిన డిపాజిట్ పైకం
1.	ఆసిఫాబాద్ డిపోవద్ద 10 రెండుగదుల టెనెమెంట్స్ మరియు స్టాఫ్‌కు ప్రత్యేక గది నిర్మాణము.	రు. 39,939-00	రు 780-00

టెండర్ స్పెసిఫికేషనులు, ప్లానులు రు. 5/- (వాపసు యివ్వబడవు) చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ముషీరాబాద్‌నుండి ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

తేది: 9-6-1961 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

అందమైన 8 వ సంయుక్త వారం!
జి. ఓమ్‌ప్రకాష్ వారి
ఆస్కా పంచి

సంగీతం: శంకర్ జైకిషన్.
తా: రాజేంద్రకుమార్, వైజయంతిమాల, రాజ్ మెహరా, నజీర్ హుస్సేన్, లీలాచిట్నీస్, సుందర్, పామిందర్, (నూతన స్టార్).
అశోక్ - హైదరాబాద్.
మనోహర్ - సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-00, 6-00, 9-30.
ఆటల సమయములలో హెచ్చు తరగతులకు అడ్వాన్సుబుకింగ్
శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

ఇంకా ప్రేక్షకులచే పొగడబడుచున్నది.
భారతీయతనిచే బంగారు పతకము పొందిన
ఎల్. వి. ఫిల్మ్స్
అనూరాధ

తా: లీలానాయుడు, బాలరాజ్‌సహాని, అభిభట్టాచార్య.
లిబర్టీ
బషీర్ బాగ్.
ఆటలు: 3-30, 6-30 మరియు 9-30
—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల

6 వ సంయుక్త వారం!
రాజ్‌కపూర్ అండ్ వైజయంతిమాల, సినీ ప్రేక్షకులచే మన్ననలందిన మహోజ్వల కథావస్తువు.
వీనస్ పిక్చర్స్:
నజ్రాన

తారాగణం: ఉషాకిరణ్, ఆగా.
జమ్‌రుద్ మహల్ హైదరాబాద్.
(ఏర్ కండిషన్డ్ థియేటర్)
ఆదివారం: 11-0, 2-30, 6-00, 9-30.
ప్రతిరోజు ఆటలు: 12-30, 4-00, 9-30
అజంతా సికింద్రాబాద్.
ప్రతిరోజు 2 ఆటలు: 6-00, 9-30.
శుక్ర, శని, ఆదివారములు: 3 ఆటలు: 2-30, 6-0, 9-30.
న్యూమదన్- గుల్బర్గా. విజయ- లాతూర్. గుల్జార్- బిదర్. —మూవీస్ ప్రయివేట్ లి.

16 సం॥

ప్రసాద్ ప్రొడక్షన్స్:

ససురాల్

శా॥ రాజేంద్రకుమార్, సరోజాదేవి, మహమూద్, లలితాపవార్.

రాయల్ - హైదరాబాద్.
ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30

7 వ వారం: రమేష్ నిజామాబాద్. 6 వ వారం: రీగల్ లాతూర్.
3 వ వారం: చంద్రకాంత్ రాయ్‌చూర్. లక్ష్మి నాందేడ్.

15-6-61 నుండి:
సైదియా- భారంగాబాద్
—ప్రకాష్‌పిక్చర్స్ విడుదల.

(Trupix)

అతి దారిద్ర్యము, అధిక సంతానము
బాల స్నేహితులు కుచేల-శ్రీకృష్ణుల గాథ.

శ్రీ గాయత్రీ ఫిల్ముస్:

శ్రీ కృష్ణ కుచేల

(తెలుగు)

శా: రఘురామయ్య, సి. ఎస్. ఆర్., ముక్కామల, కన్నాంబ, పద్మనాభం, శాంతి, మోహన.

దర్శకత్వం: చిత్రపు నారాయణమూర్తి (బి. ఎ.)
సంగీతం: ఘంటసాల.

త్వరలో మీ అభిమాన థియేటర్లలో

(Trupix) —జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
గ్రేక్ యోధుని గొప్ప సాహసోపేత గాథాచిత్రము.

హెర్క్యులెస్ అన్‌చెయిన్డ్

(ఈస్ట్‌మ్యాన్‌కలర్) (డ్రైలిస్‌కోప్)



శా: స్టీవ్ రీవ్స్, సిల్వాకోసిని, ప్రిమో కార్నేరా, సిల్వియా లోపెజ్.
దర్శకత్వం: ఐట్రో ఫ్రాన్‌సిస్‌సి.

టివోలి
సికింద్రాబాద్.
ఆటలు: 3-30, 6-30, 9-30.
ముందుగా మీ సీట్లు బుక్ చేసుకోండి.

శ్రీ సినీకార్పొరేషన్ విడుదల.

16-6-61 నుండి ప్రారంభం!

ఇంపైన పాటలు, సొంపైన నృత్యములతో ఒడలు పులకరించు సాహసోపేత గాథ.

సింధూర్ ఫిల్మిస్ సమర్పించు....

ఎవరుదొంగ?

శా: బి. సరోజాదేవి, ఉదయ్‌కుమార్, వీరప్ప, రాజగోపాల్.

దర్శకత్వం: ఎం. ఎ. తిరుముగం.
సంగీతం:- కె. వి. మహాదేవన్

ప్రభాత్- హైదరాబాద్.
రాజేశ్వర్- సికింద్రాబాద్.

—ఉదయశ్రీ పిక్చర్స్ విడుదల.

రెండవ పేజీ తరువాయి

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ : 604 8 9 10 12 37 718 33 37 44 56 61 63 64.

డ్రాయింగ్ (3) : 560 67 621 51 53 58 88 722 58

బి. ఇ. రెండవ సంవత్సరం సివిల్ [పాత]

దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు: 789 90 92 93 95 97 99 800 2.

దిగువ అభ్యర్థులు పేర్కొనబడిన సబ్జెక్టులలో తప్ప మిగిలినవాటిలో ఉత్తీర్ణులయ్యారు:

సర్వే, అప్లయిడ్ మెకానిక్స్: 794.

సర్వేయింగ్ థియరీ: 791 801.

ఎలక్ట్రికల్ [పాత]

809 మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.

పరీక్ష పూర్తి చేసిన వారు: 811 812.

మెకానికల్ [పాత]

దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు 815 16 20 21 22 23.

దిగువవారు పరీక్ష పూర్తి చేశారు: 824 25 26.

థియరీ ఆఫ్ మిషన్స్‌లో మాత్రమే ఉత్తీర్ణులైనవారు: 818.

మైనింగ్

ఉత్తీర్ణులైనవారు: 830.

పూర్తి చేసినవారు: 840 41.

ఎకనామిక్స్‌లో తప్పినవారు: 833.

బి. ఇ. మూడవ సంవత్సరం సివిల్ [కొత్త]

ఉత్తీర్ణులైనవారు: 858 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72.

సివిల్ [పాత]

మెరిట్ వారిగా ప్రథమ శ్రేణి 881 877.

ద్వితీయ శ్రేణి

874 78 79 85 87 90 95 97 903 4 5 6 9 16 17 18

దిగువవారు ఆయా సబ్జెక్టుల్లో తప్ప మిగిలినవాటిలో ఉత్తీర్ణులయ్యారు:

880 (ఆర్. సి. సి. డిజైన్, డ్రాయింగు థియరీ).

882 (హైడ్రాలిక్స్ థియరీ).

914 (థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ థియరీ)

ఎలక్ట్రికల్ [కొత్త]

అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు: 020 22 26 27 28 30 31 32 33 36 38 39 41 44 45 46.

ఎలక్ట్రికల్ మెషినరీ, డిజైన్ (1) లో మాత్రమే తప్పినవారు: 927.

ఎలక్ట్రికల్ [పాత]

మెరిట్ వారీగా ప్రథమ శ్రేణి 955 966 954 958.

ద్వితీయ శ్రేణి

948 49 51 52 53 56 57 60 62 64 65 69 74 75

ఈ దిగువవారు పేర్కొనబడిన సబ్జెక్టులలో తప్ప మిగతా వాటిలో ఉత్తీర్ణులయ్యారు. 947 (ఎలక్ట్రికల్ మెషినరీ (2) థియరీ) 963 (స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్) 968 (ఎలక్ట్రికల్ పవర్ (2).

మెకానికల్ [కొత్త]

ఉత్తీర్ణులయినవారు: 976 78 80 81 82 83 85 86 87 88 89 91 92 94 96 98 1000 1 2 3 4 5 6 7 8 9 10 11 12 13 14 15 16 19 20 21 22 24 25 26 31 32 33 34.

ఈ దిగువ అభ్యర్థులు పేర్కొనబడిన సబ్జెక్టులలో తప్ప మిగతా వాటిలో ఉత్తీర్ణులయ్యారు.

983 (ఫ్లుయిడ్ మెకానిక్స్ థియరీ)
1023 (ఎలక్ట్రికల్ మెషినరీ థియరీ)
1030 (ఎలక్ట్రికల్ మెషినరీ థియరీ)

మెకానికల్ [పాత]

మెరిట్ వారీగా ప్రథమ శ్రేణి 1052 1059 1045 1053 1038.

ద్వితీయ శ్రేణి

1035 36 37 39 42 43 44 46 49 51 60 64 65 67.

ఉత్తీర్ణులైనవారు: 1062 66.

దిగువవారు పేర్కొనబడిన సబ్జెక్టులలో తప్ప మిగిలినవాటిలో ఉత్తీర్ణులయ్యారు:

1040 (థియరీ ఆఫ్ మెకానిక్స్ థియరీ).
1048 (ఎలక్ట్రికల్ పవర్).
1054 (మెటల్లర్జీ థియరీ).
1055 (ఎలక్ట్రికల్ పవర్).
1056 (స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్).
1057 (అప్లయిడ్ థర్మోడైనమిక్స్ థియరీ).
1061 (మెటల్లర్జీ థియరీ).

టెలికమ్యూనికేషన్

ఉత్తీర్ణులైనవారు: 1068 69 70 71 75 77 78 79 80

ఎలక్ట్రికల్ మెషినరీ థియరీలో తప్పినవారు: 1076.

బి. ఇ. 4 వ సంవత్సరం మైనింగ్

మెరిట్ వారీగా ప్రథమ శ్రేణి 1084 1082 1083 1085 1090.

ద్వితీయ శ్రేణి

1081 86 87 88 93.

దిగువ ఫలితం ఆపివేయబడినది: 1089

బి. ఇ. మూడవ సంవత్సరం మైనింగ్ ఫలితాలు తర్వాత ప్రకటింపబడును.

రష్యన్ డిప్లొమా ఆఫ్ ప్రొఫిషియన్సీ

రష్యన్ డిప్లొమా ఆఫ్ ప్రొఫిషియన్సీలో ఉత్తీర్ణులైన వారి నంబర్లు దిగువ నీయబడినవి : 1567.

భార్య శీలాన్ని శంకించి హత్యాప్రయత్నములో సయ్యద్ హామీంఅలీ 8వ తేదీన కత్తితో కూతురు సమీనను పొడువగా ఆపిల్ల నేడు ఆసుపత్రిలో మరణించింది.

నిజాం కళాశాల హిస్టరీ శాఖలో రీడర్ డా॥ ఆర్. నరసింహారావు శనివారం ఉదయం వాషింగ్టన్ నుండి తిరిగి వచ్చారు. చిత్రంలో ఎడమనుండి శివ వారు డా॥ ఆర్. నరసింహారావు, ఆ ప్రక్కవారు హెడ్డాఫ్ డిపార్టుమెంట్ ప్రొ॥ సి. వి. రాజగోపాల్, విద్యార్థులు అధ్యాపకులు ఉన్నారు. - ఫొటో: ముల్కీ ఆర్టుస్టుడియో.

జెనీవాసమావేశంలో బోనోం పాల్గొనక పోవచ్చు

సిహానోక్ వర్గ ప్రతినిధి అభిప్రాయం

జెనీవా, జూన్ 10

పక్కనున్న దేశాల కనుకూలముగా నున్న లావోస్ ప్రభుత్వ అధినేత యువరాజు బోనోం జెనీవా ప్రాంతములో యితర లావోస్ నాయకులను కలియుటకు అంపబడిన ఆహ్వానాన్ని అంగీకరించక పోవచ్చునని కాంబోడియా అధినేత యువరాజు సోరోడోం సిహానోక్ వర్గానికి చెందిన ప్రతినిధి ఒకరు నిన్న అభిప్రాయపడ్డారు.

బ్రిటన్ విదేశీయాంగ కార్యదర్శి 14 రాజ్యాల సమావేశములో పాల్గొనుటకు బ్రిటన్ విదేశీయాంగ కార్యదర్శి అర్లుఆఫ్‌హోం ఆదివారము లండన్ నుండి యిచటికి రాగలరని ఆశింపబడుచున్నదని గతరాత్రి అధికార వర్గాల ద్వారా తెలిసింది.

పాకిస్తాన్ పట్ల అమెరికా విధానం

మార్పేమీ లేదని కౌంట్రీ వెల్లడి

కరాచి, జూన్ 10

పాకిస్తాన్‌పట్ల తన ప్రభుత్వ విధానములో మార్పేమీలేదని కరాచిలోని అమెరికా రాయబారి శ్రీ విలియం ఎమ్. కౌంట్రీ నిన్నిచట అన్నారు.

పాకిస్తాన్-అమెరికా సంబంధాల విషయమై యీ మధ్య కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలను గూర్చి ఒక ప్రకటనచేస్తూ అమెరికా పాకిస్తాన్‌ను ఒక సన్నిహిత దేశముగా భావిస్తుందని, పాకిస్తాన్‌తో అమెరికా యెన్నో విధాల సంబంధాలు కలిగి యున్నదని ఆయన పేర్కొన్నారు.

కాశ్మీర్ పట్ల అమెరికా విధానాన్ని గూర్చి తెలుపుతూ కాశ్మీరు సమస్యా పరిష్కారానికి పాకిస్తాన్ అధిక ప్రాముఖ్యత నిచ్చుట నాకు బాగా తెలుసని, యీ సమస్య సామరస్యంగా పరిష్కారము అయ్యే అవసరము వుందని తన ప్రభుత్వము భావిస్తుందని, భారత పాకిస్తాన్ దేశాలు ప్రత్యక్ష సంభాషణల వల్ల దీనిని పరిష్కరించుకోవాలని అమెరికా కాంక్షిస్తుందని కౌంట్రీ అన్నారు.

ఆహారవ్యవసాయ సంస్థ సమితి సమావేశం

భారతదేశ ప్రతినిధిగా శ్రీ కె.ఆర్. దామ్లే

న్యూఢిల్లీ, జూన్ 10

ఆహార వ్యవసాయ సంస్థ సమితి 35వ సమావేశం రోమ్‌లో ఈనెల 19వ తేదీనుండి 30వ తేదీవరకు జరుగుతుంది. కేంద్రవ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ కె.ఆర్. దామ్లే భారతదేశ ప్రతినిధిగా ఈసమావేశంలో పాల్గొంటారు.

ఆకలిబాధనుండి విముక్తికొరకై ఉద్యమం, సాంకేతిక సహాయానికి సంబంధించిన విస్తృతకార్యక్రమం, యునైటెడ్ నేషన్స్ ప్రత్యేకనిధి, సమితి సభ్యత్వాన్ని పెంచడం, భౌగోళికంగా స్థానాలపంపిణీ, 1962-63 సంవత్సరపు కార్యక్రమం, 1962-63 సంవత్సరపు బడ్జెటులను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు. ఇంతేకాక ఆహార వ్యవసాయ సంస్థ మహాసభ యొక్క 11వ సమావేశానికి సన్నాహాలు చేస్తారు.

ఈసమితి ఆహార వ్యవసాయ సంస్థ మహాసభ యొక్క కార్యనిర్వాహక విభాగమూ, మహాసభ తరపున ఈ సమితి అన్నిపనులూ చూస్తుంటుంది. సభ పరిశీలనకై ప్రతిపాదనలు రూపొందిస్తూ ఉంటుంది.

సూరత్‌లో ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల

1961 - 62 నుండి ప్రారంభించుటకు యేర్పాట్లు

అహమదాబాద్, జూన్ 10

రాష్ట్రంలో ఒక ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించుటకు కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనను గుజరాత్ ప్రభుత్వం ఆమోదించింది. 1961 - 62 విద్యా సంవత్సరం నుండి సూరత్‌లో ప్రారంభింపబడు యీకళాశాలకు "సర్దార్ వల్లభాయ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కళాశాల" అని నామకరణం చేస్తారు. మొదటిసంవత్సరం సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ డిగ్రీ కోర్సులకు మొత్తం 60 మందిని చేర్చుకుంటారు. వీరిలో 50 శాతం గుజరాత్ రాష్ట్ర విద్యార్థులు, 30 శాతం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ విద్యార్థులు 20 శాతంయితర రాష్ట్రాల విద్యార్థులకు కేటాయింపు చేశారు. కళాశాల నిర్వహణకై ప్రభుత్వం గవర్నర్‌ల బోర్డును కూడ యేర్పాటు చేసింది.

దొంగబంగారాన్ని పట్టుకున్న కేంద్రోద్యోగులు

రొక్కపు బహుమానాలచే సన్మానింపబడ్డ వైనం

బొంబాయి, జూన్ 10

మహారాష్ట్ర కొంకణతీర ప్రాంత దేవగిరిలో గత ఏప్రిల్‌లో రు. 80 లక్షలకుమించి విలువగల దొంగబంగారాన్ని పట్టుకొనుటలో ప్రదర్శించిన సాహసమునకు కేంద్ర ఎక్సైజుశాఖకు చెందిన 5 గురు ఉద్యోగులకు, ఒకఆధికారికి రొక్కపు బహుమానాలివ్వబడినవి. కేంద్ర ఆర్థిక ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న ఒక ప్రత్యేక సమావేశంలో యీ బహుమతులను ప్రదానం చేశారు. సబ్ - ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. ఎమ్. కళ్యాణరావుకు రు. 1000, నలుగురు సిపాయీలకు ఒక్కొక్కరికి రు. 500 బహూకరించ బడినవి.

పాక్ ముస్లింయాత్రికులు భారత దేశానికి వచ్చే సూచన

ఆగస్టు నెలలో

లాహోర్, జూన్ 10

పాకిస్తానుకు చెందిన 2వందలమంది ముస్లింయాత్రికులు భారతదేశంలోని సహారన్‌పూర్ జిల్లాకు చెందిన కలియార్ షరీఫ్‌లో ఉన్న హజరత్ అల్లా యుద్దీన్ అలీ అహ్మద్ పకీర్ పవిత్ర పుణ్యస్థలాన్ని వచ్చే ఆగస్టు 21 నుంచి 28 వరకు సందర్శించ సంకల్పించారని తెలుస్తున్నది. భారత ప్రభుత్వం యీ యాత్రను మన్నించి ఆమోదించే పక్షములో వీరి కోర్కె నెరవేరగలదని తలంచబడుచున్నది.

ఈ యాత్రలో పాల్గొనుటకు స్త్రీలు పిల్లలు అనర్హులుగా ఇప్పుడు పేర్కొనబడినారు గత మూడేండ్లలో బయలుదేరిన యాత్రికులలో వీరుకూడ చేర్చబడుట జరిగిందని తెలుస్తున్నది.

సాలిస్‌బరీ హైకోర్టులో ఇద్దరు భారతీయ బారిష్టర్లు

అడ్వొకేట్లుగా నమోదు

సాలిస్‌బరీ, జూన్ 10

దక్షిణ రొడీషియాకుచెందిన తొలి భారతీయ బారిష్టర్ గత వారములో యిక్కడి హైకోర్టులో అడ్వొకేట్‌గా నమోదు అయినాడు. ఈయన పేరు అబ్దుల్లా ఇస్మాయిల్ ఖానిం. 1935 లో సాలిస్‌బరీలో జన్మించారు. ఖానిం బులావయోలోని ఫౌండర్సు హైస్కూలులో విద్యాభ్యాసంచేసి నిరుడు మే నెలలో బారిష్టర్ పరీక్షలో ఉత్తీర్ణులై గత సెప్టెంబర్‌లో న్యాయశాఖయందు ప్రవేశించారు. భారతదేశంలో జన్మించిన ఆలీఆదం గత అక్టోబర్‌లో బారిష్టరు పరీక్షలో కృతార్థుడై మొన్న మార్చినెలలో ఈ హైకోర్టులో అడ్వొకేటుగా నమోదు అయినారని తెలుస్తున్నది. (నేషన్)

అలహాబాద్ బ్యాంక్ లిమిటెడ్.,

స్థాపితం: 1865.

ఛార్టర్డ్ బ్యాంక్‌కు అనుబంధించ బడినది.

రిజిష్టర్డ్ ఆఫీసు: కలకత్తా.
14, ఇండియా ఎక్స్‌ఛేంజ్ ప్లేస్.

బ్యాంకు యొక్క ప్రాంచీ కార్యాలయము సివిల్ లైన్, జి. టి. రోడ్, జలంధర్ సిటీ యందు 29-5-1961 న ప్రారంభించ బడినది.

ఎం. జె. మాక్‌లారెన్,
జనరల్ మేనేజర్.

(Saba)

[మొదటిపేజీ తరువాయి]

ఆ ప్రవర్తన దేశానికి అవమానకరమైంది. నెహ్రూ తన తరువాత దేశ మెట్టి సతి పాల్పడుతుందో భగవంతునికే తెలియాలి" అని తనకున్న అభిప్రాయపడ్డారు.

అస్సాంలోని భాషా ఉద్యమాన్ని ప్రస్తావించి అస్సాంలో బెంగాలీల యెడల సత్ప్రవర్తన లేనిమాట వాస్తవమే. కాని వారి యువకులు తమ గతచరిత్రను తలచుకొనియైనా సత్ప్రవర్తన కలిగియుండవలసి యుండెనని ఆయన అన్నారు.

లావోస్ సమావేశం

సోమవారం జరుపాలని ఇండియా అభ్యర్థన

జెనీవా, జూన్ 10

గత బుధవారం హాయిదా వేయబడిన లావోస్ సమావేశ ప్లీనరీ సమావేశాన్ని సోమవారంనాడు యేర్పాటు చేయాలని లావోస్ సమావేశ భారత ప్రతినిధి వర్గం సహ అధ్యక్షులగు బ్రిటన్, రష్యాలకు లేఖలంపిందని నిన్న యిచట అధికార రీత్యా తెలిసింది.

వైశ్య బ్యాంక్ లిమిటెడ్

(షెడ్యూల్డ్ బ్యాంక్) (స్థాపితం 1930)

రిజిష్టర్డ్ ఆఫీసు: వైశ్య బ్యాంక్ బిల్డింగ్ ఎవెన్యూరోడ్, బెంగుళూరుసిటీ

* ఫిక్స్‌డ్ డిపాజిట్లు అంగీకరించబడును మరియు వడ్డీ 1 సం॥ నుండి 5 సం॥ వరకు 4½ నుండి 5½ శాతం యివ్వబడును.
* సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లకు వడ్డీ సంవత్సరమునకు 3½ శాతం యివ్వబడుచున్నది.
* సుమారు సంవత్సరమునకు 6% వడ్డీ వచ్చే 3 సంవత్సరముల నగదు సర్టిఫికెట్లు యివ్వబడుచున్నవి.

బంగారు నగలు మరియు వ్యాపార సరకులపై అడ్వాన్సు చెల్లించబడును.

వివరములకు మా స్థానిక శాఖాలయములతో సంప్రదించండి:

సికింద్రాబాద్ ప్రాంచి: జనరల్ బజార్.
హైదరాబాద్ ప్రాంచి: విక్టోరియా హోటల్ సమీపము, అబిడ్ రోడ్.

ఫైనల్ హ్రాజ్

ఉస్మాన్‌గంజ్ ఎదుట పోలీసు స్టేషన్ వెనుకప్రక్క నిజాంపాహి సిమెంట్ రోడ్‌పైన స్వాధీనములోగల 2 మల్లీలు.

15-6-1961 గురువారం సా॥ 3.00 గం॥

వేలం వేయబడును

పైన చూపబడిన 2 మల్లీలు నెంబర్లు 5-8-642, 5-8-643. రెండు తస్తులు భవనమునకు భాంగేషన్ వేయబడియున్నది. ఈ మల్లీలు విద్యుత్ దీపములు కలిగి వెలుకు రు. 70/- కిరాయ అడుగుచున్నట్టివాటిని ఖాళీగావుంచబడి వేలం అయిన వెంటనే స్వాధీన పరుచబడును. ఈ మల్లీలు కేంద్ర మధ్యమున వ్యాపార కేంద్రములో, ఉస్మాన్‌గంజ్, సిద్దంబర్ బజార్, మోజంజాహి మార్కెట్, బేగంబజారులకు సమీపమున గలదు. స్వర్ణావకాశమును జారవిడువకండి. వీటిని తుదిసారిగా వేలం వేయబడును.

ఆర్. ఆర్. ఆక్షనీర్స్

బాలికల పాలిటెక్నిక్, హైదరాబాద్

(ఎగ్జిబిషన్ సొసైటీ)

1. ఎగ్జిబిషన్ సొసైటీ, హైదరాబాద్‌చే నిర్వహించబడుచున్న పాలిటెక్నిక్‌లో ప్రవేశమునకు నిర్ణీతఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి.
2. కోర్సులు, గడువు:- దిగువ 4 కోర్సులుగలవు
   (ఎ) సివిల్ ఇంజనీరింగ్‌లో లైసెన్స్‌యేట్ (3 సం॥ డిప్లొమా కోర్సు ఎల్. సి. ఇ)
   (బి) రేడియో ఇంజనీరింగ్‌లో లైసెన్స్‌యేట్ (3 సం॥ డిప్లొమా కోర్సు ఎల్. ఆర్. ఇ)
   (సి) కళానైపుణ్యములో ఇంటర్ మీడియేట్ కోర్సు (3 సం॥ సర్టిఫికెట్ కోర్సు ఐ. ఎ.)
   (డి) సెక్రెటేరియట్ ప్రాక్టీస్ (2 సం॥ సర్టిఫికెట్ కోర్సు)
   ఇంగ్లీషులో బోధన వుండును. స్టేట్ బోర్డు, టెక్నికల్ ఎడ్యుకేషన్ శిక్షణ, ఆంధ్ర ప్రదేశ్ వారిచే నిర్ణయింపబడు సిలబస్ అనుసరించబడును.
3. ప్రవేశమునకు విద్యార్హతలు: (I) తెలంగాణ ప్రాంత నివాసులకు ప్రాధాన్యం. పాలిటెక్నిక్‌లో ప్రవేశమునకు స్టేట్ గవర్నమెంట్‌చే నిర్ణయింపబడు నిబంధన అనుసరించబడును
   (II) అన్ని కోర్సులకు హైస్కూల్ సి, సి, ఎస్.ఎస్ ఎల్. సి. లేక సమానపరీక్షప్యాసై వుండవలెను
   (III) ఎల్. సి. ఇ. లేక ఎల్. ఆర్. ఇ. మరియు కళానైపుణ్యపు ఇంటర్ మీడియేట్ కోర్సులకు లెక్కలు ఐచ్ఛికముగా పాసైన అభ్యర్థులకు ప్రాధాన్యం యివ్వబడును.
   (IV) కళానైపుణ్యం కోర్సుకు డ్రాయింగ్ అదనపు యోగ్యత వుండాలి.
4. వయః పరిమితి: ప్రవేశములోరు అభ్యర్థినులు 1-7-1961 కి 15 సం॥ నిండియు, 21 సంవత్సరములు నిండని వయస్సు గలిగి యుండవలెను. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారము కొన్ని వర్గములకు హెచ్చువయఃపరిమితి సడలింపబడును. ఏ పరిస్థితులలోను కనిష్ఠ వయఃపరిమితి సడలింపబడదు.
5. దరఖాస్తుఫారం: ముద్రించబడిన దరఖాస్తు ఫారములు ప్రతి 25 న.పై. చెల్లించి ఎగ్జిబిషన్ సొసైటి, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, ముకర్రంజాహిరోడ్, హైద్రాబాద్ నుండి పొందవచ్చును.
   (II) అభ్యర్థిని ఒక కోర్సుకంటె యెక్కువ వాటికి దరఖాస్తు చేయవచ్చును. అయితే ప్రాధాన్యం క్రమము పేర్కొనవలెను.
6. దరఖాస్తులు అంగీకరించుటకు ఆఖరి తేది: నిర్ణీత ఫారములో దరఖాస్తులు పూర్తి చేసి రిజిస్ట్రేషన్ రుసుము రు 4/- చెల్లించి, రిజిష్టర్డు పోస్టు ద్వారా లేక వ్యక్తిగతముగా ఎగ్జిబిషన్ సొసైటి, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, ముకర్రంజాహి రోడ్, హైద్రాబాద్‌కు 30-6-1961 సా॥ 5-00 గం॥ లోపున అందజేయవలెను.
7. రుసుము: అభ్యర్థినులనుండి బోధనారుసుము తీసుకోబడదు. కాప్రాథమిక రుసుము, డిపాజిట్ మొత్తము రు. 35 ఎన్నికైన తరువాత చెల్లించవలెను.
8. స్టయిపెండ్స్: యోగ్యతగల అభ్యర్థినులు 25 శాతమునకు ఆర్థిక సంవత్సరములో 10 మాసములు నెలకు రు. 30/- లు యివ్వబడును.
9. తరగతులు: 1961 జూలై మధ్యకాలమునుండి తరగతులు ప్రారంభించ బడును.

చైర్మన్,
బాలికల పాలిటెక్నిక్ కమిటీ.

Edited Printed andpublished by NarothamReddy M-A of the Golkonda PublicationsLtd at the Golkonda press Hyderabad A-P.